ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 7 సంచిక: 2

మార్చి, 2015

ఎడిటర్
**అనిత రామచంద్రన్,** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**కె. యాదయ్య**
**హెచ్. కూర్మారావు**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్, అపార్డ్**
**కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. -అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
తెలంగాణ, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని, అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ........ 4
ఉద్యమాల ఖిల్లాకు ఉపాధి దారులు ........ 5
'ఈ-పంచాయితీ'కి నిజామాబాద్ నుంచి శ్రీకారం........ 7
తెలంగాణ రాష్ట్ర జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారులకు శిక్షణ ........ 8
మహిళలు సాధికారతను పొందేందుకు కృషి చేయాలి ........ 8
తెలంగాణ రాష్ట్రంలో కె.జి. టు పి.జి. వరకు అందరికీ ఉచిత విద్య........ 9
ఆర్.డబ్ల్యు.ఎస్ మరింత బలోపేతం ........ 11
పాలమూరు జిల్లా స్థితిగతులు ........ 12
జిల్లా ప్రణాళిక ద్వారా ప్రాంతీయ అసమానతల నిర్మూలన........ 14
గాంధీజీ - పారిశుధ్యం........ 18
సూక్తులు - ఛలోక్తులు........ 21
స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ విద్యాలయ........ 22
పంచాయతీ రాజ్ శాఖ జీవో ........ 23
ప్రజా భాగస్వామ్య ప్రణాళిక........ 24
జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వాహణాధికారులకు శిక్షణ........ 27
భూ సంబంధమైన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి........ 28
మార్చి 24 ప్రపంచ క్షయ వ్యాధి దినం ........ 28
ల్యాబ్ టు ల్యాండ్ - భారత్ నిర్మాణ్ వాలంటీర్లు........ 29
ఉపాధి హామీ ప్రజల హక్కు........ 30
బంగారు పంటల సాగులో బానోతు గుజిరి........ 31
ఆహార ధాన్యాల ఉత్పత్తి........ 32
వ్యవసాయంలో మహిళల పాత్రే అధికం........ 33
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల కార్యక్రమాలు........ 34
చెరువుల్లో చేపల దిగుబడి పెరగాలంటే . . . ........ 36
ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణకు ఆధునిక సాంకేతికత ........ 38
బతుక్కి భరోసా - జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం........ 40
ఇంధన పొదుపు - ఆవశ్యకత........ 43
ఆడబిడ్డను బతుకనిద్దాం........ 44
ప్రజల కోసం చట్ట పరిజ్ఞానం........ 45
మానవ వనరుల అభివృద్ధిలో భారత్ ........ 48
భారతదేశంలో మానవ హక్కులు........ 49
అంతర్జాతీయ నేలల సంవత్సరం -2015........ 51
ఆరోగ్య హక్కు........ 52
వాణిజ్య పరంగా వాము సాగు భేష్........ 53
పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్య రక్షణ........ 54
త్రాగు నీటి సరఫరా గ్రామసభ పై ముసాయిదా ప్రతి........ 55
యాచకుడిని రైతుగా మార్చిన ఉపాధి హామీ........ 57
జానపద కళారూపం ఒగ్గు కథ........ 59
పునరుత్పత్తి దశలోని స్త్రీల ఆరోగ్య సమస్యలు- తీసుకోవల్సిన జాగ్రత్తలు........ 61
మన గ్రామం - మన సమస్యలు - మన పత్రాలికలు ........ 64

# మహిళాభ్యుదయం



భారతదేశంలో కుటుంబ వ్యవస్థ చాలా ప్రాచీనమైనది. ఆ కుటుంబానికి పునాది రాయి మహిళ. 'ఇల్లు చూడు – ఇల్లాలిని చూడు' అని అంటారు మన పెద్దలు. కుటుంబ నిర్వహణలో మహిళ పాత్ర అంతటి ప్రాముఖ్యం కలది కనుకనే, మహిళ ఎక్కడ గౌరవించబడుతుందో ఆ దేశం సుసంపన్న సర్వసౌకర్యాలతో ముందుంటుందని మన పురాణాలు, ఇతిహాసాలు చెబుతున్నాయి. ఈనాడు మహిళ పాల్గొనని రంగం అంటూ లేదు. మన ఆర్థిక వ్యవస్థలో మహిళ సగభాగం. అందుకే ఆమె ప్రాధాన్యతను గ్రహించి ఆమెకు మన భారతీయ జనజీవనంలో సముచిత స్థానాన్ని కల్పించారు. కుటుంబ శ్రేయస్సు, తద్వారా జాతీయాభివృద్ధిలో ఆమె పాత్రను గుర్తించిన ప్రభుత్వాలు తల్లీ, పిల్ల ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ దేశంలో మహిళ అమ్మగా, చెల్లిగా, ఇల్లాలిగా, పలు పాత్రల్లో పటిష్టమైన పాత్రను పోషిస్తుంది. ఇంతేకాకుండా ముఖ్యంగా గ్రామాభివృద్ధిలో గాని, మౌలిక వనరుల ప్రణాళిక రచనలో మహిళలకు కల్పిస్తే వచ్చే ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పలు రంగాలలో వారికి భాగస్వామ్యాన్ని కల్పించడం జరిగింది. జరుగుతోంది.

మహిళలు వ్యవసాయ, సంబంధిత రంగాలలో ప్రముఖ పాత్రను పోషిస్తున్నారు. వ్యవసాయ కార్యకలాపాలలో మహిళే ప్రధాన పాత్ర పోషిస్తుంది. వ్యవసాయంలో వరి సాగు, విత్తనాలు వేయడం, పొలంలో కలుపు తీయడం, పంటల పోషణ అన్నీ తానై వ్యవసాయం చేస్తుంటారు. మహిళలు లేకుండా వ్యవసాయం లాభవంతంగా నడవదు. వ్యవసాయాధారిత పనులు, పశువుల పెంపకం, కోళ్ళ పెంపకం, చేపల పెంపకం, పండ్ల తోటల అభివృద్ధి, వాణిజ్య, వ్యాపార పంటలైన కొబ్బరి చెట్లు పెంపకం, అమ్మకాలు, కొబ్బరి పీచు పరిశ్రమ, తివాచీలు నేయడం ఒకటేమిటి అన్ని రంగాలలో మహళ సగభాగంగా వ్యవహరిస్తూ కుటుంబానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. కోళ్ళ పరిశ్రమలో పురుషునితో పాటు సగం పని ఆమే చేస్తుంది.

పాడిపరిశ్రమలో మాత్రం మహిళే ఒంటరిగా పశువులను పెంచడం, పాలు తీయడం, వాటిని పాల కేంద్రాలకు తీసుకెళ్ళడం ఇట్లా ఆమె పాత్ర ఎక్కడ చూచినా హాజరై ఉంటుంది. అలాంటి స్థితి కలిగిన మహిళ కూడా ఈ దేశానికి దిశ, దశ నిర్దేశించే పాత్రను పోషించాలని ప్రభుత్వం వివిధ పథకాల్లో ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులలో మహిళల భాగస్వామన్ని పెంచేందుకు మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు సంకల్పించింది.

ఆ మహిళా ప్రాతినిధ్యపు బిల్లు 2013లో పార్లమెంట్ ఎగువ సభ రాజ్యసభలో ప్రవేశపెట్టగా, రాజ్యసభ ఆమోదించింది. వివిధ కారణాల వల్ల బిల్లు ఇంతవరకు చట్టమవలేదు. అయినా కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో అప్రకటితంగా 33% రిజర్వేషన్లను అమలు చేస్తుంది. కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ ఉద్యోగాలలో 33% రిజర్వేషన్లు కల్పించబడుతున్నాయి. అంతేగాక మహిళలు అధికారులైతే తక్కువ సమస్యలు ఉంటాయని, సమస్యల పరిష్కారంలో కూడా స్పందన ఎక్కువ తీర్పులు, నిర్ణయాలు, నిష్పక్షపాతంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో పాటు ఒక ఒక ప్రగతిశీల సమాజాని ఇది అవసరమనే భావనే ఈ దృక్పథం వెనక దాగి ఉంది. అంతేగాకుండా మహిళా ఉద్యోగులైతే అవినీతికి పాల్పడడం తక్కువగా ఉంటుందని మరో అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. వీరు త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని బేదభావం లేకుండా వ్యవహరించడం జరుగుతుందని అభిప్రాయం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు మహిళల అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగింది. ఆడపిల్లల పెండ్లి సమయంలో పేదలకు 50 వేల రూపాయల కళ్యాణ్‌యోజనగాను చెల్లించేందుకు తలపెట్టడం, బడుగు బలహీన వర్గాలకు భూ పంపిణలో మహిళ పేరున దళిత మహిళలకు మూడు ఎకరాలు పంపిణీ చేయటానికి నిర్ణయాలు తీసుకున్నారు. మహిళలకు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.సి. పథకం అమలులో పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన వేతనం చెల్లించేందుకు వసతి కల్పించబడింది. అదే విధంగా మహిళాభివృద్ధి క్రింద అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, అవకాశాలు పేద మహిళలకు కల్పించడం, డ్వాక్రా సంఘాల మహిళలకు పావలా వడ్డీకే ఋణాలు మంజూరు చేయడం జరుగుతుంది. మహిళా ఉద్యోగులకు ఎన్నో సౌకర్యాలను – మెటర్నిటీ శెలవు పిల్లలను చదివించేందుకు 6 నెలల జీతంతో కూడిన శెలవులు నేడు చట్టాలు మహిళలకు ఎక్కువ అనుకూలంగా ఉన్నాయి.

మహిళల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నది. ముఖ్యంగా స్త్రీలకు తండ్రి ఆస్తిలో సమానమైన భాగస్వామ్యం కల్పించడం, కుమారునితో పాటు సమానంగా అన్ని విషయాలలో ప్రాతినిధ్యం. మహిళలే నేడు డ్వాక్రా సంఘాలను స్థాపించి కుటుంబం ఆర్థికంగా ఎదుగుదలకు ఎంతో చేయూతను కల్గించడం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ కాలంలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి జరిగింది. అదేవిధంగా మహిళలకు ఆస్తిలో భాగస్వామ్యం ఎందుకు కల్పించబడిందంటే భూ సంస్కరణల క్రింద కుటుంబం ఆస్తులు కాపాడుకునేందుకు మహిళలకు ఆస్తిలో సగభాగం కల్పించారనే విమర్శలున్నా అది చారిత్రాత్మకమైన నిర్ణయమని చరిత్రకెక్కింది.

ఇటీవల కాలంలో మహిళలపై లైంగిక దాడులు జరగడంతో నిర్భయ, అభయ రక్షణ చట్టం, వేధింపులకు వ్యతిరేక చట్టం ఇట్లా ఎన్నో చట్టాలను మహిళల రక్షణకు ప్రభుత్వాలు తెచ్చాయి. వాటిని అమలు చేస్తున్నాయి. మీడియా మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో వారి సమస్యల పరిష్కారం సుగమం అయ్యింది. ఏది ఏమైనా మహిళలకు సమ భాగస్వామ్యం ఉంటేనే దేశం పురోగతి చెందుతుంది.

( అనిత రామచంద్రన్ )

SthanikaCol_March15.indd 2 31/03/15 1:31 PM



# ఉద్యమాల ఖిల్లాకు ఉపాధి దారులు



కాకతీయ సామ్రాజ్యపు పట్టపు నగరికి ప్రగతిరథ చక్రాలు పరుగులు పెడుతున్నాయి. చారిత్రక నగరిపై చరిత్రాత్మక నిర్ణయాలు వెలువడబోతున్నాయి. వరంగల్. తెలంగాణ రాష్ట్రంలో స్వీయ అస్తిత్వ పతాకను ఎగురవేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ క్రమంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు వరంగల్ జిల్లాలో సి.ఎం. కేసీఆర్ ఏరియల్ సర్వే చేశారు. నగర ఔటర్ రింగ్‌రోడ్ చింతగట్టు, జయగిరి గ్రామాల్లో టెక్స్‌టైల్ పార్క్‌కు అనువైన స్థలాలను పరిశీలించారు.

అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## వరంగల్‌కు అగ్రతాంబూలం

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత చారిత్రకంగా, సాంస్కృతికంగా, పారిశ్రామికంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని తెలంగాణ సర్కారు తన ప్రాధాన్యాతాంశాల్లో చేర్చింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక రాజముద్రలో ఓరుగల్లు కీర్తితోరణాన్ని చేర్చడమే కాకుండా, ప్రభుత్వం చేపట్టిన చెరువుల పునరుద్ధరణకు 'మిషన్ కాకతీయ' పేరుపెట్టి కాకతీయ రాజుల గొలుసుకట్టు చెరువుల విధానం దేశానికే ఆదర్శంగా ఉండేలా నిర్ణయం తీసుకున్నారు.

వరంగల్‌లో కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు



SthanikaCol_March15.indd 3 31/03/15 1:31 PM

చేయాలని నిర్ణయం తీసుకున్న సర్కారు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ప్రజాకవి కాళోజీ కళాకేంద్ర నిర్మాణానికి స్వయంగా సిఎం శంకుస్థాపన చేశారు. ఇటీవలే కొమురవెల్లి మల్లన్న క్షేత్రాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మలిచేలా పలు నిర్ణయాలు చేశారు.

## నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేసేందుకు ఎప్పటినుంచో మూలనపడిన ఔటర్‌రింగ్ రోడ్‌ను రూ. 1000 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నది. హైదరాబాద్ నుంచి వరంగల్‌కు జాతీయ రహదారి విస్తరణకు ఇటీవలే నిర్ణయం తీసుకున్నారు. యాదగిరి గుట్ట వరకే వచ్చి ఆగిన జాతీయ రహదారిని యుద్ధప్రాతిపదిక పూర్తి చేయాలని నేషనల్ హైవేస్ అథారిటీతో సి.ఎం కేసీఆర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

నగరంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో మల్టీలెవల్ ఫ్లైఓవర్స్‌ను నిర్మించాలని, అందుకు సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని పట్టణాభివృద్ధిశాఖను సి.ఎం. ఆదేశించారు.



## పర్యాటక రంగంలో

తెలంగాణ మిగతా జిల్లాల కంటే వరంగల్‌ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని సర్కారు గుర్తించింది. టెంపుల్ టూరిజం అభివృద్ధికి అనువుగా ఉండటంతో రామప్ప, వేయి స్తంభాల గుడి, కోటగుళ్లు, ఖిలా వరంగల్ ప్రాంతాలతో పాటు కాకతీయులు నిర్మించిన దాదాపు 250 ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక హృదయ్ (నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ అగ్మెంటేషన్ యోజన) కింద వరంగల్ ఎంపికైంది.

దీనితోపాటు వరంగల్, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల్లో 24 చారిత్రక, పర్యాటక ప్రాంతాలను కలుపుతూ మెగా టూరిజం సర్క్యూట్ కోసం డీపీఆర్‌ను రూపొందించి కేంద్రానికి పంపింది. వీటితోపాటు రామప్పలో అంతర్జాతీయ ధ్యాన కేంద్రం, శిల్పారామంతో పాటు పర్యాటక ప్రగతికి దాదాపు రూ. 300 కోట్ల ప్రతిపాదనల్ని వరంగల్ జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

## వరంగల్‌లోనే వస్త్ర పరిశ్రమ ఎందుకు ?

వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా పత్తి పండే ప్రాంతాలున్నాయి. రోడ్డు, రైలు, రవాణా మార్గాలు అనువుగా ఉండటమే కాకుండా, ఆసియాలో అతి పెద్దదైన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వరంగల్‌లో ఉంది. అన్నింటికంటే మించి నిజాం జమానాలో అజంజాహి మిల్లు తేజోల్వంగా ఎదిగింది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పెరల్, టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు నీటిపై రాతలుగా మిగిలాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని టీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో వస్త్ర పరిశ్రమకు వరంగల్‌లో పూర్వవైభవం తీసుకు వస్తామని కేసీఆర్ భరోసా ఇచ్చారు. తిర్పూర్, సూరత్, కోయంబత్తూర్ లాంటి వస్త్ర నగరాలకు దీటుగా పరిశ్రమలు నెలకొల్పుతామని ప్రకటించారు.

## విద్యాప్రమాణాలు పెంచే యోచన

పేరు గొప్పగా మొదలైన ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యమైన విద్య అందడంలేదని, విద్య సమాజ హితానికి, పురోగతికి చోదకశక్తి కావాలని అనేక సందర్భాల్లో సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధిని చూపే శాస్త్ర, సాంకేతిక విద్యను పటిష్ఠంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉంది. తెలంగాణలోని స్థానిక పరిశ్రమలకు ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి విద్యా సంస్థలు అండగా ఉండేవి. స్థానిక అవసరాలకు అనుగుణంగా విద్యను నేర్పించడం వల్ల విద్యార్థులు ఆయా పరిశ్రమల పురోగతి ఇతోధికంగా తోడ్పడ్డారు. హైదరాబాద్ తరువాత 1961లోనే సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ మూడు కోర్సులతో వరంగల్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏర్పడింది. అప్పటి అవసరాలకు అనుగుణంగా దశల వారీగా కోర్సులను ప్రారంభించారు.

ఆజాంజాహి మిల్లులో యువతకు ఉపాధి కల్పించేందుకు 1980లో వరంగల్ పాలిటెక్నిక్‌లో డిప్లొమా ఇన్ టెక్స్‌టైల్స్ ఇంజనీరింగ్ కోర్సును కేటాయించారు. ఐటీఐల్లో వస్త్ర పరిశ్రమకు ఉపయోగపడే 'కట్టింగ్, సూయింగ్' కోర్సును ఇక్కడకు రాకుండా అడ్డుకున్నారు.

సర్కారు వస్త్ర పరిశ్రమను వరంగల్‌లో నెలక్పొడమే కాదు, ఇక్కడి యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో వస్త్ర పరిశ్రమకు అనువైన కోర్సులను ప్రవేశపెట్టే దిశగా ఆలోచన చేస్తుంది. పాలిటెక్నిక్, ఐటీఐలతోపాటు ఇంజనీరింగ్ కాలేజీల్లో టెక్స్‌టైల్, టూరిజం కోర్సులను ప్రవేశపెట్టే దిశగా నూతన పాఠ్యప్రణాళికలు రూపొందించాలని సి.ఎం. కోరారు. ట్రావెల్ టూరిజం, హోటల్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులకు భవిష్యత్‌లో వరంగల్ వేదిక అవుతుంది.

*- జి.ఒ.టి*



SthanikaCol_March15.indd 4 31/03/15 1:31 PM

# 'ఈ-పంచాయితీ'కి నిజామాబాద్ నుంచి శ్రీకారం

**మారుమూల గ్రామాలకు కూడా ఈ-గవర్నెన్స్ (ఎలక్ట్రానిక్-గవర్నెన్స్) ఫలాలను తీసుకెళ్ళాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ-పంచాయతీల ఏర్పాటుకు నిజామాబాద్ జిల్లాలో శ్రీకారం చుట్టనున్నట్లు పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి శ్రీ కె. తారక రామారావు పేర్కొన్నారు..**



దోమకొండ మండలం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. సచివాలయంలో ఫిబ్రవరి 3న ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ-పంచాయతీలలో గ్రామీణ ప్రజలకు పలు పౌరసేవలను సులభంగా అందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు.

గ్రామీణులు తమ వినియోగ సేవల బిల్లులతో పాటు పలు రకాల పన్నులను ఈ కేంద్రాల్లో చెల్లించవచ్చన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేయబోయే ఈ-పంచాయతీలు అనేక రకాల సేవలను ఒకే చోట అందించే 'వన్ స్టాప్ షాప్'లా పని చేస్తాయని చెప్పారు. ఆయా సంక్షేమ పథకాల నగదు చెల్లింపులను కూడా దశలవారీగా ఈ కేంద్రాల ద్వారా చెల్లించనున్నట్లు తెలిపారు.

ఆసరా పింఛన్లు, ఉపాధిహామీ కూలీల చెల్లింపులు మొదలైన సేవలు ఈ పంచాయతీల ద్వారా చేపట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఈ-పంచాయతీల ద్వారా రైతులకు కూడా అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ప్రతిసారీ సమీప పట్టణాలకు వెళ్ళే అవసరం లేకుండా తమకు అసరమైన సమాచారాన్ని ఈ కేంద్రాల ద్వారా పొందవచ్చన్నారు.

ఈ-పంచాయతీల ఏర్పాటు కోసం ఇప్పటికే పలువురు సర్వీసు ప్రొవైడర్లు, సేవా ఏజెంట్లు ఈ-పంచాయతీ సాఫ్ట్‌వేర్ రూపకల్పన కోసం చర్యలు జరిపినట్లు మంత్రి శ్రీ కేటీఆర్ వెల్లడించారు.

ఈ-పంచాయతీల కనెక్టివిటీ కోసం పలు విధానాలు పాటించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విశాట్ టెక్నాలజీ, ఫైబర్ అప్టిక్ కేబుల్ కనెక్టివిటీని ఉపయోగించుకోబోతున్నట్లు శ్రీ కె. రామారావు చెప్పారు. మొదట నిజామాబాద్ జిల్లా దోమకొండలో ఏర్పాటు చేయబోయే సేవలను మొత్తం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రారంభిస్తామని, వీటికి సంబంధించిన ఏర్పాట్లను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ శ్రీమతి అనిత రామచంద్రన్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

దోమకొండ మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో, ఆ తర్వాత జిల్లాలోని 86 మండలాల్లో ఈ-పంచాయతీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటి నిర్వహణ కోసం ఆయా గ్రామాల్లో చదువుతున్న మహిళలను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. త్వరలోనే నిజామాబాద్ జిల్లా ఈ-పంచాయతీలు కల్గిన జిల్లాగా మారబోతున్నదని మంత్రి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్ పథకంలో భాగంగా చేపట్టిన కనెక్టివిటీ పనులు త్వరలోనే పూర్తి కాబోతున్నాయని, ఈ మేరకు జిల్లాలోని అన్ని పంచాయతీలు ఇంటర్నెట్ సౌకర్యం పొందుతాయని చెప్పారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ లేని చోట విశాట్ పరిజ్ఞానాన్ని వాడుకోనున్నట్లు శ్రీ కేటీఆర్ తెలిపారు.

తెలంగాణాలో జరుగుతున్న జాతీయ ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్ పథకం పనులను సమీక్షించిన మంత్రి శ్రీ కెటీఆర్ పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని కోరారు. వచ్చే జూన్ రెండు నాటికి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్ పనులు పూర్తి చేయాలని ఆయన జిల్లాల అధికారులను ఆదేశించారు. తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా 150 మండలాల్లో ఈ-పంచాయతీలను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి శ్రీ కె. తారక రామారావు పేర్కొన్నారు.

*- ఐ&పి.ఆర్ (టి)*



SthanikaCol_March15.indd 5 31/03/15 1:31 PM



# తెలంగాణ రాష్ట్ర జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారుల శిక్షణ – గ్రామీణాభివృద్ధిలో చొరవ

**రాష్ట్ర గ్రామాభివృద్ధి పథకాలను అమలు చేయటానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారులు చొరవ తీసుకొని పథకాలను అమలు చేసేటట్లు చూడాల్సిన బాధ్యతలు సక్రమంగా నెరవేర్చాల్సిన అవసరం ఉందని ఎ.ఎం.ఆర్–అపార్డు కమీషనర్ శ్రీమతి అనితా రామచంద్రన్, ఐ.ఎ.ఎస్. అన్నారు.**

శ్రీమతి అనితా రామచంద్రన్, ఐ.ఎ.ఎస్. ఫిబ్రవరి 12న అపార్డులో తెలంగాణ రాష్ట్ర జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారుల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు చేర్చటంలో సి.ఇ.ఓ.ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, విధులను సక్రమంగా నెరవేర్చవలసిన అవసరం ఉందని, తద్వారా ప్రజల అవసరాలను తీర్చేందుకు అవకాశం ఉందని, శిక్షణా కార్యక్రమంలో వారికి సూచించారు..

గ్రామీణాభివృద్ధిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని విధాలుగా సహకరించాలని ఆమె సూచించారు. అపార్డు జాయింట్ డైరెక్టర్ శ్రీ వి. రంగా కూడా పాల్గొన్నారు.

*– సి.ఎం.పి.*

# మహిళలు సాధికారతను పొందేందుకు కృషి చేయాలి




**మహిళల సాధికారతకు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను ఉపయోగించుకొని, తమ అభివృద్ధిని సాధించుకొనవలసిన అవసరత ఎంతో ఉందని ఎ.ఎం.ఆర్–అపార్డులో జరిగిన మహిళా దినోత్సవంలో వక్తలు సూచించారు.**

ఎ.ఎం.ఆర్-అపార్డులో మార్చి 9న మహిళా దినోత్సవ సభ జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అపార్డులో మహిళా ఉద్యోగినులు ఎంతో శ్రమించి తమను తాము తీర్చిదిద్దుకొని తమ కెరీర్‌ను నిర్మించుకొని ముందుకు నడుస్తున్నారని అన్నారు. అదే స్ఫూర్తి తోటి మహిళలకు సహాయ సహకారాలు అందిస్తూ వ్యవస్థకు మంచి పేరు తేవాలన్నారు. ఇలాంటి సభల వలన మహిళలు నూతన మార్పులు గుర్తు చేసుకొంటూ శక్తిని పొందవచ్చని కె. యాదయ్య సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యాసరచన, పాటల పోటీలు, ఆటల పోటీల కార్యక్రమాలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సెంటర్‌హెడ్స్‌తో పాటు, మహిళా ప్రతినిధులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు. ◆



SthanikaCol_March15.indd 6 31/03/15 1:31 PM





# తెలంగాణ రాష్ట్రంలో

# కె.జి. టు పి.జి. వరకు అందరికీ ఉచిత విద్య

తెలంగాణ రాష్ట్రం అన్ని కళలకు నిలయం. విద్యలో తక్కువ శాతం ఉన్నా, సంప్రదాయ విద్యా విషయంలో మిన్నా. విద్యా దానం చాలా గొప్పది. దానం చేసిన తరగనిది. దొంగిలించలేనిది. ఎవరికైనా విద్య నెరపితే  ఆనేర్పరి నైపుణ్యం ఇంకా పెరుగుతుంది. కాని తరగదు.



మనదేశంలో విద్య ప్రథమంగా సంస్కృతంలో ఉంది. దానిని ఆయా భాషలుగా ఆయా ప్రాంతాలకు విస్తరించింది. మనదేశంలో 423 భాషలున్నాయి. వాటిలో 56కి మాత్రం అక్షరలిపి ఉంది. రాజ్యాలు మాత్రం పాలి, పాకృతం, సంస్కృతాలని తమ అధికార భాషగా గుర్తించుకున్న సంస్కృతం రాజభాసగా గుర్తింపు పొందింది. కేవలం బ్రిటీషు వారు ఇండియాకు వచ్చి తూర్పు (ఇండియా కంపెనీ పాల నను ప్రోత్సహించి గ్రహించడం 1772లో ఇండియా పిట్స్ ఇండియా చట్టం ద్వారా అందరికీ అర్థమయ్యే విధంగా కంపెనీ భాష అయిన ఇంగ్లీషును మనపై రుద్దారు.

అంతేకాక, ఇంగ్లీషును లింకు లాంగ్వేజ్‌గా తీర్చిదిద్దారు. లార్డ్‌మెకాలే 1882లో ఇంగ్లీషు విద్యా విధానం ఇండియాకు పరిచయం చేశారు. ఈస్ట్ ఇండియా కంపెనీకి కావలసిన క్లరికల్ స్టాఫ్‌ను సృష్టించుకునేందుకు పాఠశాలలను, కళాశాలలను స్థాపించారు, ఇంగ్లీసు విద్యా విధానాన్ని మెరుగుపరచారు.

నేటికి కూడా ఆ ఇంగ్లీషు విద్యను యధాతథంగా తీసుకొని నేర్చుకుంటున్నాం. విద్యార్థి భాషను నేర్చుకోటానికి ఇంగ్లీషును మీడియంగా ఎంచుకున్నాం. ఆ మీడియం నేడు మన జీవనాధారం అయ్యింది.

ఇంగ్లీషు విద్యా విధానం పల్లెలకు విస్తరించలేదు. కేవలం ధనికులకు, మధ్యతరగతికి అందుబాటులోకి వచ్చింది. ఎవరికి ఫీజు కట్టే స్తోమత ఉంటే వారు ఇంగ్లీషు  మీడియం పాఠశాల, కళాశాలలో చేరి చదువుకున్నారు. కాని ప్రభుత్వం మాత్రం సంప్రదాయంగా వచ్చే వీధి బడులలో తెలుగు/ఉర్దూ భాషలో విద్యను కొనసాగించింది. దీనితో విద్య నేర్చటంలోనే ధనిక-పేదల మధ్య వైరుధ్యాన్ని చూపింది. క్రైస్తవులు స్థాపించిన స్కూళ్ళల్లో ఇంగ్లీష్ మీడియంలోనే బోధించేవారు. ఆ విధంగా క్రైస్తవ పాఠశాలలు  ఇంగ్లీషు విద్యను కొనసాగిస్తున్నాయి. విద్యతో వ్యాపారాన్ని చేస్తున్నాయి.

ఎవరైతే చదువు ఇంగ్లీషు మాధ్యం నుండి నేర్చుకున్నారో వారు - ఉద్యోగాలు సంపాయించడం, విదేశాలకు ఉన్నత విద్యకు వెళ్ళడం జరిగేది. అలాంటి ఇంగ్లీషు విద్యా విధానాన్ని అందరికి అందుబాటులోకి తేవాలని నిశ్చయించింది. అలా తెలంగాణా రాష్ట్రీయ సమితి తన






SthanikaCol_March15.indd 7 31/03/15 1:31 PM




ఎన్నికల మానిఫెస్టోలో అందరికి విద్య కె.జి. టు పి.జి. వరకు సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొంది.

ఆ విషయాన్ని అమలు చేయటానికి తెలంగాణా ప్రభుత్వం కట్టుబడింది. ఎవరైతే ఇంగ్లీషు విద్యను ప్రోత్సహిస్తారో వారికి చేయూత, ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

'అందరికీ ఉచిత విద్య' రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బాధ్యత. ప్రాథమిక హక్కులలో విద్యా హక్కు ఒకటి. విద్యా హక్కును ఎవరి మాతృభాషలో వారికి కల్పించేందుకు ప్రభుత్వం విద్యను ఉమ్మడి జాబితాలోనే ఉంచింది. రాజ్యాంగబద్ధంగా ప్రతి పౌరునికి ఉచిత నిర్బంధ విద్య పొందే హక్కు కలిగి ఉన్నారు.

విద్యాహక్కును అందరూ పొందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కె.జి. టు పి.జి. వరకు ఉచితంగా విద్యను జరిపేందుకు ప్రభుత్వం అన్ని సన్నహాలు చేయ నిశ్చయించింది. అందరికీ ఉచిత విద్య భావనను రూపొందించిన మంత్రి శ్రీ కడియం శ్రీహరి నాయకత్వంలో కె.జి. టు పి.జి. ఉచిత విద్యను అందించేందుకు అందుకు కావలసిన విధివిధానాలు రూపొందించి, వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేయటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. అందుకుగాను తొలి బడ్జెట్ కేటాయింపులు కూడా చేయడం జరిగింది.

ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి రూపొందించిన కెజి టు పిజి ఉచిత విద్యలో ఈ క్రింద పేర్కొన్న అంశాలు ఉన్నాయి.

### కె.జి. నుంచి ఇంగ్లీషు విద్యా విధానం

- ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీషు మీడియాన్ని బోధించాలి.
- బడుగు, బలహీన వర్గాలు సౌకర్యాలు లేక ఇంగ్లీషు చదువుకు దూరంగా ఉన్నారు. వారిని ఈ విద్య క్రిందకు తీసుకురావడం
- 15 ఎకరాల ప్రాంగణంలో విశాలంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, రుచి, పౌష్టిక విలువలు గలిగిన భోజనం విద్యార్థులకు అందించడం.
- పుస్తకాలు, డ్రెస్ ఉచితంగా అందించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వైద్యం గురుకుల పాఠశాలలో ఉండాలి. తెలంగాణ రాష్ట్ర సమితి మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అమలు చేయాలి.
- ఇంగ్లీషు మీడియం, సిబిఎస్ఇ సిలబస్‌ను రెసిడెన్షియల్ పాఠశాలలో బోధించడం.

విద్యారంగం అభివృద్ధి ద్వారా నూతన పౌరులను తీర్చిదిద్దడమే కాకుండా వారికి సమాజ నిర్మాణంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ భావించారు. ముఖ్యంగా వెనుబడిన ప్రాంతాలు అభివృద్ధికి విద్య ఒక చోదక శక్తిగా పని చేస్తుందని జయశంకర్ నమ్మారు.

ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం కల్పించడం ప్రభుత్వం ప్రధాన బాధ్యతని జయశంకర్ అభిప్రాయం. వారి కలలు కన్న విధంగా తెలంగాణాలో విద్యారంగం నిర్మించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. పేద పిల్లల చదువుకు దూరం కాకుండా, సౌకర్యాలు వసతులు కల్పించినపుడు వారికి కూడా చదువు అబ్బుతుంది.

- వివిధ విద్యా సంస్థలలో 20 లక్షల మంది నుండి 40 లక్షల మందికి విద్యబోధించడం.
- ప్రతి జిల్లాకు గవర్నమెంట్ కళాశాల, విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేయడం ద్వారా అందరికీ ఉచితంగా నాణ్యత కలిగిన విద్యను అందించడం లక్ష్యం.

ఈ లక్ష్యం సాధించేందుకు అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు.

*- సి.ఎం.పి.*





SthanikaCol_March15.indd 8 31/03/15 1:31 PM

# ఆర్.డబ్ల్యు.ఎస్ మరింత బలోపేతం

గ్రామీణ తాగునీరు, పారిశుద్ధ్యశాఖను మరింత బలోపేతం చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి శాఖల మంత్రి శ్రీ కే తారక రామారావు పేర్కొన్నారు.

సకాలంలో తెలంగాణ డ్రింకింగ్‌వాటర్ ప్రాజెక్టు పూర్తి కోసం అధికారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారుల (ఆర్‌డబ్ల్యూఎస్) కు ఇన్నోవా వాహనాలను అందజేశారు. ఎర్రమంజిల్‌లోని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్-ఇన్ -చీఫ్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్లు, చీఫ్ ఇంజినీర్లకు నూతన వాహనాలు ఆయన అందజేశారు. తెలంగాణ త్రాగునీటి ప్రాజెక్టు పనుల అమలులో ఒకవైపు ఇంటేక్ వెల్స్, సర్వే, మరోవైపు గ్రామాల మధ్య అంతర్గత నెట్‌వర్క్ నిర్మాణ పనులు బహుముఖంగా జరుగుతున్నాయని శ్రీ కేటీఆర్ తెలిపారు.

ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ తెలంగాణ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్‌ని నిబద్ధతతో చేపట్టిందని తెలిపారు. ఉద్యోగులు ఆదివారం సైతం పనిచేస్తున్నారని చెప్పారు. ఇదే పట్టుదలతో పనిచేస్తూ నిర్దేశిత సమయంలో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులను మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు శ్రీ ఉమాకాంతరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు బాబురావు, చక్రపాణి, రవీందర్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాట్లకు రూ. 65 లక్షలు మంజూరు

జాతీయ గ్రామీణ తాగునీటి ప్రాజెక్టు పర్యవేక్షణకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 65 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆర్‌డబ్ల్యూఎస్ ప్రధాన కార్యాలయంతో డివిజన్, సబ్ డివిజనల్ కార్యాలయాల అనుసంధానానికి వెబ్ బేస్ట్ వీడియో కాన్ఫరెన్స్ టెక్నాలజీగల పరికరాలను కొనుగోలు చేస్తారు. ఇందుకోసం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్రంలోని 41కేంద్రాల్లో ఎల్ఈడీ స్క్రీన్, స్పీకర్లు, హెచ్‌డీ కెమెరాలు, ల్యాప్‌టాప్/డెస్క్‌టాప్ ఛార్జీల కోసం రూపొందించిన అంచనాల మేరకు కేంద్రం ఐదుశాతం నిధుల వ్యయానికి నవంబర్‌లోనే అనుమతినిచ్చింది. ◆

# బంగారు తెలంగాణ దిశగా నడుస్తున్న ప్రభుత్వం

నూతనంగా ఆవిర్భవించబడిన తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి అయిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం బంగారు తెలంగాణ నిర్మాణం కోసం శ్రమిస్తోంది.

దీనిలో భాగంగానే ఏ ఆధారం లేక కేవలం ప్రభుత్వ ఆసరాతో బ్రతుకున్న నిరుపేదలకు పింఛన్ ఒక వరం. దానిని ఒక్కసారిగా రూ. 1000 పెంచడం వలన వికలాంగులు, వృద్ధులు మరియు వితంతువులకు ఆసరా అయ్యింది. తద్వారా ప్రజలందరూ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని హర్షించి, ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేయడాన్ని గుర్తించాలి.

ముఖ్యమంత్రిగారు ఎన్నికల మానిఫెస్టోలో చేసిన వాగ్దానాలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ, ప్రజాశ్రేయస్సు దిశగా వెళ్తున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వాగ్దానాలలో ఒకటైన ప్రతి ఇంటికి మంచినీరు అందించాలనే లక్ష్యంతో వాటర్‌గ్రిడ్ పథకాన్ని అమలు చేయడానికి నడుంబిగించడం, అందుకు కావాల్సిన నిధులల్లో వెంటనే రూ. 450 కోట్లను కేటాయించడం దీనికి నిదర్శనం. త్రాగునీరు ప్రాథమిక హక్కు, అందరికి సురక్షితమైన మంచినీరు అందించాలనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నా, కేవలం అతి తక్కువ సమయంలో వాటర్‌గ్రిడ్‌కు శంకుస్థాపన  చేయడం.వారి చిత్తశుద్ధికి నిదర్శనం.

గుజరాత్ రాష్ట్రంలో వాటర్‌గ్రిడ్ ద్వారా సాధించిన సత్ఫలితాలను మన తెలంగాణలో కూడా అనతికాలంలోనే సాధించడానికి ముఖ్యమంత్రి మార్గం సుగమం చేశారు. ఇదే క్రమంలో 'మిషన్ కాకతీయ' అనే పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. దీని ద్వారా గ్రామాల్లో సాగునీరు, త్రాగునీరు కొరతను తీర్చేందుకు సంకల్పించారు. దీని వలన చెరువులు నిండుగా ఉండి, భూగర్భజల నిల్వస్థాయి పెరిగి, గ్రామాల్లో పూర్వవైభవం సాధించవచ్చు. రాష్ట్రంలో వున్న చెరువులన్నింటిని పూడికతీసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి చేసే ప్రయత్నం హర్షించదగినది. ఈ కార్యక్రమం తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల్లో ఒక మైలురాయిగా మిగిలిపోతుంది.

ముఖ్యమంత్రిగారు ప్రారంభించే ప్రతి పథకం ప్రజల సంక్షేమం, శ్రేయస్సు, సుస్థిరాభివృద్ధి దృష్టిలో పెట్టుకుని చేయడం జరుగుతోంది. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా పేద యువతుల వివాహానికి అందించే సహాయాన్ని కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ప్రారంభించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఆటోలపై పన్ను రద్దు చేయడం మూలంగా ఆటో డ్రైవర్ల కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచేందుకు దోహదం చేశారు.

మైనారిటీలు, గిరిజనుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులతో పాటు వారికి ప్రత్యేక భవన నిర్మాణాలకు కావాల్సిన నిధులను కేటాయించారు. క్రైస్తవులకు వారి ప్రార్థనా సమావేశాలకు అనుకూలంగా ఉండే కమ్యూనిటి హాల్ నిర్మాణానికి కూడా తెలంగాణా ప్రభుత్వం చేయూతనిస్తోంది. కులమతాలకు అతీతంగా తెలంగాణ ప్రజల సంక్షేమానికి అడుగులు వేస్తూ బంగారు తెలంగాణ నిర్మాణం ఎంతో దూరంలో లేదని, మనం కన్న కలలు సాకారం చేసుకోవడానికి అందరం దృఢసంకల్పం, కార్యదక్షతతో పనిచేయాలనే కృతనిశ్చయముతో వున్నారు. ఈ విధంగా ముందుకు సాగితే దశాబ్ద కాలంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా చరిత్రలోకి ఎక్కుతుందనడంలో సందేహం లేదు.

*- రాపాక ఝాన్సీరాణి*



SthanikaBW_March15.indd 1 31/03/15 1:33 PM

# పాలమూరు జిల్లా స్థితిగతులు

రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాను గురించి చూద్దాం.

పాలమూరు జిల్లాను మహబూబ్ అలీఖాన్, అసఫ్ జా- 6 పేరు మీదుగా మహబూబ్‌నగర్ అని పిలుస్తున్నారు. ఈ జిల్లాకు ఉత్తరాన రంగారెడ్డి, తూర్పున నల్లగొండ, గుంటూరు, పడమరన రాయచూర్, గుల్బర్గా, దక్షిణాన కర్నూలు జిల్లాలున్నాయి.

### జనాభా

జిల్లా మొత్తం జనాభా 42,86,792. అత్యధిక జనాభా ఉన్న జిల్లాగా రంగారెడ్డి (61,45,663) మొదటి స్థానంలో ఉండగా, పాలమూరు రెండో స్థానంలో ఉన్నది. రాష్ట్ర మొత్తం జనాభా 3,63,37,160గా ఉండగా, కుటుంబాల సంఖ్య 1,02,33,027గా నమోదయింది.

అయితే ఈ జిల్లాలో 9,66,470 కుటుంబాలు నమోదయ్యాయి. రాష్ట్రంలో స్త్రీ, పురుష నిష్పత్తి 988 నమోదుకాగా, మహబూబ్‌నగర్‌లో మాత్రం 977గా ఉంది. అధిక స్త్రీ పురుష నిష్పత్తి గల జిల్లా నిజామాబాద్ (1040).

### ప్రజారోగ్యం

- ★ జిల్లాలో జననాల రేటు 17.7 నమోదు కాగా, హైదరాబాద్‌లో గరిష్టంగా 19.5 నమోదయింది. జననాలు వరంగల్‌లో తక్కువగా 16.3 శాతం రికార్డయ్యాయి.
- ★ శిశు మరణాలు అత్యంత గరిష్టంగా 63 మహబూబ్‌నగర్‌లో నమోదవగా, కనిష్టంగా హైదరాబాద్‌లో 23 నమోదయ్యాయి. అదేవిధంగా బాలింత మరణాలు ఈ జిల్లాలో 143గా నమోదయ్యాయి. గరిష్టంగా ఆదిలాబాద్ 222 నమోదైతే, కనిష్టంగా హైదరాబాద్‌లో 104గా ఉ న్నాయి.

### పాలమూరులో తక్కువ వర్షపాతం

నైరుతి రుతుపవనాల వల్ల జిల్లాలో కురిసే సగటు వర్షపాతం 446.6 మి.మీ గా నమోదయింది. రాష్ట్రంలో వర్షపాతం ఎక్కువగా ఆదిలాబాద్‌లో 984.1 మి.మీ నమోదవగా, మహబూబ్‌నగర్‌లో తక్కువగా ఉన్నది. దీంతో పాటు ఈశాన్య రుతుపవనాల వల్ల జిల్లాలో సగటున 120.9 మి.మీ వర్షపాతం నమోదయింది.

- ★ విస్తీర్ణంలో 18,000. 4 చ॥ కి.మీ.తో పాలమూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. తక్కువ విస్తీర్ణం గల జిల్లా హైదరాబాద్.
- ★ జిల్లాలో అత్యధిక సెన్సస్ గ్రామాలు (1537) ఉన్నాయి. కనిష్టంగా రంగారెడ్డి (870) కలిగి ఉంది (హైదరాబాద్ తప్ప).
- ★ జిల్లా జనసాంద్రత 220. అయితే జనసాంద్రతలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, ఆదిలాబాద్ చివరి స్థానంలో ఉంది.
- ★ జిల్లాలో పట్టణ జనాభా కనిష్టంగా 14.97 శాతం మాత్రమే నమోదయింది.
- ★ జనాభా వృద్ధి రేటులో 15.34 కలిగి ఉంది. అయితే 48.16తో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా ఉంది.
- ★ రాష్ట్రంలో కనీస అక్షరాస్యత కలిగిన జిల్లా మహబూబ్‌నగర్ (55.04 శాతం).
- ★ మొత్తం కార్మికుల్లో ఈ జిల్లా గరిష్ఠంగా 51.38 శాతం కలిగి ఉంది. 35.84 శాతం కార్మికులతో హైదరాబాద్ చివరి స్థానంలో ఉంది.

ఈ రుతుపవనాల వల్ల 151.9 మి. మీటర్లతో హైదరాబాద్‌లో అత్యధికంగా, అతి తక్కువగా కరీంనగర్‌లో 113.6 మి.మీటర్ల వర్షపాతం కురుస్తోంది.

### నికర సాగుబడి 46.41 శాతం

- ★ జిల్లాలో నికర సాగుబడి 46.41 శాతం, అంటే మహబూబ్‌నగర్ 8,55,485 హెక్టార్ల గరిష్ట స్థూల సాగుబడి కలిగి ఉంది. రాష్ట్రంలో అధిక ఆహార పంట విస్తీర్ణం 5,25,915 హెక్టార్లు ఈ జిల్లా కలిగి ఉంది. అయితే ఆహారేతర పంటల్లో ఆదిలాబాద్ ముందున్నది. దీంతోపాటు ఆహార, ఆహారేతర పంటల విస్తీర్ణంలో మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ఉంది.
- ★ జిల్లాలో వరి ఉత్పత్తి 3,80,501 టన్నులుగా నమోదయితే, గరిష్టంగా కరీంనగర్‌లో 10,26,877 టన్నులుగా నమోదు అయింది.
- ★ జిల్లాలో గోధుమ ఉత్పత్తి 9 టన్నులు కాగా, గరిష్టంగా ఆదిలాబాద్‌లో 4051 టన్నులుగా నమోదయింది. అదే విధంగా జొన్నల ఉత్పత్తిలో పాలమూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నది. జిల్లాలో 42673 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయి. సజ్జ ఉత్పత్తిలో జిల్లా 2818 టన్నులు కలిగి ఉండగా, గరిష్టంగా నిజామాబాద్‌లో 5521 టన్నులుగా వుంది.



SthanikaBW_March15.indd 2 31/03/15 1:33 PM

★ ఈ జిల్లాలో మొక్కజొన్నలు 4,19,801 టన్నుల ఉత్పత్తి అవుతున్నాయి. అయితే రాష్ట్రంలో గరిష్ఠ మొక్కజొన్న ఉత్పత్తి మెదక్‌లో 6,43,031 టన్నులుగా నమోదయింది. రాగుల ఉత్పత్తిలో 1914 టన్నులతో ఈ జిల్లానే ప్రథమస్థానంలో ఉన్నది.

★ జిల్లాలో నికర సాగుభూమి శాతం 13.44 శాతం కలిగి ఉన్నది. ఇందులో చెరువులు 1.34 శాతంగా ఉండగా, కాలువలు 12.22 శాతం కలిగి ఉన్నాయి. అదేవిధంగా బావులు 82.80 శాతం ఉన్నాయి. నికరసాగుభూమి అధికంగా బావులపై ఆధారపడి ఉన్నది.

## ప్రాజెక్టులు

★ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం.

★ ఆర్‌డిఎస్: రాజోలిబండ డైవర్షన్ స్కీమ్.

★ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు

★ మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం.

★ రాజీవ్: భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం.

★ జవహర్ : నెట్టెంపాడు వాగు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం. కోయిల్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్

★ నదులు: కృష్ణా, తుంగభద్ర, డిండి, చిన్నవాగు, పెద్దవాగు, హాలియా.

## పశుసంపదలో ఫస్ట్

★ ఈ జిల్లాలో పశువులు 8,40,548 ఉన్నాయి. అయితే గరిష్టంగా పశువులు ఆదిలాబాద్‌లో 10,23,270 నమోదయ్యాయి. జిల్లాలో బర్రెలు 4,60,881 నమోదు కాగా, గరిష్టంగా నల్లగొండ 8,20,591 నమోదయింది. అయితే తెలంగాణలో మొత్తం పశుసంపద (లైవ్ స్టాక్)లో 61,92,960తో మహబూబ్‌నగర్ ప్రథమస్థానంలో ఉంది. గొర్రెల సంఖ్యలో మహబూబ్‌నగర్ గరిష్టంగా 41,48,644తో, మేకలలో కూడా 6,85,710తో, పందులలలో కూడా 45,265తో అగ్రస్థానాన్ని ఆక్రమించింది. జిల్లాలో కోళ్ళ సంఖ్య 54,94,902 నమోదవ్వగా, గరిష్టంగా మాత్రం రంగారెడ్డి 1,40,99,276 నమోదయ్యాయి.

★ జిల్లాలో చేపల ఉత్పత్తి 31,425 టన్నులు కాగా, గరిష్టంగా ఖమ్మంలో 35,016 టన్నులు నమోదయింది.

## అడవుల శాతం 16.45

★ రాష్ట్రంలో అడవుల శాతం 23.89 శాతంగా సర్వే పేర్కొన్నది. అయితే మహబూబ్‌నగర్‌లో అడవుల శాతం 16.45 శాతంగా నమోదయింది. గరిష్టంగా ఖమ్మంలో 52.64 శాతం, కనిష్టంగా నల్లగొండ 5.00 శాతం నమోదయింది (హైదరాబాద్ తప్ప).

★ రాష్ట్రంలో 4 జాతీయ పార్కులు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు 10 ఉన్నాయి. ఇందులో మహబూబ్‌నగర్‌లో అమ్రాబాద్, రాజీవ్‌గాంధీ టైగర్ రిజర్వ్ (నాగార్జున సాగర్, శ్రీశైలం) లు ఉన్నాయి.

★ జింకల పార్కులు రాష్ట్రంలో 4 ఉండగా, మహబూబ్‌నగర్‌లో ఒకటి ఉంది (పిల్లల మర్రిలో). జులాజికల్ పార్కులు రాష్ట్రంలో 2 (హైదరాబాద్, వరంగల్) ఉన్నాయి.

## అధికంగా టెక్స్‌టైల్స్ పార్కులు

★ రాష్ట్రంలో గరిష్టంగా ఫ్యాక్టరీలు రంగారెడ్డిలో 3.131 నమోదవగా, మహబూబ్‌నగర్‌లో 525 మాత్రమే ఉన్నాయి. జడ్చర్ల సెజ్ ఉంది. టెక్స్‌టైల్ పరిశ్రమ జిల్లాలో అధికంగా విస్తరించి ఉంది (28 శాతం).

★ రాష్ట్రంలో ఫెల్డ్‌స్పార్ ఖనిజం ఈ జిల్లాలో గరిష్టంగా 3,74,943 టన్నుల నిల్వలు ఉన్నాయి. క్వార్ట్జ్ అత్యధికంగా 2,36,932 టన్నులు ఉత్పత్తి చేస్తూ రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉన్నది. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ కొత్తూరు, జడ్చర్ల, పాలెం, గద్వాల్, మహబూబ్‌నగర్‌లో విస్తరించి ఉన్నాయి.

★ కుటుంబాల విద్యుత్ వినియోగంలో హైద్రాబాద్ 577 కెడబ్ల్యూహెచ్ తో ప్రథమస్థానంలో ఉండగా, మహబూబ్‌నగర్ 62 కెడబ్ల్యూహెచ్ తో చివరి స్థానంలో ఉంది.

★ వ్యవసాయ విద్యుత్ వినియోగంలో మహబూబ్‌నగర్ 462 కెడబ్ల్యూహెచ్ ఉంటే, గరిష్టంగా నల్లగొండ 565 కెడబ్ల్యూహెచ్ కలిగి ఉన్నది.

★ పరిశ్రమల విద్యుత్ వినియోగం గరిష్టంగా మెదక్ 558 కెడబ్ల్యూహెచ్ ఉండగా, మహబూబ్‌నగర్ 387 కెడబ్ల్యూహెచ్ కలిగి ఉంది.

★ మొత్తం విద్యుత్ వినియోగంలో మెదక్ గరిష్టంగా 1415 కెడబ్ల్యూహెచ్ ఉంటే, మహబూబ్‌నగర్ 896 కెడబ్ల్యూహెచ్‌గా నమోదయింది.

## రహదారులు

★ రాష్ట్రంలో అతి పొడవైన జాతీయ రహదారి ఎన్‌హెచ్ 44 (నేషనల్ హైవే) దీని పొడవు 197 కి.మీ ఉండగా, గరిష్టంగా ఆదిలాబాద్ 266 కి.మీ కలిగి ఉంది.

★ రాష్ట్ర రోడ్లు ఈ జిల్లాలో 3287 కి.మీ. ఉండగా, గరిష్టంగా కరీంనగర్‌లో 3657 కి.మీ. ఉన్నాయి.

★ పంచాయితీ రోడ్లలో గరిష్టంగా 10,422 కి.మీతో, మొత్తం రోడ్ల పొడవులో 13,881 కి.మీతో మహబూబ్‌నగర్ ప్రథమస్థానంలో ఉంది.

★ పోస్టాఫీసుల సంఖ్యలో ఈ జిల్లా 845తో ప్రథమస్థానంలో ఉన్నది.

*- జి.ఓ.టి*



SthanikaBW_March15.indd 3 31/03/15 1:33 PM

# జిల్లా ప్రణాళిక ద్వారా ప్రాంతీయ అసమానతల నిర్మూలన సమగ్రాభివృద్ధి

**అన్ని పంచవర్ష ప్రణాళికల ప్రధాన లక్ష్యం ప్రాంతీయ అసమానతల నిర్మూలనే అయినా, అందుకు ఎన్నో ప్రయత్నాలు జరిగినా కింది స్థాయిలో, వాస్తవ పరిస్థితిని పరిశీలిస్తే వివిధ రాష్ట్రాల మధ్య, ఒక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మధ్య అసమానతలు పెరుగుతూనే ఉన్నాయి. కానీ, తగ్గుతున్న దృశ్యం మనకు కన్పించదు. దేశంలో వెనుకబడిన ప్రాంతాలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, అసమానతలు పెరగటం పట్ల, 11వ పంచవర్ష ప్రణాళిక విధానపత్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.**

ప్రాంతీయ అసమానతల నిర్మూలన ఒక లక్ష్యంగానే గాక, దేశ సమగ్ర, ఆర్థిక, సామాజికాభివృద్ధి పరిరక్షణకు అది అత్యవసరం. సామాజిక ఆర్థికాభివృద్ధిని సాధించలేకపోతే దేశంలో అసంతృప్తి తలెత్తి, అరాచకం ప్రబలి శాంతి భద్రతలు క్షీణించే పరిస్థితి ఏర్పడుతుంది.

జిల్లా ప్రణాళికల ద్వారా జిల్లాలలో నేరుగా పెట్టుబడులు పెట్టడం ద్వారా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చు. జిల్లా ప్రణాళిక రానున్న కాలంలో పెరిగే జనాభా అవసరాలను అనుగుణంగా అభివృద్ధి చేయాలి.

చాలా సరిహద్దు ప్రాంతాలలో ప్రభుత్వ పరిపాలనా సిబ్బంది నామమాత్రం. తగిన సిబ్బంది, సౌకర్యాలు లేక ప్రజలకు కనీస ప్రాథమిక సౌకర్యాలకు అవరోధం కలుగుతోంది. సరిహద్దులలోని స్థానిక ప్రభుత్వాలు రోజూ ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తోంది. అందువల్ల తమ బాధ్యతల నిర్వహణ కోసం కాంట్రాక్టు పద్ధతిలో అవసరమైన సిబ్బందిని నియమించుకునే స్వేచ్ఛను సరిహద్దులలోని స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వాలి.

సరిహద్దులలో ప్రస్తుతం పారా మిలటరీ సిబ్బందికి కల్పిస్తున్న వైద్య సౌకర్యం, పశువైద్య సేవలు, క్రీడలు, విద్యా సౌకర్యాలను (ద్రాస్ ప్రాంతంలో ఆపరేషన్ సద్భావనలో భాగంగా స్థానిక ప్రజలకు కల్పించిన వైద్య, క్యాంటీన్ (వస్తువులు చౌకధరలకిచ్చే), పాఠశాల సౌకర్యం ఇంకా కొనసాగుతూనే ఉంది.)

స్థానిక ప్రజలను కూడా ఆహ్వానించాలి. సంబంధిత 17 రాష్ట్రాల ప్రభుత్వాలు అన్ని రంగాలలో మరిన్ని పెట్టుబడులు పెట్టడం ద్వారా, అందుకు అత్యంత కీలకమైన సాధనం. జిల్లా ప్రణాళికలలో ప్రజా భాగస్వామ్యాన్ని, నిజమైన స్ఫూర్తితో రూపొందించి అమలు చేయడం, పర్యవేక్షించడం అవసరం. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, తీవ్రవాదం, ఉగ్రవాద కార్యకలాపాలవల్ల నష్టపోయిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి.

## సరిహద్దు ప్రాంతాలు

భారతదేశానికి చెందిన 17 రాష్ట్రాలు 6 దేశాలతో భూసరిహద్దుని కలిగివున్నాయి. కొంత సరిహద్దు భూమి వివాదాస్పదంగా ఉంది. లేదా సరిహద్దులను స్పష్టంగా గుర్తించలేదు. భారతదేశ సరిహద్దులు దట్టమైన హిమనదులు, దట్టంగా మంచుతో కప్పబడిన పర్వత శిఖరాల నుండి రాజస్థాన్‌లో ఇసుకతో నిండిన ఎడారులు వంటి విభిన్న భౌగోళిక ప్రాంతాలతో నిండి ఉన్నాయి. దుర్భర జీవన పరిస్థితులు, ఆరోగ్యం, విద్య వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం, జీవనోపాధి అవకాశాలు కొరవడటం వల్ల ఆ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జీవితాలు కష్టాల మయంగా, దినదిన జీవన పోరాటంగా పరిణమించాయి.

అందువల్ల ప్రస్తుత సందర్భంలో కాలం చెల్లిన పాత ఆలోచనా పద్ధతులను విడనాడి సరిహద్దు ప్రాంతాలలో నివసించే జనాభాకు అత్యంత ఉన్నత జీవన ప్రమాణాలు కల్పించడానికి కృషి చేయాలి. అప్పుడే వారి మనసులను చూరగొనగల్గుతారు. అందువల్ల ప్రాథమిక మౌలిక సదుపాయాలు ప్రస్తుత అవసరాలకే పరిమితం కాకుండా, సరిహద్దు ప్రాంత అభివృద్ధిలో తమ పాత్రను, భాగస్వామ్యాన్ని పెంచాలి. సరిహద్దు ప్రాంతాల ప్రజలను ఇతర ప్రాంతాలలో పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రోత్సహించి పర్యటనలకు పంపితే వారిలో అవగాహన పెరిగి త్వరగా దేశంలోని ఇతర ప్రాంతాలతో మమేకం కాగలుగుతారు. యువకుల విషయంలో ఇది మరింత ముఖ్యం.

## కొండ ప్రాంతాలు

దేశ వాతావరణం, జీవావరణ సుస్థిరతకు పర్వత శ్రేణులు, కొండ ప్రాంతాలు ఎంతో కీలకమైనవి. దేశ వాతావరణాన్ని, భౌగోళిక ప్రకృతిని, నిర్ణయించడంలో కొండ ప్రాంతాలు కీలక ప్రాధాన్యం వహిస్తున్న దృష్ట్యా సహజంగానే దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిపై అవి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. అయితే నానాటికీ జనాభా ఒత్తిడి పెరగడం వల్ల కొండ ప్రాంతాలలో సుస్థిర, సాంప్రదాయక రక్షణ పద్ధతులను వదిలేస్తున్నారు.

వనరులను అధికంగా వినియోగించుకునే పద్ధతుల వల్ల స్థానిక వనరుల శీఘ్ర వినియోగం పెరుగుతోంది. తరిగిపోతున్న వనరుల భర్తీ చర్యలు లేవు. రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పనావసరాలకు, పర్వత ప్రాంతాలలో సున్నితమైన జీవావరణ వ్యవస్థ పరిరక్షణావసరాలకు మధ్య తరుచుగా ప్రయోజనాల ఘర్షణ తలెత్తుతోంది.

కొండ ప్రాంతాలలో జనాభా తక్కువ గనుక, సున్నితమైన జీవావరణ


SthanikaBW_March15.indd 4 31/03/15 1:33 PM

పరిరక్షణకు అవసరమైన నిధుల కంటే అతి తక్కువ మొత్తాలను కేటాయిస్తున్నారు. కొండ ప్రాంతాల ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చడానికి, ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళిక, అదనపు నిధులు మంజూరు చేయడం ద్వారా వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారనే సంకేతం అందుతుంది. అందువల్ల భావితరాల అవసరాల కోసం పర్వత ప్రాంతాలను, పర్యావరణాన్ని పరిరక్షించడం అక్కడి ప్రజలు మరింత బాధ్యతయుతంగా వ్యవహరిస్తారు.

## తీవ్రవాదం - తిరుగుబాటు బాధిత ప్రాంతాలు

సామాజిక, ఆర్థిక అసమానతలు గణనీయంగా తగ్గడానికి, వారివారి సామాజిక లేదా ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా అందరూ అభివృద్ధి చెందడానికి సుపరిపాలన దోహదకారి కావాలి. అయితే ఈ లక్ష్యాల సాధనలో మనం సుదూరంలోనే వున్నాం. సమానహోదా, గౌరవం అనేవి కనీస మానవ హక్కులుగా అంగీకరించనప్పటికీ, నిజ జీవితంలో సాంఘిక, ఆర్థికవివక్ష, అన్యాయం, బలహీన వర్గాల పై అత్యాచారాలు పెచ్చుపెరగడం వల్ల భారీ అసంతృప్తికి దారి తీస్తున్నది.

దారిద్ర్యం దైన్యాన్ని, అణచివేతను సృష్టించినా, న్యాయం, ఆత్మగౌరవం భంగపరచటం, పరాయి భావన ప్రబలంగా వుండటంవల్ల ప్రస్తుత వ్యవస్థ వెలుపల ఉపశమనం పొందవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతున్నదని, తీవ్రవాద బాధిత ప్రాంతాలలో-అభివృద్ధి సవాళ్ళు అనే అంశంపై ప్రణాళికా కమిషన్‌ని నియమించిన నిపుణుల కమిటీ పేర్కొన్నది.

*భారతదేశ జనాభాలో షెడ్యూల్డు కులాలు (ఎస్.సి), షెడ్యూల్డు తెగలు (ఎస్.టి.), వారు దాదాపు నాలుగోవంతు వున్నారు. ఎస్.సి.లలో 80 శాతం, ఎస్.టిలలో 92 శాతం పల్లె ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి 5 రాష్ట్రాలు అత్యధిక స్థాయి గ్రామీణ దారిద్ర్యంతో సతమతమవుతున్నాయి. 70 శాతం ఎస్.సిలు తీవ్ర దారిద్ర్యంలో ఉండగా, వారిలో 55.8 శాతం మందికి మాత్రమే సౌకర్యాలు దక్కుతాయి. ఈ దేశ ఎస్.టి. జనాభాలో 63శాతం ఈ 5 రాష్ట్రాలలోనే ఉన్నారు. వాటి ఎస్.టి. జనాభాలో ఇది 49 శాతం. విద్య, ఆరోగ్యంవంటి అభివృద్ధి సూచికల విషయంలో ఎస్.సి., ఎస్.టి., జనాభా సాధారణ ప్రజలకంటే ఎంతో వెనుకబడి ఉన్నారు.*

| జాతీయసగటు | | | |
|---|---|---|---|
| అక్షరాస్యుల దామాషా | 65% | మొత్తంగిరిజనులు | 47% |
| 2001 జనాభా -లెక్కలు | | బీహార్ | 28% |
| | | జార్ఖండ్ | 41% |
| | | మధ్యప్రదేశ్ | 52% |
| | | ఛత్తీస్‌ఘడ్ | 52% |
| | | ఆంధ్రప్రదేశ్ | 37% |
| | | ఒరిస్సా | 37% |
| | | రాజస్థాన్ | 47% |
| | | ఎస్.సి.లు | 55% |
| శిశు మరణాల రేటు (2005-06) | 36.1 | ఎస్.సి.లు | 50.7% |
| జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-3) | | ఎస్.టి.లు | 43.8% |
| ప్రసవానికి తరువాత డాక్టర్ ద్వారా గర్భిణీ స్త్రీకి సేవలు | 64% | ఎస్.సి.లు 28% మందికి మాత్రమే ఎ.ఎన్.ఎం. అందుబాటులో ఉన్నారు. | 42% |
| ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు | 51% | ఎస్.సి.లు | 33% |
| | | ఎస్.టి.లు | 18% |

ఇతర సాధారణ జనాభాతో పోలిస్తే ఎస్.సి., ఎస్.టి.లలో టీకాలు తదితర వ్యాధి నిరోధక మందులు తీసుకున్న 12-23 ఏళ్ళ పిల్లల దామాషా చాలా తక్కువగా ఉంది.

ఎస్.సి., ఎస్.టి. పిల్లల్లో రక్తహీనతతో బాధపడుతున్న వారి శాతం కూడా అధికమే.

తగిన ఎదుగుదల లేకపోవడం, బలహీనత కూడా ఎస్.సి., ఎస్.టి. పిల్లలో ఎక్కువే.

ఇతరుల కంటే ఎస్.సి., ఎస్.టి.ల పిల్లలలో పౌష్టికాహార లోపం (బరువు తక్కువ) గణనీయంగా ఎక్కువ.



SthanikaBW_March15.indd 5 31/03/15 1:33 PM

**ఆరోగ్యం: జాతీయ నియమాల ప్రకారం గుర్తింపు పొందిన ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో వుంచాలి.**

- కొండలు/గిరిజన జిల్లాలలో ప్రతి 3 వేల జనాభాకు, ఇతర జిల్లాలలో ప్రతి 5 వేల జనాభాకు ఒక ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేసి వైద్య సేవలందించాలి.
- పర్వత/గిరిజన ప్రాంతాలలో ప్రతి 20 వేల జనాభాకు ఇతర జిల్లాలలో ప్రతి 30 వేల జనాభాకు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలందించాలి.
- పర్వత ప్రాంతాలలో 80 వేల జనాభాకు, ఇతరచోట్ల ప్రతి 1,20,000 జనాభాకు జ్వరాలు తదితర జబ్బులు, దీర్ఘ రోగాలకు చికిత్స కోసం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పాలి.
- జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామం/ పెద్ద నివాస ప్రాంతంలో గుర్తింపు పొందిన ఒక మహిళా సామాజిక ఆరోగ్య కార్యకర్తను నియమించాలి. పంచాయితీ ఎంపికచేసిన ఆమెకు ఏఎన్ఎమ్‌గా శిక్షణ ఇచ్చి, గ్రామమండలికి బాధ్యురాలిగా, ప్రజలు-ప్రజారోగ్య వ్యవస్థకు మధ్య సంధానకర్తగా విధి నిర్వహణ చేసేలా చూడాలి.

**తాగునీరు: జాతీయ నియమాల ప్రకారం అన్ని నివాసాలకు రక్షిత మంచినీరు సరఫరా**

- డిడిపి ప్రాంతంలో రోజుకు తలసరి 40లీటర్లు, పశువులకు 30 లీటర్లు అదనంగా సరఫరా చేయాలి.
- కొండ ప్రాంతంలో 100 మీటర్ల ఎత్తు వరకు, మైదానాలలో 1.6 కి.మీ. పరిధిలో రక్షిత నీటి సరఫరా వనరు.
- ప్రతి 250 మందికి ఒక చేతిపంపు/స్టాండ్ పోస్ట్.

**అంగన్‌వాడీలు: సిడిఎస్ కింద కోరిన వెంటనే అందుబాటులో వుండాలి.**

అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించాలి. పంచాయతీలు, గ్రామ మండలాలు ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తను నియమించి పంచాయతీకి బాధ్యురాలిగా ఉండేట్లు చూడాలి.

**ప్రాథమిక విద్య: ప్రాథమిక విద్య మౌలిక అవసరాలు**

- ప్రతి పాఠశాలలో శిక్షణ పొందిన అర్హతలు గల టీచర్లను నియమించాలి.
- స్థానిక నిర్దిష్ట అవసరాలకు గానూ ప్రతి 10 మాధ్యమిక పాఠశాలలకు ఒక సాంకేతిక/ వృత్తి శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పాలి.
- నవోదయ పాఠశాలల తరహాలో ఈ జిల్లాలో బాల, బాలికలకు చెరో ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలి. నిదానంగా నేర్చుకునేవారు, పాఠశాలకు రానివారి కోసం బ్రిడ్జి స్కూలు సౌకర్యాలు కూడా కల్పించాలి.
- ప్రమాణాలకు ధీటుగా ఆశ్రమ పాఠశాలల స్థాయి పెంపు:
- ఈ జిల్లాలోని ప్రతి సమితిలో 'ఏకలవ్య' పాఠశాలల ఏర్పాటు.

ఆ విధంగా ఈ క్రింది పాఠశాలల స్వరూపం ఏర్పడుతుంది. పల్లె జనావాసాలలో ఆశ్రమ/వృత్తి శిక్షణా పాఠశాలలు, సమితిలో ఏకలవ్య పాఠశాలలు, జిల్లాలో నవోదయ పాఠశాలలు.

**పట్టణాభివృద్ధి**

పట్టణ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అమలుపై పేర్కొన్న మార్గదర్శకాలు వివిధ సౌకర్యాలు, సేవలకోసం పాటించవలసిన నియమనిబంధనలు, ప్రమాణాలు పట్టణ ప్రాంతాలకు ఉపయోగకరంగా వుంటాయి. కనీస మున్సిపల్ సేవలపై జాతీయ స్థాయిలో నిర్దేశించిన ప్రమాణాలను ప్రణాళికా ప్రక్రియ సందర్భంగా పాటించాలి.

తీవ్రవాద బాధిత ప్రాంతాలలో పరిపాలనకు బహుముఖ వ్యూహాన్ని అనుసరించాలి. భద్రత, అభివృద్ధి, సమర్థ పాలనా యంత్రాంగం, జవాబుదారీతనం, రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా చేయడంవల్ల ప్రజలు దూరంకాకుండా, నివారించవచ్చు. ఈ విషయాలపై దృష్టిపెట్టాలి. జీవనోపాధులకు, జీవనానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలి. హుందాగా, గౌరవంగా బ్రతకడానికి ప్రజలకు గల హక్కును గుర్తించాలి. జిల్లా ప్రణాళిక రూపకల్పనలో నిపుణుల కమిటీ సిఫార్సులను పాటించాలి.

వీటితోపాటు తీవ్రవాద బాధిత ప్రాంతాలలో ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళికల తయారీలో దార్శనికత, అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కొండ ప్రాంతాలు, దేశ సరిహద్దు ప్రాంతాలకు కూడా ఈ సిఫార్సులే వర్తిస్తాయని వేరే చెప్పక్కర్లేదు.



SthanikaBW_March15.indd 6 31/03/15 1:33 PM

ఈశాన్య రాష్ట్రాలలో, మధ్య భారతంలో తీవ్రవాద ఉద్యమ బాధిత ప్రాంతాలు తక్కువ జనసాంద్రత, ఆదివాసీలు అధిక సంఖ్యలో కేంద్రీకృతమై ఉండటం, కొండలు, లోయలతో చొరరాని దుర్గమ భౌగోళిక స్వరూపం కలిగి వున్నాయి. జాతీయ నియమాల ప్రకారం ఇతర చోట్లవలే ఈ కొండ ప్రాంతాలలో ప్రాథమిక సదుపాయాలు, సేవలందించడంలో వైఫల్యంవల్ల అక్కడ పరిపాలన అతి తక్కువ స్థాయిలో వుండటానికి ప్రధాన కారణాలలో ఒకటి.

సామాజిక పరిస్థితులు అధ్వానంగా వున్న రాష్ట్రాలలోని జిల్లాలలో ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి. కుగ్రామాలను అభివృద్ధి ప్రణాళికల నుండి మినహాయిస్తున్నారు. అలాంటిచోట్ల నక్సల్స్ ఉద్యమం తీవ్రంగా వుంది. అందువల్ల ఈ అసమానతల నిర్మూలనకు ప్రామాణిక ప్రాథమిక సౌకర్యాలను అన్ని ప్రాంతాలలో అమలు చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. విజనింగ్ కసరత్తులో వీటికి ప్రాధాన్యం ఇచ్చి, లోటుపాట్లు లేకుండా చూసేందుకు తగిన నిధులు కేటాయించాలి.

ఈ క్రింద పేర్కొన్న అంశాలకు, తీవ్రవాద ప్రాబల్యానికి అత్యంత సహ సంబంధమున్నట్లు నివేదికలో గుర్తించారు.

- ఎస్.సి., ఎస్.టి. జనాభా అధికంగా వుండటం.
- తక్కువ అక్షరాస్యత స్థాయిలు
- శిశు మరణాలు అధికంగా వుండటం.
- పట్టణీకరణ తక్కువ స్థాయిలో ఉండటం.
- అడవుల విస్తీర్ణం అధికంగా ఉండటం.
- వ్యవసాయ కూలీల సంఖ్య అధికంగా ఉండటం.
- ఆహార ధాన్యాల తలసరి ఉత్పత్తి తక్కువగా ఉండటం.
- 100 చ.కిమి.కు తక్కువ పొడవు గల రోడ్లు.
- బ్యాంకు ఖాతాలు లేని గ్రామీణ కుటుంబాల సంఖ్య అధికశాతం ఉండటం.
- నిర్దిష్ట ఆస్తులు లేని పల్లె కుటుంబాలు ఎక్కువ శాతం ఉండటం.

## ఆహారం, ఆదాయ భద్రత

ఎలాంటి వనరులు లేకుండా, కేవలం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి. పనులు లేని కాలంలో అలాంటి కుటుంబాలవారు తిండి గింజల కొనుగోలు కోసం వడ్డీ వ్యాపారాలను ఆశ్రయిస్తారు. గిరిజన ప్రాంతాలలో అత్యధిక ప్రజలు అడవులలో దొరికేవాటిని అమ్ముకుని ఏదో కొంత ఆదాయం సంపాదిస్తున్నారు.

గిరిజనులలో హస్త కళానైపుణ్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి నప్పటికీ, తగిన మార్కెట్లు లేక తాము తయారుచేసిన వస్తువులను, అటవీ ఉత్పత్తులను కూడా విధిలేక మధ్య దళారులకు అతి తక్కువ ధరలకు అమ్ముకోవలసి వస్తోంది. దళారీలు అవే వస్తువులను బాగా నిర్వహిస్తున్న మార్కెట్లలో ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారు. అందువల్ల ఈ క్రింది చర్యలు తీసుకోవాలి.

- **జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని కల్పన:** ఉపాధి హామీ పథకం కింద కల్పిస్తున్న పనుల ద్వారా అత్యధికంగా ఎస్.సి., ఎస్.టి.లు ప్రయోజనం పొందగల్గుతున్నారు. జనాభాలో ఎస్.సి.లు 14 శాతమే అయినా 27 శాతం కుటుంబాలుగా ఏర్పడి 2006-07లో ఉపాధి పొందారు. మరో మాటలో చెప్పాలంటే ఎస్.సి.ల కంటే ఉపాధి హామీ పథకం ఎస్.టి.లకు ఎంతో ముఖ్యమైంది. అందువల్ల వనరులు తక్కువ. వలసలు, పౌష్టికాహార కొరత ఉన్న ప్రాంతాలలో ఉపాధిహామీ పథకాన్ని ప్రాధాన్యతా ప్రాతిపదికపై అమలుచేసి పనులు కల్పించాలి.
- అడవులలో నివసిస్తున్న ప్రజల జీవితావసరాలను ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా తీర్చాలి.
- అటవీ ఉత్పత్తులకు రక్షిత మార్కెట్ ఏర్పాటు చేయాలి. సాంప్రదాయక 'హెచ్ఎటిటిఎస్' ను నవీకరించి, ఆధునిక గోదాము సౌకర్యాలు కల్పించి పంట కోత తర్వాత నష్టాలను నివారించాలి.
- గిరిజన ప్రాంతాలలోని వృత్తి పనివారలు తయారుచేసే హస్తకళా వస్తువులకు మార్కెట్ కల్పించే నిమిత్తం సాంప్రదాయక 'హెచ్ఎటిటిఎస్' ని అభివృద్ధి చేయాలి. ఎస్ఏఆర్ఏఎస్ లో భారత్ గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య టిఆర్ఎఫ్ఈడి తో అనుసంధానించాలి.

## వ్యవసాయం

వర్షాధార, మెట్ట సేద్యపు ప్రాంతాలలో భూసార పరిరక్షణ, నీరు, ప్రకృతి వనరుల అభివృద్ధికై ప్రజా భాగస్వామ్యంతో వాటర్‌షెడ్ పథకాలను విరివిగా ప్రారంభించాలి. దీనితోపాటు మెట్ట ప్రాంతాలలో జాతీయ వాటర్‌షెడ్ పథకాలు విరివిగా ప్రారంభించాలి.

దీనితోపాటు మెట్ట ప్రాంతాలలో జాతీయ వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ జారీచేసిన ఉమ్మడి మార్గదర్శకాలకు అనుగుణంగా పంటలు వేయడంలో తగు మార్పులు తేవాలి. వాటర్‌షెడ్ అభివృద్ధి కోసం జారీ చేసిన ఉమ్మడి మార్గదర్శకాలు భూమి - నీటికి సంబంధించిన కార్యకలపాల కేంద్రీకరణకు, సామర్థ్య అభివృద్ధికి, ప్రజా భాగస్వామ్య సంస్థాగత నిర్మాణానికి పునాది కాగలవు.

## ఆశ్రయం (లేక) ఇళ్లు

పల్లెల్లో ఇలాంటి ఇళ్లూ లేని నిరుపేద కుటుంబాలు లక్షలాదిగా వున్నాయి. అలాంటి వారికి ఇందిరా ఆవాస్ యోజన, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన గృహ నిర్మాణ పథకాల ద్వారా ఇళ్ళు కేటాయించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడమేగాక, ఇంటి నిర్మాణానికి కొంత స్థలం కూడా ఇస్తే పెరటి తోటలు పెంపకానికి వీలవుతుంది. తద్వారా పెరటిలో కూరగాయలు, ఆకుకూరలు పండించడం ద్వారా తిండికి పోషకాలు చేర్చి ఆహారం విలువను పెంచడానికి వీలువుతుంది.

*- సి.డి.పి.ఎ*



SthanikaBW_March15.indd 7 31/03/15 1:33 PM

# గాంధీజీ – పారిశుధ్యం

**గాంధీజీ పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యాన్ని ఇచ్చారు. ఇటీవలి కాలంలో అనగా, ఆయన ప్రబోధించి వెళ్ళిపోయిన 68 సంవత్సరాల తర్వాత మనలో కొంత చైతన్యం కలిగింది. ప్రభుత్వాలే కాదు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు కూడా మరుగుదొడ్లను నిర్మించడానికి ముందుకు వస్తున్నాయి. దీనిలో భాగంగానే గుజరాత్ విద్యాపీఠ్ వారు కూడా తమ సొంత బాధ్యతగా 1300లకు పైగా మరుగుదొడ్లను గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌కు సమీపంలోని 'సద్ర' పరిసర గ్రామాలలో నిర్మించడానికి ముందుకు వచ్చారు.**

గాంధీజీ తన తరంలోనే ప్రజలలో పారిశుధ్యం పట్ల కనీస అవగాహన లేకపోవడం గురించి, వారి వారి నివాసాలు, పరిసరాలు పరిశుభ్రంగా పెట్టుకోకపోవడం గురించి బాధపడేవారు. అసలు దక్షిణ ఆఫ్రికాలో ఆయన ఉద్యమం ఈ పారిశుధ్యం నుండే మొదలైందీ అంటే సత్యదూరం కాదు. ఆ దేశాన్ని ఆనాడు పాలిస్తున్న తెల్లదొరలు భారతీయులను వివక్షతతో చూడడానికి ప్రధాన కారణం వారికి శుభ్రత తక్కువనే .

ఈ వివక్షతను గాంధీజీ సహించలేకపోయారు. ఆయనకు పారి శుధ్యం అంటే అత్యంత ప్రధానం మరి! ఆయన మొదటిసారిగా ఒక ఉద్యమాన్ని దీనికోసం ప్రారంభించారు. అటు తెల్లవారితో పోరాడుతూనే, మన సోదర భారతీయులలో పారిశుధ్యం పట్ల అవగాహన పెంచి వారికి అనారోగ్యాలను దూరం చేయాలని సంకల్పించారు. చివరకు తాను మరణించే ముందు రోజు వరకు ఆయన తన ప్రసంగాలలో పారి శుధ్యాన్ని గూర్చి నొక్కి చెపుతూనే ఉన్నారు. అంతేకాదు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీని రద్దు చేసి దాని స్థానంలో ప్రజలకు నాణ్యమైన జీవితం పట్ల అవగాహన పెంచడానికి 'లోక్ సేవసంఘం' అనే ఒక స్వచ్ఛంధ సేవ సంస్థను ప్రారంభించాలని ఆశించారు.

దక్షిణ ఆఫ్రికాలో తన పోరాట పర్యంతము ఆయన అక్కడి అధికారులతో ఆరోగ్యకరమైన పరిస్థితులను ప్రజలకు అందించాలనీ, అతి చిన్న ప్రదేశాలలో ఎక్కువమంది ప్రజలు/కార్మికులు కిక్కిరిసి నివసించడం వల్ల రోగాలు వస్తున్నాయని వాదించేవారు. ఒకసారి లార్డ్ రిప్పన్‌కు రాసిన లేఖలో 'కొంతమంది స్వార్ధపరుల ప్రభావంతో ప్రభుత్వం ట్రాన్స్ వాల్‌లో స్థానికులు కాని వారందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలనే 1881 వ సంవత్సరపు ఒడంబడిక లోని 14వ నిబంధనను అతిక్రమిస్తూ, ప్రభుత్వం భారతీయులకు కనీస వసతులను, సౌకర్యాలనూ కూడా విస్మరిస్తున్నది. ఇది చాలా దురదృష్టకరం' అని రాశారు.

భారతీయ వ్యాపారులు బ్రిటీష్ వారికి పోటీ వస్తున్నందునే వారికి ఈ నెపంతో వ్యాపార అనుమతులు ఇవ్వడంలేదని ఆరోపించారు. భారతీయులు అపరిశుభ్రంగా ఉంటున్నారనే అపప్రధనే ఖండించారు. అయితే తన అంతరాంతరాలలో ఆయనకు మనవారి పారిశుధ్య అలవాట్లు ఉండవలసిన స్థాయిలో లేవనే విషయం తెలుసు. కనుకనే 1914 వరకు అంటే తాను దక్షిణ ఆఫ్రికాకు వెళ్ళిన మొదటి 20 సంవత్సరాలు పూర్తిగా పారిశుధ్య అలవాట్లు, అవగాహన పైననే తన దృష్టి కేంద్రీకరించారు.

ఒకసారి ఆ ప్రాంతంలో నల్లప్లేగు వ్యాధి ప్రబలితే, గాంధీజీ తన ప్రాణాలను సైతం లెక్కించక, తనవారితో కలిసి జోహాన్నెస్ బర్గ్ బంగారు గనుల ప్రాంతంలో రోగులకు సేవలందించారు. దీనిని గుర్తించిన అనాటి ప్రభుత్వం ఆయనను విశేషంగా ప్రశంసించింది. ఆయన తన ఆత్మకథలో అక్కడి వివక్షపూరిత చట్టాలను ప్రస్తావిస్తూ, అలాంటి చట్టాలు అన్యాయమే అయినప్పటికీ, మనం మన అలవాట్లతో అలాంటి వాటికి అవకాశం ఇవ్వరాదు అని రాసుకున్నారు. అయితే ఆయన మనకు ఈ బోధ చేసిన 100 సంవత్సరాల తర్వాత కూడా మనం ఇంకా సంస్కరించబడవలసిన స్థాయిలోనే ఉన్నాము.

అందుకే చికున్‌గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి అనేక వ్యాధుల బారిన పడుతున్నాం. అపరిశుభ్రమైన పరిసరాలు, అలవాట్లే ఈ దుస్థితికి





SthanikaBW_March15.indd 8 31/03/15 1:33 PM

కారణం. ఒకసారి అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ వ్యాధికి గురై డాక్టర్లు, నర్సులే మరణించడానికి దారితీసిన పరిస్థితిని మెరుగుపర్చడానికి వారి నివేదికను తగిన సిఫారసులతో ప్రభుత్వానికి సమర్పించి ఇప్పటికీ రెండు సంవత్సరాలు పూర్తయినా ఏమీ చర్యలు చేపట్టలేదు.

## మనదేశంలో పారిశుధ్యం కోసం గాంధీజీ కృషి

మన దేశంలో ఆయన మొదటిసారి పారిశుధ్యం గూర్చి చెన్నైలో జరిగిన స్వదేశీ మిషనరీ సమావేశంలో 14, ఫిబ్రవరి 1916న ప్రస్తావించారు. 'అన్ని ప్రాంతీయ భాషలు/యాసలలో తగిన సమాచారాన్ని అందిస్తే మన ప్రజలు తప్పక ఆరోగ్యం, పారిశుధ్యంపై అవగాహనను పెంచుకుని తమ జీవితాలను మెరుగుపర్చుకుంటారు' అని అన్నారు. (శరీరం, మనస్సు పరిశుద్ధంగా ఉండటం విద్యార్జనకు కావలసిన మొదటి ఆవశ్యకం. ప్రార్థన అంత:శుద్ధి చేస్తే, బడ్జెట్ నీళ్ళు, చీపురు బాహ్యశుద్ధి చేస్తాయి. అందుకే నేను నా రోజును ప్రార్థనతో మొదలుపెడతాను. ఇది హిందూ ప్రార్థన కావచ్చు, లేదా ముస్లిం, క్రిస్టియన్ ఏదైనా - శుద్ధి చేయడం ముఖ్యం- గాంధీజీ) పాఠశాల స్థాయిలో పారిశుధ్య ప్రాధాన్యతను పిల్లలకు పాఠాలలో చేర్చడానికి ఆయన సుముఖత వ్యక్తం చేయడమే కాదు, నొక్కి చెప్పారు కూడా !

అంతర-బాహ్య శుద్ధి ఉన్ననాడు, అదే దైవాన్ని చేరడానికి మొదటి అడుగు. 20 మార్చి, 1916న గురుకుల్ కంగ్రి వార్షికోత్సవంలో మాట్లాడుతూ ఆయన, 'ఆరోగ్యం, పారిశుధ్యాలను గూర్చిన చట్టాలను నిబంధనలతో ఈ అవగాహనతో పిల్లలను పెంచడాన్ని గూర్చి తగిన పాఠ్య ప్రణాళికలను చేర్చాలి' అన్నారు.

బీహార్లోని చంపారణ్‌లో జరుగుతున్న నీలిమందు రైతుల ఆందోళనపై విచారణ సంఘ సభ్యునిగా ఆయన తన రహస్య నివేదికలో అక్కడి పారిశుధ్యాన్ని గూర్చి కూడా ప్రస్తావించారు. గాంధీజీ 1920లో గుజరాత్ విద్యాపీఠాన్ని ప్రారంభించారు. అక్కడి జీవితం ఆశ్రమ జీవితాన్ని పోలి ఉండటంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఇతర కార్యకర్తలకు కూడా పరిసరాల పారిశుధ్యం అనేది రోజువారీ దినచర్యలో ఒక అవిచ్ఛిన్న భాగం అయింది. తాను నివశిస్తున్న ఇల్లు, వీధులు, పని ప్రదేశాలు, మరుగుదొడ్లు మొత్తం ప్రాంగణాన్ని శుభ్రం చేయడం రోజువారీ దినచర్య అయింది.

ఈ అలవాటు ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రైళ్లలో మూడవ తరగతి బోగీలో ఆయన దేశం మొత్తం చుట్టబెట్టారు. తన ఈ ప్రయాణాలలో మూడవ తరగతి బోగీలలోని అపరిశుధ్యానికి అమితంగా చింతించారు. వార్తాపత్రికలలో తన లేఖల ద్వారా ఈ అంశంపైకి ప్రభుత్వ దృష్టిని తేగలిగారు. ఒకసారి 25 సెప్టెంబర్ 1917 న తన లేఖలో 'అసలు ఇలాంటి అపరిశుధ్య దుస్థితిలో మొత్తం రవాణాను ఆపివేయాలి. ప్రయాణీకులను అనుమతించకూడదు. ఇది ప్రజల ఆరోగ్య, నైతిక జీవితాలపై ప్రభావం చూపుతుంది' అని రాశారు

అదే విధంగా మరోసారి ప్రార్థనాలయాల్లోని అపరిశుభ్రతను నిరసిస్తూ 3 నవంబర్, 1917న గుజరాత్ రాజకీయ సమావేశంలో మాట్లాడుతూ, 'మనకు అతి సమీపంలోనే దాకోర్ పుణ్యక్షేత్రం ఉంది. నేను ఒక వైష్ణవ భక్తుణ్ణి అయి వుండి కూడా, అక్కడి అపరిశుభ్రతను చూస్తే, దర్శనానికి వెళ్లిన వాళ్ళకు రోగాలు చుట్టుకుంటాయని భయపడుతున్నాని చెప్పడానికి సందేహించను అన్నారు.

అదే విధంగా మరో పుణ్యక్షేత్రం గయలో నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులను గూర్చి తన యంగ్ ఇండియా 03-02-1927వ సంచికలో తూర్పారబట్టారు. దురదృష్టవశాత్తూ మన రైల్వే విభాగ సేవలలో అపరిశుద్ధ్య దుస్థితి నేటికీ ఇలానే ఉన్నది. రైల్వే వారు రోజువారీ భత్యంపై పనివాళ్లను పెట్టి మరీ భోగీలను, మరుగుదొడ్లను శుభ్రం చేయిస్తుంటే, మన సోదర భారతీయులు మాత్రం శాయశక్తులా వాటిని పాడు చేయడానికే ప్రయత్నిస్తున్నారు. ఒకరిననేదేముంది, ఈనాడు చదువుకున్నవారు సైతం వారి పిల్లల మరుగుదొడ్డి బేసిన్ బయట మల విసర్జన చేస్తుంటే ఏమీ అనడం లేదు. ఉమ్ములు, చెత్త వేయడం గురించి చెప్పనవసరమే లేదు. సామాజిక స్పృహ ఉన్నవారు ఎవరైనా ఈ పరిస్థితిని చూస్తే గాంధీజీ దాకోర్ దేవాలయం గురించి అన్న మాటలనే అంటారు.

## ప్రజా జీవితంలో పారిశుధ్యం గురించి గాంధీజీ

డిసెంబర్ 29, 1919న సి.ఎఫ్. ఆండ్ర్యూస్‌ను ప్రస్తావిస్తూ గాంధీజీ భారతీయులు కేవలంవారి అపరిశుభ్రమైన అలవాట్ల వల్ల ఆదర్శవంతులు కాలేకపోతున్నారు అని అన్నారు. ప్రతి సమావేశంలోనూ ఆయన తన ప్రసంగంలో పారిశుధ్యానికి ఉన్న ప్రాధాన్యతను గూర్చి చెప్పేవారు. గ్రామాలు, పట్టణాలలోని స్థానిక ప్రభుత్వాలకు పారిశుధ్య నిర్వహణ అతి ప్రధాన విధి అని నమ్మేవారు. కార్యకర్తలనందరినీ కౌన్సిలర్లుగా ఎన్నిక అయిన తార్వత పారిశుధ్య కార్యకర్తలుగా మారమని పిలుపునిచ్చారు. అపారిశధ్యం, పేదరికం, సోమరిగా ఉండటం అనేవి మానవుల పాలిట మూడు దుష్టశక్తులు, వాటితో మనం అనునిత్యం పోరాడాలి అనేవారు. అపరిశుభ్రమైన పరిస్థితులు నన్ను నా సంపూర్ణ భారత యాత్ర పొడుగునా కలిచివేశాయి. దీనిపై ప్రత్యేకంగా పోరాడాలన్న నా నిశ్చయాన్ని మరింత సుదృఢం చేశాయి అని తన యంగ్ ఇండియా 19.11.1925వ సంచికలో రాసుకున్నారు.

## కార్మికులకు పారిశుధ్య విద్య - విద్యలో పారిశుధ్యంపై పాఠాలు

అనేకమంది ప్రజలు తాము కూడా ఆశ్రమంలో చేరుతామని గాంధీజీకి లేఖలు రాస్తుండేవారు. ఆయన వారందరికీ ముందుగా పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొంటేనే ప్రవేశం కల్పిస్తాననే వారు. పారిశుధ్య శాస్త్రంపై మనం పశ్చిమ దేశాల వారి నుండి ఎంతో నేర్చుకోవాలని ఆయన అంటుండేవారు. బాహ్య శుభ్రత ఎంత అవసరమో, అంత:కరణ శుభ్రత కూడా అంతే ముఖ్యం. మన పక్కింటి వాడు చిత్తశుద్ధితో లేకపోతే అది మనకు ఎన్నో సమస్యలను తెచ్చిపెడుతుంది. ప్రాదేశిక కాంగ్రెస్ కమిటీ నియమావళిని రూపొందిస్తూ ఆయన పంచాయతీల విధులలో ఈ విధంగా నిర్దేశించారు.

'ప్రతి పంచాయతీ తన పరిధిలోగల ప్రతి పిల్లవాని విద్యాభ్యాసానికీ (ఆడ, మగ తేడా లేకుండా) ప్రతి ఇంట్లోనూ రాట్నాన్ని ఏర్పాటు చేయడానికీ, ప్రజారోగ్య పారిశుధ్యాల సక్రమ నిర్వహణకూ కృతనిశ్చమై ఉండాలి'.


SthanikaBW_March15.indd 9 31/03/15 1:33 PM

## గాంధీజీ, పారిశుధ్యం, పారిశుధ్య పనివారు

అంటరానితనాన్ని గాంధీజీ అసహ్యించుకునేవారు. తన చిన్నతనంలో తన తల్లి అంటే ఎంతో ప్రేమాభిమానాలతో ఉండేవారు. కానీ ఆమె తన ఇంటికి వచ్చే పారిశుధ్య పనివాళ్లను గాంధీజీ తాకితే ఒప్పుకునేదికాదు. కానీ గాంధీజీ దీనికి అంగీకరించేవారు కాదు. పారిశుధ్యం, ఆరోగ్యం అనేవి ప్రతి ఒక్కరికీ సంబంధించినవి అని ఆయన బలంగా నమ్మేవారు. అలా సాటి మనిషి విసర్జించిన మలమూత్రాలను ఎత్తివేసే పనే ఉపాధిగా ఉండటాన్ని ఆయన ఒప్పుకోలేదు. ఈ వృత్తిని సంపూర్ణంగా నిర్మూలించాలని కోరుకునేవారు. తాము చేసే అతి నీచమైన వృత్తి వల్ల గ్రామానికి దూరంగా అపరిశుభ్రమైన పరిసరాల్లో వారు జీవించడాన్ని కూడా ఆయన ఒప్పుకోలేదు. ఈ పని చేయడం ఒక కులంలో పుట్టినవారి ధర్మం అనే వాదనని ఆయన ఖండించేవారు.

కేవలం పేదరికం, అవిద్య వారిని ఈ స్థితిలో వుంచాయని నమ్మి ఆయన కరుణతో వారి మధ్యకు వెళ్ళి వారి జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేశారు. తన కార్యకర్తలను సైతం ఈ పనికి పురికొల్పారు. 'హరిజన వర్గాలలో బంగీ కులం వారిని సమాజంలో చిట్టచివరి వర్గంగా పరిగణిస్తారు, కానీ నా దృష్టిలో పిల్లలకు అమ్మ ఎంత ముఖ్యమో, సమాజానికి వీరూ అంత ముఖ్యమని నమ్ముతాను' అనేవారు.

## పారిశుధ్యం - నేటి స్థితి

ఆయన ఎంత కృషి చేసినప్పటికీ, గాంధీజీ గతించిన 75 సంవత్సరాల తర్వాత కూడా ఈ వృత్తి ఇంకా ఉన్నది. ప్రభుత్వం ఈ వృత్తిని నిషేధిస్తూ 1993లో చట్టాన్ని చేసినప్పటికీ, ఒక్కరిని కూడా శిక్షించలేదు. కనుకనే 2013లో మరో నూతన చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టం అమలుకు దేశంలోని రాష్ట్రాలు ఇంకా తమ వంతు నియమావళిని రూపొందించలేదు. సహస్రాబ్ది లక్ష్యాలను మనం ఒక్కొక్కటిగా సాధించుకుంటే వస్తున్నాం. అయినా పారిశుధ్యం విషయంలో పరిస్థితి ఇంకా విచారకరంగానే ఉంది.

ఒక అంతర్జాతీయ సంస్థ అంచనాల ప్రకారం 1970లో మనదేశంలో కేవలం 19 శాతం ప్రజలకు మాత్రమే శుభ్రమై తాగునీరు అందుబాటులో ఉండేది. వీరిలోనూ 85 శాతం పట్టణ ప్రజలు, కేవలం 15 శాతం మంది మాత్రమే గ్రామీణులు. 2008వ సంవత్సరం నాటికి 30 శాతం మందికి శుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. యూనిసెఫ్ అంచనాల ప్రకారం, 2012 నాటికి కూడా మన దేశ ప్రజలలో సగానికి పైగా, అంటే 626 మిలియన్ల మంది బహిరంగ మలవిసర్జన చేస్తూనే ఉన్నారు. పారిశుధ్యం అంటే కేవలం మరుగుదొడ్లు నిర్మించుకోవడం మాత్రమే కాదు.

2012 నాటికి దేశ ప్రజలందరికీ సంపూర్ణ పారిశుధ్య సేవలను అందించడం మన లక్ష్యంగా ఉండేది. కానీ అది నెరవేరలేదు. భారత గ్రామీణ జనాభాలో 1981 నాటికి కేవలం ఒక్క శాతం మందికి మాత్రమే సంపూర్ణ పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేవి. 1991 నాటికి ఇది 11 శాతానికి పెరిగింది. 2011 నాటికి 22 శాతానికి చేరింది. అంటే సగానికి అన్నమాట. సంపూర్ణ పారిశుధ్య పథకంలో ఇళ్ళలో మరుగుదొడ్లు నిర్మించడం, గ్రామీణ పాఠశాలలు కూడా కలిపి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ఇంకా అందని ఫలాలుగానే ఉన్నాయి.

ఆరోగ్య, పారిశుధ్య రంగాలలో విప్లవాత్మక మార్పులకు మన సాంస్కృతిక వారసత్వం అడ్డు వస్తున్నది. వీటిలో రెండు ప్రధానమైనవి. పరిశుభ్రంగా ఉండటం కంటే, పవిత్రంగా ఉండటం ప్రధానమనే భావన, దీనివల్లనే ప్రార్థనాలయాల చుట్టుపక్కల పారిశుధ్యం దయనీయ స్థితిలో ఉంటున్నది. ఎక్కడపడితే అక్కడ ఉమ్ములు వేయడం, చెత్త, చెదారం పారవేయడం, బహిరంగ మలవిసర్జన, కాలుష్యాన్ని పెంచే అలవాట్లు, నీటిని అధికంగా కలుషితం చేసే అలవాట్లు సమాజంలో బలంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలోనూ, చిన్న చిన్న పట్టణ ప్రాంతాలలోనూ కులాల తేడాలు ఇంకా ఉన్నాయి. నగర జీవితంలోనూ ఇది అంతర్లీనంగా ఉన్నది. ఉమ్మడిగా ప్రజలు అలవాట్లను సమర్థించడం వల్ల ఈ లక్ష్య సాధనలో మనం ఇంకా వెనుకబడే ఉన్నాము.

బాక్టీరియా, వైరస్‌ల వంటి సూక్ష్మ జీవుల ఉనికిపట్ల అవగాహన రెండవది. జనాభాలో అధికశాతం, ప్రాథమిక ఆరోగ్య విషయాలను సైన్స్ పాఠ్యాంశంలో చదువుకున్న వారు కూడా ఈ సూక్ష్మ క్రిములు కలిగించే హాని పట్ల నిర్లక్ష్యంగానే ఉంటున్నారు. ముఖ్యంగా పట్టణ చదువుకున్న వర్గం వారు తాగునీటిని వాడుతున్న తీరు అత్యంత గర్హనీయం. పంపులకు బిగించే నీటి శుద్ధి పరికరాలు వాడకంలోకి వచ్చేంత వరకూ, మట్టి కుండలను, వాటిలో చేతులు ముంచకుండా నీరు తీసుకునే విధానాలను నిర్లక్ష్యం చేశారు.

పారిశుధ్యం విషయంలోనైతే పరిస్థితి మరింత బాధాకరంగా ఉన్నది. గాంధీ బోధనలను మనం పెడచెవిన పెట్టాము. మన సమాజాన్ని గురించి బాగా తెలిసిన వాడు కనుక ఆయన పారిశుధ్యాన్ని ఒక జీవన విధానంగా చేయడానికి ప్రయత్నించారు. పారిశుధ్య కార్మికులకు సమాజంలో ఒక గౌరవనీయమైన స్థానాన్ని ఇవ్వడానికి కృషి చేశారు. ఈ ఉద్యమాన్ని మనం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పథకాలుగా మలు చేసుకుంటున్నాము. ఈ పథకాలు చివరికి లక్ష్యాలుగానూ, అంకెలుగానే మిగిలియి. తంత్రాన్ని ఆదరించి, తత్వాన్ని మరిచాము. అంటే, భౌతిక అభివృద్ధి, నిర్మాణాలకు ప్రాధాన్యమిచ్చాము కానీ, స్వభావాన్ని ఆదర్శంగా మలచుకోవడాన్ని నిర్లక్ష్యం చేశాము. పారిశుధ్యానికి పరికరాలు కావాల్సిందే, కానీ, దానికన్న ముందు మనకు ఈ విషయంలో తగిన అవగాహన, పట్టుదల ఉండాలి. ఇవి కేవలం అక్షరాస్యత వల్లనే వస్తాయి. మనలో చాలామందికి ముఖ్యంగా కావలసిందేమిటంటే, 'మరుగుదొడ్ల శిక్షణ', 'ఆరోగ్య -పారిశుధ్యాలపై జ్ఞానము'. గాంధీజీ ప్రభవించుగాక.

మన దేశంలో బహిరంగ మల విసర్జనను సంపూర్ణంగా నిరోధించిన రాష్ట్రం సిక్కిం.

నేడు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు ప్రవేశపెట్టిన 'స్వచ్ఛభారత్' ఉద్యమం ద్వారానైనా గాంధీజీ కలలు కన్న పరిశుభ్రత భారతదేశాన్ని సాధిస్తామని ఆశిద్దాం.

*- సుదర్శన్ అయ్యంగార్, వైస్ ఛాన్సలర్,*
*గుజరాత్ విద్యాపీఠ్, అహ్మదాబాద్*



SthanikaBW_March15.indd 10 31/03/15 1:33 PM

# సూక్తులు - ఛలోక్తులు

* ఎదగడమే జీవన రహస్యం
  విత్తనమే అందుకు నిదర్శనం.
* మానవత్వం లేని మేధస్సు కంటే
  మేధస్సులేని మానవత్వం ఎంతో మేలు.
* వర్ష ఋతువు రాకతో
  'మల్లె' మందగిస్తే -
  'గులాబీ' గుభాళించింది.
* నీరు మెత్తనంటే
  కోసేసింది కొండల్ని
  తోసేసింది బండల్ని
  చంపేసింది భక్తుల్ని
* ఎవరైనా అందంగా ఎదగొచ్చు
  అందుకు సాక్ష్యంగా సీతాకోకచిలకను చూడొచ్చు
* అమ్మనాన్నల పంపకంలో
  అమ్మనే తీసుకుంటాం
  అలు పెరగని శరీరం కదా ఆమెది
  అందుకే కోరుకుంటాం.
* హర్షనీయం - విజ్ఞాన విప్లవం
  శోచనీయం - మానవత్వ మరణం.
* 'చెడు' ముసుగులో
  మంచి మూగబోతుంది
  'నోటు' మాయలో
  'ఓటు' గల్లంతైపోతూవుంది.
* ఎయిడ్స్ వ్యాధి భయంకరం
  ఆకలి బాధ అతి భయంకరం
  అవినీతి ఇంకా భయంకరం
  రంగులు మార్చే రాజకీయం మహాభయంకరం
* పైరుకు పురుగు మందులు
  పౌరులకు మత్తు మందులు.
* వున్న వానికి అరగని బాధ
  లేనివానికి ఆకలి బాధ
* కష్టించేవానికి నిద్రలేని బాధ
  సుఖవంతునికి నిద్రరాని బాధ

◆

# మహర్దశకు పది సూత్రాలు

1. చక్కనిదుస్తులు ధరిస్తే తేజస్సు
2. ప్రసన్నంగా వుంటే ఆరోగ్యం,ఆనందం
3. ఎప్పుడూ ఆనందంగా వుంటే లక్ష్మీప్రదం
4. పట్టుదలతో కృషిచేస్తే సంపూర్ణ విజయం
5. ఒకరికి సహాయపడితే తృప్తి
6. తృప్తి వుంటే నిత్యయవ్వనం
7. నవ్వుతూ వుంటే దివ్య సౌందర్యం
8. మధురంగా మాట్లాడితే మంగళకరం
9. మితంగా భుజిస్తే చక్కని రూపం
10. కష్టించి పనిచేస్తే బలము ఆత్మ నిబ్బరత

# నీకు నీవే సాటి

1. నిన్ను నీవు ప్రేమించు
2. నీ జీవిత భాగస్వామిని ప్రేమించు
3. నీవు చేసే పనిని ప్రేమించు
4. నీవు తినే తిండిని ప్రేమించు
5. నీచుట్టూ వున్న సమాజాన్ని ప్రేమించు
6. అప్పుడు నీకు నీవే సాటి.

**జి.జయపాల్ రెడ్డి,**
ఎ.ఎమ్.ఆర్-అపార్డ్



SthanikaBW_March15.indd 11 31/03/15 1:33 PM

# స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ విద్యాలయ

చిన్న తనం నుండే పిల్లల్లో స్వచ్ఛత/పరిశుభ్రత/పారిశుద్ధ్యం వంటి అంశాల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెద్దలతో పాటు పిల్లలు పారిశుద్ధ్య అలవాట్లను అలవరుచుకొని, వాటిని పాటించడం ద్వారా మాత్రమే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుంది.

అందుకే, పిల్లలకు పారిశుద్ధ్యం పట్ల అవగాహన కలిగించాలి, తద్వారా పిల్లలు పారిశుద్ధ్యపు అలవాట్లను అలవరుచుకుంటారు. విద్యాలయాలలో పారిశుద్ధ్య సౌకర్యాలు వినియోగించుకుంటారు, దాంతో ఆడ పిల్లలు ఋతుచక్ర సమయంలో కూడా తరగతులకు హాజరవుతారు, పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుంది. హాజరు శాతం పెరగడం, చదువులో ముందుండడం వలన పిల్లలు బడి మాని వేయడం తగ్గుతుంది. ఈ అలవాటు ప్రభావం తల్లిదండ్రులకు చేరుతుంది.

స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలలో పాఠశాల పారిశుద్ధ్యం ఒక ముఖ్యమైన అంశం. ఈ అంశంగా భారతదేశంలో ప్రభుత్వ పాఠశాలలో (మరుగుదొడ్ల సౌకర్యం లేని ఉన్న) మరుగుదొడ్ల సౌకర్యం కల్పించవల సిన అవసరంను గుర్తించి ఈ బాధ్యతను 'స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం' క్రింద భారతదేశంలో ఉన్న ప్రైవేటు కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు వస్తున్నాయి.

### స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ విద్యాలయ ఉద్యమం - ప్రధానాంశాలు

* వ్యక్తులు, సంస్థలు ఎవరు ఆసక్తి చూపిస్తారో వారికి అనుకూలమైన పాఠశాలలను మరుగుదొడ్ల నిర్మాణానికై కేటాయించడం
* ఏ వ్యక్తులు/ సంస్థలకు పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణాన్ని కేటాయించారో ఆ అంశాలపై మానవ వనరుల మంత్రిత్వ శాఖ వారు ఆయా రాష్ట్రాలకు తెలియ చేయడం
* మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకొచ్చిన వ్యక్తులు/ సంస్థలను నిర్మాణానికై డిజైన్, ప్రత్యేకతలు వివరించడం, తద్వారా పాఠశాలలో పారిశుధ్ధ్య సౌకర్యాలను ఏర్పాటు చేయడం.

*కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద కంపెనీలు ఏఏ అంశాలను స్వీకరించవచ్చు?*

* ఆకలి, నిరుపేదరికాలను పారద్రోలడం * విద్యాభివృద్ధి
* మహిళా సాధికారత * శిశు మరణాలను తగ్గించడం
* హెచ్.ఐ.వి., ఎయిడ్స్, మలేరియా, ఇతర వ్యాధులను అరికట్టడం
* పర్యావరణ సమతుల్యం * నైపుణ్యాల అభివృద్ధి
* సాంఘీకాభివృద్ధి * పిఎమ్. నేషనల్ రిలీఫ్ ఫండ్ మొదలగునవి
* మరుగుదొడ్ల నిర్మాణ వ్యయం ఎస్ఎస్ఆర్ రేట్లపై ఆధారడి వుంటుంది
* పాఠశాలలో మరుగుదోడ్ల నిర్మాణానికి సంబంధించిన పగ్రతి నివేదికలను విద్యాశాఖ మరియు మానవ వనరు శాఖలు ఆన్‌లైన్‌లో ఉంచడం
* నేరుగా నిర్మాణాన్ని చేపట్టడానికి ఆసక్తి చూపని వ్యక్తులు/ సంస్థలు తమ సహాయాన్ని 'స్వచ్ఛ భారత్ కోష్'కు అందించాలి.

### కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి

ఈ విషయంగా కార్పొరేట్ కంపెనీలు సాంఘిక, పర్యావరణ, నైతిక భాధ్యతలను దృష్టిలో ఉంచుకొని తమ సాంవత్సరిక పన్నును తీసివేయగా మిగిలిన లాభం నుండి విధిగా సియస్ఆర్ క్రింద ఖర్చు చేయాలి

**తెలంగాణా రాష్ట్రంలో ...**
**మరుగుదొడ్లు లేని పాఠశాలలు 20688**
**మంజూరైన మరుగుదొడ్లు 20,736, పని జరుగుచున్నవి 7,862, పూర్తయినవి 12,762, మొదలు కానివి 112**

రూ. 100 కోట్లు లోపు ఆదాయం వున్న సంస్థలు 3-5%; రూ. 100 - 500 కోట్లలోపు ఆదాయం వున్నా సంస్థలు 2-3%; రూ. 500 కోట్ల పైగా ఆదాయం వున్న సంస్థలు 1-2% కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటికై నిధులను వెచ్చించాలి.

పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో, ఓయన్‌జిసి 306, బిపిఎల్ 94, గేయిల్ 645, పిఎఫ్‌సి 8550, రిఇసి 867, ఎన్‌టిపిసి 1033 పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ బాధ్యతలను స్వీకరించాయి.

### స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ విద్యాలయ విజయవంతం కావాలంటే

ప్రతి పాఠశాలలో ప్రతి రోజూ/ ప్రతివారం/ ప్రతి మాసం క్రింది కార్యక్రమాలు పిల్లలతో తప్పనిసరిగా ఆచరింపచేయాలి.

* ప్రతి రోజూ అసెంబ్లీలో పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను వివరించాలి
* ప్రతి ఒక్కరూ మల మూత్రశాలలనే వాడాల్సిన అవసరాన్ని వివరించాలి.
* తరగతి గదులు/ లైబ్రరీ/ కంప్యూటర్ రూమ్/ ఆట మైదానంలను శుభ్రంగా ఉంచుకోవలసిన అవసరాన్ని తెలియచేయాలి.
* చెత్తా చెదారాన్ని ఖచ్చితంగా చెత్త బుట్టలోనే వేసేలా ప్రోత్సహించాలి
* త్రాగునీటిని వృధా చేయకూడదు. అలాగే కలుషితం చేయకూడదన్న విషయాలను అలవరచాలి.
* భోజనానికి ముందు, మల, మూత్రవిసర్జన తదుపరి చేతులను సబ్బుతో శుభ్రం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వాలి.
* వారానికొక్కసారి పారిశుధ్ధ్యపు అలవాట్లను పాటిస్తున్న విద్యార్థుల ను గుర్తించి, అభినందించాలి.
* తరగతికోక పిల్లల పారిశుధ్ధ్య క్లబ్‌లను ఎర్పాటు చేసి, వారికి బాధ్యతలను అప్గగించాలి
* వ్యవహారాలన్నింటినీ పర్యవేక్షించేందుకు వంతుల వారీగా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలి

*– పి. మాధురి, ఫ్యాకల్టీ, సి.డబ్ల్యు. యస్., ఆపార్డ్*



SthanikaBW_March15.indd 12 31/03/15 1:33 PM

**GOVERNMENT OF TELANGANA**
**ABSTRACT**

Panchayat Raj & Rural Development Department – Constitution of the First State Finance Commission for the State of Telangana –Notification – Issued.

---

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT(PTS.III)DEPARTMENT

**G.O.MS.No. 31.** **Dated.16-03-2015**
**Read:-**

G.O.Ms.No.9, PR&RD(Mandal)Department dated.12-09-2014.

**ORDER:**

The appended Notification will be published in the Extraordinary issue of the Telangana Gazette, dated. 16-03-2015.

2. The Commissioner, Printing, Stationary and Stores Purchase (Printing Wing) Department is requested to publish the following notification in the Extraordinary issue of Telangana Gazette and furnish 500 copies of the Notification to the Government, in Panchayat Raj and Rural Development (Pts.III) Department.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)**

**J. RAYMOND PETER**
**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

To
The Commissioner, Printing Stationery & Stores Purchase (Printing Wing) Department, Government Printing Press, Chanchalguda, Hyderabad.
The Commissioner, Panchayat Raj and Rural Employment, Telangana State, Hyderabad.
The Commissioner, Rural Development, Telangana State, Hyderabad.
The Engineer-in-chief, Panchayat Raj, Telangana State, Hyderabad.
All the District Collectors in the State.
All the Chief Executive Officers of Zilla Parishads in the State.
All the District Panchayat Officers in the State.
**Copy to**
The Accountant General, Telangana State, Hyderabad
The Director of Local Fund, Telangana State, Hyderabad
The Finance(EBS.VIII) Department.
The Pay and Accounts Officer, Telangana State, Hyderabad.
The Dy. Pay and Accounts Officer, Telangana Secretariat, Hyderabad.
The Secretary to Government of India, Ministry of Panchayat Raj, New Delhi.
The Special Chief Secretary to Governor, Raj Bhavan, Hyderabad.
The Additional Secretary to Chief Minister.
The P.S to M(PR&IT)
The P.S. to Chief Secretary to Government.
The P.S to Principal Secretary, Law Department.
The P.S to Principal Secretary, PR&RD Department.
The Law(A)Department.
All Departments in Telangana Secretariat.
All Heads of the Departments.
All Officers in Panchayat Raj & Rural Development.
All Sections in PR&RD Department.
SF/SC

**//FORWARDED::BY ORDER//**

**SECTION OFFICER**

**NOTIFICATION**

In exercise of the powers conferred under Article 243-I of the Constitution of India read with sub-section(1) of Section 235 of the Telangana Panchayat Raj Act, 1994, as adapted in Telangana State vide G.O.Ms.No.9, Panchayat Raj & Rural Development(Mandal) Department, Dated:12-09-2014, the Governor of Telangana hereby constitute the State Finance Commission for the State of Telangana.

**E.S.L. NARASIMHAN,**
**GOVERNOR OF TELANGANA**

**//FORWARDED::BY ORDER//**

**SECTION OFFICER**


SthanikaBW_March15.indd 13 31/03/15 1:33 PM

**ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళిక అమలుకు గాను విస్తృతంగా చేపట్టవలసిన సంస్కరణలను గురించి ప్రత్యేక బృందం (టాస్క్ ఫోర్స్) నివేదిక 1వ సంపుటం వివరిస్తుంది. స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు మొదలు జిల్లాస్థాయి అధికారులు, సాంకేతిక మద్దతు సంస్థలు, పర్యవేక్షకులు, సాంకేతిక నైపుణ్యాన్ని అందించే వారితో సహా జిల్లా ప్రణాళికా ప్రక్రియలో భాగస్వాములైన వారందరికీ ఇది ఉపయోగపడుతుంది.**

మనం ప్రస్తుతం స్థానిక ప్రభుత్వాలను మరింత పటిష్టం చేసే దిశలో పథకాల అమలులో సంస్కరణల వల్ల ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళిక వికేంద్రీకరణ ఊపందుకుంటున్న కీలక స్థితిలో ఉన్నాం. దీనికి తోడు ఎంతో కాలంగా మనం చెప్పుకుంటున్న ప్రజా భాగస్వామ్య ప్రణాళిక దార్శనికత (విజన్)ను దేశమంతటా సమర్థవంతంగా అమలు చేయడానికి సమాచార, వార్తా ప్రసార సాంకేతిక నైపుణ్యంలో వస్తున్న వినూత్న మార్పులు ఎంతో వీలు కల్పిస్తున్నాయి.

ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళికలో పలు దృక్కోణాలున్న సంగతి అందరికీ తెలిసిందే. స్పష్టమైన చర్యల క్రమాన్ని పాటించడం వల్ల ఎన్నో మెరుగైన ఫలితాలుంటాయి. ప్రజా భాగస్వామ్య ప్రణాళికా క్రమాన్ని ఐదు ప్రధాన అంశాలు ప్రభావితం చేస్తున్నాయి.

- రాజ్యాంగంలో నిర్దేశించిన విధంగా స్థానిక సంస్థలకు ఇప్పటికీ సాధికారత లభించలేదు. అందువల్ల వాటికీ, సంబంధిత ప్రభుత్వ శాఖలకు, స్థానిక సంస్థలు, సమాంతర సంస్థలకు మధ్య విధుల నిర్వహణ, అమలు విషయంలో ద్వంద్వత్వం లేదా, రెండు మూడు శాఖలు ఒకే పని చేయడం వంటివి కొనసాగుతున్నాయి. అలాంటి ప్రతి సంస్థా ప్రణాళికలో ముఖ్యపాత్ర పోషించవలసి వున్నందున అలాంటి ప్రతి సంస్థనూ మేము ప్రత్యేక ప్రణాళికా విభాగంగా పరిగణిస్తున్నాము.
- స్థానిక ప్రభుత్వాలలో పలు స్థాయిలున్నాయి. గ్రామీణ ప్రాంతాల విషయంలో అయితే జిల్లా, మధ్య స్థాయి, సంఘాలు, వార్డు, స్థానిక సభల వంటి స్థాయిలున్నాయి.

# ప్రజా భాగస్వామ్య ప్రణాళిక

స్థానిక ప్రభుత్వాల సారథ్యంతో కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రజా భాగస్వామ్య ప్రణాళిక అమలుకు, అందువల్ల వారు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఆయా ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను తయారు చేయడానికి ప్రస్తుత సమయం ఎంతో అనువుగా వుంది. ఈ ప్రక్రియ ప్రజలలో ప్రబలమైన యాజమాన్య భావనను పెంపొందిస్తుంది. అందువల్ల ప్రణాళిక అమలు ద్వారా మరింత మెరుగైన ఫలితాలు చేకూరుతాయి. సూచించిన పద్ధతులను అమలు చేయడం ద్వారా ప్రణాళికా ప్రక్రియలో ఆశిస్తున్న మార్పులు ఇవి:


- పట్టణాలు, పల్లె ప్రాంతాలలో ప్రణాళికా విభాగాల వారీగా ప్రస్తుత పరిస్థితి విశ్లేషణ.
- స్థానిక సంస్థలకు సంక్రమించిన అన్ని విభాగాల కార్యకలాపాలను పరిగణనలోకి తీసుకుని, విభాగాల వారీ ప్రణాళికను స్థానిక ప్రభుత్వాల వారీ ప్రణాళికగా మార్పు చేయడం
- ప్రజారోగ్యం, పౌష్టికత, విద్య, పారిశుద్ధ్యం వంటి వాటిని మరింత మెరుగుపరచడం, మరింత మెరుగైన జీవన పరిస్థితులను కల్పించడం, జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం, వ్యవసాయోత్పత్తి, ఉత్పాదకత వృద్ధి పొందేలా చూడటం. సామాజిక భద్రత కల్పన వంటి వాటితో సహా అభివృద్ధిలో కొన్ని ఉమ్మడి లక్ష్యాల సాధనకు సమన్వయ పూర్వక ప్రయత్నాలు చేయడం. వీటి గురించి ప్రణాళికా విభాగాలు పూర్తిగా అవగాహన చేసుకుని వాటిని ప్రాధాన్యీకరించడం అంతేకాక, జాతీయ, రాష్ట్ర ప్రణాళికలు, వాటి ప్రాధాన్యతలకు అనుగుణంగా మరింత పారదర్శకమైన అనుసంధాన్ని కలిగి ఉండటం.
- ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం, జీవనోపాధులు, వాటర్‌షెడ్‌లు, అడవుల అభివృద్ధి వంటి ముఖ్యమైన అభివృద్ధి రంగాలలో ఎన్నో ప్రభుత్వ విభాగాలు, మరెన్నో సంస్థలు, బృందాలు వేటికవే స్వతంత్రంగా పనిచేస్తున్నాయి.
- వివిధ పథకాలు కార్యక్రమాల అమలుకుగాను జిల్లాకు ప్రణాళిక, ప్రణాళికేతర నిధులు, కేంద్ర, రాష్ట్ర పథకాలకు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు స్థానిక నిధుల వంటి ఎన్నో మార్గాల ద్వారా నిధులు అందుతున్నాయి.
- జిల్లా ప్రణాళిక ద్వారా తమ ఆశలు, ఆకాంక్షలు, సమస్యలు తీరాలని కోరుకునే ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు స్వయం సహాయక బృందాలు, సహకార సంఘాలు, యువజన, మహిళా సంఘాలు, అణగారిన దుర్బల వర్గాల సంఘాలు, బలహీన వర్గాల సంఘాలు విద్యావేత్తల వంటి బృందాలెన్నో వున్నాయి.

### వికేంద్రీకృత ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళిక

ప్రణాళిక అనేది సంబంధిత సమాచార, దత్తాంశాల సేకరణ, నిర్దేశించుకున్న ప్రాధాన్యతలతో ఆ సమాచారాన్ని విశ్లేషించడం, నిర్దేశిత ప్రాధాన్యతలు బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు అనుగుణంగా, ధీటుగా ఉండేలా చూడటం, అమలు ప్రక్రియలను నిర్ణయించడం, లక్ష్యాల నిర్దేశం, వాటి అమలు వంటి అనేక అంశాలతో కూడా వుంది. జిల్లా ప్రణాళికా వికేంద్రీకరణ అనేది జిల్లాలోని వివిధ ప్రణాళికా విభాగాలు సమిష్టి దృక్కోణంతో, బడ్జెట్‌ల నిర్వహణ, నైపుణ్యాల వినియోగం, చొరవతో ఎలాంటి సత్ఫలితాలు సాధించగలవనే అంశాలను కలిగివుంది.



SthanikaBW_March15.indd 14 31/03/15 1:33 PM




సాధారణంగా ఉత్తమమైన వికేంద్రీకృత జిల్లా ప్రణాళికా కసరత్తులో ప్రతి ప్రణాళికా విభాగం అంటే జిల్లా, మధ్యస్థాయి మరియు గ్రామస్థాయి పంచాయతీలు పురపాలక సంఘాలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ ఆధీన సంస్థలు విస్తృత చర్చల తర్వాత తమ అధికార బాధ్యతలు, పరిధులు, విధులకు లోబడి అమలు చేయడానికి వీలైన ప్రణాళికను రూపొందిస్తాయి. ఒక్కో విభాగం తమ పరిధికి మించిన అంశాలలో పరస్పర సహకారం, సమన్వయంతో పరస్పరం సహకరించుకోవటం ద్వారా, ఆయా విభాగాలు కొన్ని ఉమ్మడి ప్రయోజనాలను సాధిస్తాయి.

ప్రతి ప్రణాళికా విభాగం నిపుణులలోను, ప్రజా ప్రతినిధులతో సంబంధిత ప్రభుత్వ అమలు విభాగాలలో చర్చించి తమ తమ ప్రణాళికలను అమలుకు వీలుగా రూపొందిస్తాయి. ఈ విభాగాల ప్రణాళికలన్నింటిని ఒక్కటిగా కూర్చి అభివృద్ధికి సంబంధించిన చొరవ, సమాలోచనల ప్రక్రియ ద్వారా తుది ప్రణాళికను రూపొందిస్తారు.


SthanikaBW_March15.indd 15 31/03/15 1:33 PM

## ప్రణాళికా విభాగమంటే ఏమిటి?

'ప్రణాళికా విభాగం' అనే పదం పదేపదే వాడటం జరిగింది. ప్రణాళిక రూపొందించడానికి బాధ్యత అప్పగించిన సంస్థనే 'ప్రణాళికా విభాగం'గా వ్యవహరిస్తారు. వివిధ ప్రణాళికా విభాగాల మధ్య సంబంధాలను, బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడం అభిలషణీయం. మరొకరి పరిధిలోకి వెళ్ళకుండా చూడాలి. సరైన రీతి సువ్యవస్థితంగా ఏర్పాటైన స్థానిక ప్రభుత్వ వ్యవస్థలో పంచాయతీలు, పురపాలక సంఘాలు సులువుగా గుర్తించదగిన విశిష్ట, స్వయంపోషక ప్రణాళికా విభాగాలు, అయితే వివిధ రాష్ట్రాలలో స్థానిక, ప్రభుత్వాల స్థితి, పరిధులలో ఎన్నో వ్యత్యాసాలున్నాయి.

కొన్ని రాష్ట్రాలలో పంచాయతీలకు, పురపాలక సంఘాలకు విధులు, అధికారాలు, బాధ్యతలు సంపూర్ణంగా బదలీచేసే కర్తవ్యాన్ని అసంపూర్తిగా నెరవేర్చారు. ఈ రాష్ట్రాలలో పంచాయతీలు ఇప్పటికీ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులుగా మాత్రమే వ్యవహరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలో సాపేక్షంగా పంచాయతీలకు మెరుగైన అధికారాలు కల్పించారు. ప్రభుత్వ విభాగాలు పంచాయతీల అధికార పరిధిలోనే ప్రత్యేక, విశిష్ట విభాగాలుగా పనిచేస్తున్నాయి.

పంచాయతీలకు ఈ విభాగాలపై గణనీయమైన నియంత్రణ వుంది. అదేవిధంగా పట్టణ స్థానిక సంస్థలలో కూడా బడ్జెట్ ఆమోదం, ఇతర పరిపాలనా నియంత్రణలకు సంబంధించి క్రమానుగత అధికార పరంపర వుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలపై స్థానిక ప్రభుత్వాలు తమ అధికార విధుల నిర్వహణ పరిధిలోకి వచ్చే అంశాలకు సంబంధించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులను, దాతలిచ్చిన విరాళాలను ఖర్చు చేయడానికి తగిన అభివృద్ధి ప్రణాళికల తయారీ, అమలు కోసం వివిధ ప్రభుత్వ శాఖలు కొన్ని సంఘాలను లేదా బృందాల ను ఏర్పాటు చేశాయి. అలాంటి సంస్థలను సమానాంతరమైనవిగా భావిస్తున్నారు.

ఎందుకంటే వనరుల కేటాయింపు, ప్రాజెక్టుల అమలుకు పంచాయతీలతో సంబంధం లేని విధంగా కూడా, సొంతంగా నిర్ణయాలు తీసుకుని అమలు జేసే వ్యవస్థను కలిగి, స్వతంత్రంగా వ్యవహరించేవిగా వున్నాయి.

ఈ సమానాంతర సంస్థలలో ప్రభుత్వ అధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా ఉండవచ్చు. అలాంటి సంఘాలకు గణనీయమైన స్వయం ప్రతిపత్తి, పట్టు విడుపులతో కూడిన నియమ నిబంధనలున్నాయి. అవి సొంతంగా తమ కార్యకలాపాలు సాగిస్తూ, నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలకు, కొన్ని సందర్భాలలో కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదికలు పంపుతాయి. ఇందువల్ల నిధుల పంపిణీలో నిలకడ లేని తత్వం లేదా అనిశ్చితి పెరిగింది. పొసగని ఈ పరిస్థితులు, రాష్ట్ర నిర్దిష్ట ఏర్పాట్లు చూస్తే ఈ కింద పేర్కొన్న విధంగా చేయడం మేలు.

- జిల్లాలోని అన్ని ప్రణాళికా విభాగాల గురించి వివరాలు సేకరించండి. అవి స్థానిక సంస్థలు కానట్లయతే ఉదాహరణకు ప్రభుత్వ కార్యక్రమాల అమలు విభాగాల కార్యాలయాలు, ప్రత్యేక మిషన్ కార్యాలయాలు, వినియోగదార్ల బృందాలు, సంఘాలు వంటివైతే అవి ఏ స్థానిక ప్రభుత్వాల పరిధిలో పనిచేస్తున్నాయో స్పష్టంగా పేర్కొన్నారు.
- జిల్లాలో వివిధ ప్రణాళికా విభాగాల మధ్య సంబంధాలను, వాటి పాత్రను, బాధ్యతలను స్పష్టంగా నిర్వచిస్తూ (ఫ్లో చార్ట్) నిర్దేశిత పట్టికలను తయారు చేయాలి.

**జిల్లా ప్రణాళికా క్రమం రెండు దశలుగా వుంటుంది. అవి 1. పంచవర్ష అభివృద్ధి ప్రణాళిక తయారీ. 2. వార్షిక కార్యాచరణ ప్రణాళిక తయారీ.**

**ఐదేళ్ళు దీర్ఘదర్శి ప్రణాళిక తయారు చేయటం:** 'ఐదేళ్ళ దీర్ఘ దర్శి అభివృద్ధి ప్రణాళిక తయారీ ఈ కింది విస్తృత చర్యలతో కూడి వున్నది.

- జిల్లాలో పరిస్థితిపై నివేదిక తయారు చేసి, జిల్లా ప్రణాళికా కమిటీకి సమర్పించాలి. జిల్లా దార్శనిక నిర్మాణ కసరత్తుకు ఈ నివేదికే ప్రాతిపదిక.
- జిల్లా దార్శనిక నిర్మాణ కసరత్తు జాతీయ, రాష్ట్ర లక్ష్యాలకు అనుగుణంగా పరిస్థితి నివేదికలోని ప్రస్తుత ధోరణులకు అనుగుణంగా, బలాలు, బలహీనతలు, అవకాశాలు, ముప్పుల విశ్లేషణ ఆధారంగా జరగాలి
- జిల్లా 'దార్శనికత' గురించి, ప్రాధాన్యతల నిర్ధారణ గురించి, ఆయా స్థాయిలలో నిధుల కేటాయింపునకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి ప్రణాళికా విభాగానికి తెలియజేయాలి.
- ప్రతి ప్రణాళికా విభాగానికి ప్రభుత్వం నుండి అందే నిధుల లభ్యత గురించి కూడా సమాచారం అందించాలి. ఇది రానున్న కాలంలో ఆయా ప్రణాళికా విభాగాలు అమలు చేయదలచిన కార్యక్రమాలపై అవగాహన ఏర్పడి, దార్శనిక ప్రక్రియకు తోడ్పడుతుంది.
- ప్రతి ప్రణాళికా విభాగంలో అందుబాటులో వున్న నిధులతో ఏ కార్యక్రమాలు అమలు చేయగలమో, ఏమి చేయలేమో గుర్తించాలి. ఇందువల్ల ఇతర మార్గాల ద్వారా నిధుల సేకరణకు గల అవకాశాలను అన్వేషించవచ్చు.
- చిన్న ప్రణాళికా విభాగాల ప్రణాళికలను పై స్థాయిలో ఒక్కటిగా చేర్చి పరస్పర సంబంధం గల వాటిని గుర్తించాలి.
- ఇదే సమయంలో ఈ ప్రణాళికలన్నింటనీ జిల్లా వికేంద్రీకృత ప్రణాళికలో చేర్చి జిల్లా ప్రణాళికా కమిటీ ఆమోదం పొందాలి.
- పర్యవేక్షణ వ్యవస్థలను, సామాజిక లెక్కల తనిఖీ యంత్రాంగాల ను నెలకొల్పాలి.

### వార్షిక ప్రణాళికల తయారీ

- గత సంవత్సర ప్రణాళిక అమలు గురించి వార్షిక సమీక్ష
- గత సంవత్సరం ప్రణాళిక అమలులో పురోగతి, లోటుపాట్లను పరి శీలించాక, పంచవర్ష దీర్ఘదర్శి ప్రణాళిక నుండి తీసుకుని ప్రజా భాగస్వామ్యంతో వర్తమాన సంవత్సరానికి ప్రాజెక్టు జాబితా తయారీ.
- ప్రాధాన్యీకరించిన ప్రాజెక్టుల అమలుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలను ఖరారు చేయటం.

*- సిడిపిఎ, అపార్డు*



SthanikaBW_March15.indd 16 31/03/15 1:33 PM



# జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారులకు శిక్షణ

ఎ.ఎం.ఆర్- అపార్డులో మూడురోజులు నిర్వహించిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికార్ల శిక్షణా సమావేశం ఫిబ్రవరి 14, 2015న ముగిసింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ కమీషనర్ పి. రామారావు మాట్లాడుతూ జిల్లా ముఖ్య నిర్వహణాధికారి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటంలో శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా బిఆర్‌జిఎఫ్/ ఆర్‌జిపిఎస్ కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేసి తెలంగాణ ముఖ్యమంత్రి ఆశించిన ఫలితాలను సాధించాలని అన్నారు.

అంతకుముందు శిక్షణలో పాల్గొన్న సిఇఓలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందజేస్తూ, అపార్డు యిచ్చిన శిక్షణ తమ విధుల నిర్వహణలో త్వరితగతిని నిర్ణయాలు చేయడానికి ఉపయోగపడుతుందని అందుకు తగిన విధంగా ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారని, ప్రతిరోజు పంచాయతీ వ్యవస్థలకు అందించవలసిన అంశాలు, వారిని మరింత సమర్థవంతంగా పనిచేయటానికి ఏ విధంగా తోడ్పడుతాయి అంశాలు కూలంకషంగా, వాస్తవిక దృష్టితో చర్చలలో వివరించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టరుగా వ్యవహరించిన జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య మాట్లాడుతూ, సిఇఓ లు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ననుసరించి కోర్సు విషయాలు మరింతగా విస్తృత పరచి శిక్షణా కార్యక్రమాలను పొందుపరచడం జరుగుతుందన్నారు.

అపార్డు ఫ్యాకల్టీ ఆర్. శ్రీలక్ష్మి, జయపాల్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

*- సి.ఎం.పి.*

## భారతదేశంలో పేదరికంను తగ్గించిన జిడిపి వృద్ధి

భారతదేశంలో 2004-11 ల మధ్య సాధించిన 8% శాతం స్థూల జాతీయ అభివృద్ధి (జి.డి.పి) వృద్ధి కారణంగా దేశంలో పేదరికం తగ్గిందని ఐక్యరాజ్యసమితి ఆసియా, పసిఫిక్ ఆర్థిక సామాజిక కమీషన్ (ఇఎస్‌సిఎపి) పేర్కొంది.

జిడిపి వృద్ధి రేటు వలన పేదరికం 41.6% నుండి 32.7% తగ్గిందని తెలిపింది. దీంతో 2015 నాటికి పేదరికాన్ని సగానికి తగ్గించాలన్నా మొదటి సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యం సాధించిందని ఐఎస్‌సిఎస్ వెల్లడించింది.

ప్రాథమిక స్థాయిలో స్కూలు ఎన్‌రోల్‌మెంటు, ప్రసూతి మరణాలు సంఖ్య తగ్గడం, ఎయిడ్స్, మలేరియా, టి.బి. వంటి వ్యాధుల నియంత్రణ, అడవుల పెంపకం, త్రాగు నీరు లభ్యత వంటి అంశాలలో భారత్ మెరుగైన ప్రగతిని కనపరచిందని ఐఎస్‌సిఎపి అభిప్రాయపడింది.

## ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని ప్రకటించింది. రాష్ట్రాలలో వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఈ ప్యాకేజీ వెల్లడించింది.

2014-15 కి గాను మొత్తం 7 జిల్లాలకు గాను ఒక్కో జిల్లాకు 50 కోట్లు చొప్పున మొత్తం 350 కోట్ల మేర ప్యాకేజీ ప్రకటించింది. రెవెన్యూ లోటుకు మరో 500 కోట్లు సహాయాన్ని ప్రకటించింది.

## అల్లాపూర్‌లో స్వచ్ఛభారత్

మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు, స్వచ్ఛభారత్ వాలంటీర్లు, మ్యాజిక్ బస్ సంస్థ ప్రతినిధులు కలిసి గ్రామంలోని పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. ఆంజనేయస్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో శివకుమార్, సాయిలు, జగదీశ్వర్‌స్వామి, సంజీవ, సురేష్, బస్వరాజ్, అశోక్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.



SthanikaCol_March15.indd 9 31/03/15 1:31 PM

# భూ సంబంధమైన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి



ఈనాడు దేశవ్యాప్తంగా భూమి మీద అధికమైన వత్తిడి ఎదుర్కోవడం జరుగుతుంది. రోజు రోజుకు కట్టడాలు, నిర్మాణం పలురెట్లు పెరిగింది. దానితో అటు నిర్మాణం, ఇటు భూస్వాములు తమ భూములను పరిరక్షించేందుకు ప్రయత్నంతో ప్రభుత్వాల మీద ఒత్తిడి ఎక్కువైంది. ఈ సమయంలో అధికారులు వున్న భూరక్షిత చట్టాలను, సూత్రాలను అమలు చేయటానికి జాగరూకత వహించాలని ల్యాండ్‌సెల్ హెడ్ సి.వి. రమణ అన్నారు.

ఫిబ్రవరి 26న ఎ.ఎం.ఆర్-అపార్డులో రెవెన్యూ అధికారులకు డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దారులకు 'భూ సంరక్షణ చట్టాలు సంబంధించిన అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

భూమిపై ఉన్న ఒత్తుడులకు తలవొగ్గకుండ చట్టబద్ధంగా వ్యవహరిస్తూ సామాన్యునికి కూడా మేలు చేకూర్చేందుకు పని చేయాలని అధికారులకు ఈ సందర్భంగా సూచించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 26 మంది రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. లాండ్‌సెల్ విభాగం వారు ప్రచురించిన పలు పుస్తకాలను ఈ శిక్షణలో పాల్గొన్న వారికి అందజేశారు.

*- సి.ఎం.పి.*

# మార్చి 24 ప్రపంచ క్షయ వ్యాధి దినం

క్షయవ్యాధి చాలా తీవ్రమైన అంటువ్యాధి. ఈ వ్యాధి ఊపిరితిత్తులకు మాత్రమే సోకుతుందని చాలా మంది అపోహ పడుతున్నారు. క్లోమం, థైరాయిడ్, జుట్టు కాకుండా మిగిలిన అన్ని శరీర అవయవాలకు క్షయ సోకవచ్చు. ఇది ఏ వయసువారికైనా రావచ్చు.

జనాభాలో 100 మందిలో 40 మందికి క్షయ కారక క్రిమి శరీరంలోకి ప్రవేశిస్తుంది. కాని వీరిలోని రోగనిరోధకశక్తి వల్ల అది వ్యాధిగా మారదు. సెకనుకు ఒకరు క్షయ వ్యాధిబారిన పడుతున్నారు. ప్రపంచ జనాభాలో మూడోవంతు మంది క్షయ బాధితులు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు, తుమ్మినపుడు, చీదినపుడు, మాట్లాడినప్పుడు, ఉమ్మినప్పుడు క్షయ సూక్ష్మజీవులు ఇతరులకు గాలి ద్వారా సోకుతాయి. క్షయ వ్యాధి వచ్చిన వ్యక్తికి చికిత్స చేయకపోతే ఇతని ద్వారా సగటున ఏడాదిలో 10 నుండి 15 మందికి సోకుతుంది. కానీ వీరిలో వుండే రోగనిరోధక శక్తి ఆ క్రిమిని చంపేస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గినపుడు క్షయ వ్యాధి వచ్చే అవకాశాలెక్కువ.

వ్యాధికారక సూక్ష్మక్రిములను డా. రాబర్ట్‌కోచ్ మొదటిసారిగా 24 మార్చ్ 1882 లో కనుగొన్నారు. ఈ రోజునే ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంగా జరుపుకుంటున్నాం1. ఈ వ్యాధి మైకో బ్యాక్టీరియం ట్యుబర్కులోసిస్ అను బాక్టీరియా ద్వారా వస్తుంది.

### వ్యాధి లక్షణాలు

- మూడు వారాలకు పైగా దగ్గు, కఫం.
- సాయంత్రం రాత్రి సమయాలతో తరచుగా జ్వరం రావటం.
- బరువు తగ్గుట, ఆకలి తగ్గుట, నీరసం.
- దగ్గు, కఫంతో పాటు రక్తం పడటం.
- హెచ్.ఐ.వి. కి గురైన వారిలో క్షయ వ్యాధి రావడానికి అవకాశమెక్కువ.

### వ్యాధి నిర్ధారణ పరీక్షలు

కళ్లె పరీక్ష మరియు ఛాతీ 'ఎక్స్' రే ద్వారా క్షయ వ్యాధి నిర్ధారించవచ్చు.

### చికిత్స

శరీరంలో క్షయ వ్యాధి ఏ భాగంలో వున్నప్పటికీ చికిత్స మాత్రం ఒకటే. డైరెక్ట్ అబ్జర్వేషన్ థెరపీ (డాట్స్) ద్వారా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత చికిత్స లభిస్తుంది. ఆరు నుండి తొమ్మిది నెలల పాటు క్రమం తప్పకుండా వైద్యసలహాపై మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా తగ్గుతుంది. వాడటం మొదలుపెట్టిన కొన్ని రోజుల్లో రోగికి చాలా వరకు ఉపశమనం లభిస్తుంది. కానీ మధ్యలో మానివేస్తే అది మందులకు లొంగని క్షయ వ్యాధిగా మారుతుంది. అందుకని పూర్తికాల చికిత్స తీసుకుంటూ పోషకాహారం తీసుకుంటే క్షయ వ్యాధి తొందరగా తగ్గిపోతుంది.

*- కె. విద్యుల్లత*



SthanikaCol_March15.indd 10 31/03/15 1:31 PM



# ల్యాబ్ టు ల్యాండ్ – భారత్ నిర్మాణ్ వాలంటీర్లు

పథకాలను తయారుచేసే కేంద్ర ప్రభుత్వం (అంటే ప్రయోగశాల) నుండి ఈ పథకాల లబ్ధిపొందే గ్రామీణ లబ్ధిదారులకు (అంటే క్షేత్ర స్థాయి వరకు) అందించడమే. ల్యాబ్ టు ల్యాండ్ ప్రజలకు అందించడానికి స్వచ్ఛంద సేవకుల ఆవశ్యకత గుర్తించింది. వీరి ద్వారా ప్రభుత్వ పథకాల పట్ల జ్ఞానం మరియు అవగాహన కల్గించి అర్హులైన లబ్ధిదారులకు పూర్తి ప్రయోజనాన్ని అందజేయడం జరుగుతుంది..

ఈ ల్యాబ్ టు ల్యాండ్ (కీ-క్యాప్) కార్యక్రమం గ్రామీణ ప్రజానీకం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 'భారత్ నిర్మాణ్ వాలంటీర్స్' అనే స్వచ్ఛంధ సేవకుల దళాన్ని ఏర్పాటు చేసి, వీరి ద్వారా ప్రభుత్వ పథకాలను, వాటి నిర్ణీత లక్ష్యాల సాధనలో 100 శాతం విజయం సాధించేందుకు ఈ వ్యవస్థ పని చేస్తుంది. ఈ తరహా స్వచ్ఛంద సేవకుల వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం పెరిగి తద్వారా నాయకత్వం, పారదర్శకత, మెరుగైన పర్యవేక్షణ, ప్రభావశీలమైన ఫలితాలను సాధించగలమని విశ్వసించడమైనది.

ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ప్రజలతో మమేకం కావాలంటే ప్రస్తుతం మన వద్ద ఉన్న యంత్రాంగం సరిపోదు. ఇందుకుగాను, అంకితభావంతో ఉన్న ఒక స్వచ్ఛంద కార్యకర్తల బృందం ప్రతి గ్రామంలోనూ ఏర్పడాలి. స్వచ్ఛంద కార్యకర్తల బృందం గ్రామీణ కుటుంబాలతో సన్నిహితంగా యేర్పడడమే గాక స్థానిక ప్రజలకు, స్థానిక ప్రభుత్వాలకు, ప్రభుత్వ శాఖలకు సహాయకారిగా ఉంటూ వివిధ పథకాలను సక్రమంగా అమలుకు సహకరించాలి. ఇలా చేయడం వల్ల పరిపాలనలో సమర్ధత పెరగడమే కాక, తక్కువ ఖర్చుతో మేలైన ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుంది.

సమాజంలో ప్రజలు అవగాహన రాహిత్యం వల్ల దోపిడీకి గురవుతున్నారు. ఈ దోపిడీ నుండి రక్షించడానికి యువత ముందుకు వచ్చి స్వార్థాన్ని వీడి దేశభక్తితో గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవ చేయాలి. భగత్‌సింగ్, స్వామి వివేకానంద, గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి వారి జీవితాల నుండి సమాజసేవ గురించి తెలుసుకునే విధంగా తమ గ్రామాల కొరకు తమవారి కోసం పనిచేయడం తమ బాధ్యతగా వీరు అనుకోడానికి అవకాశమున్నది. అందుకనే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతి గ్రామ పంచాయతీలలో దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా 1,00,000 భారత నిర్మాణ్ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

భారత నిర్మాణ వాలంటీర్లు నిర్వహించవలసిన కార్యక్రమాలలో కొన్ని ముఖ్యమైనవి -

భారత నిర్మాణ్ వాలంటీర్లు తమకు కేటాయించిన గ్రామీణ కుటుంబాల వారికి అనుకూలమైన సమయంలో వెళ్ళి వాళ్ళతో సంప్రదించి, స్నేహపూరితమైన వాతావరణంలో వారి కుటుంబ క్షేమ సమాచారాలతో ప్రారంభించి వారి కుటుంబ సమస్యల జాబితాను తయారు చేసుకోవాలి.

అదే విధంగా ప్రభుత్వపరంగా లభించే అన్ని కార్యక్రమాలకు సంబంధించిన సమస్యలు అన్ని కుటుంబాల నుండి సేకరించి జాబితాను, ఆర్థికపరమైన, ఆర్థికపరం కానివి అదే విధంగా సాంఘికపరమైనవి, కుటుంబపరమైనవి కూడా విభజించుకొని వాటిని సంబంధిత వార్డు మెంబరు దృష్టికి తీసుకువెళ్ళాలి. వార్డు మెంబరు అభిప్రాయాలతో కలిపి సంబంధిత కమిటీల వారీగా సమస్యలను తెలియపర్చాలి. అన్ని కమిటీలు వారి అభిప్రాయాలతో విలేజ్ కో ఆర్డినేషన్ కమిటీ, గ్రామసభకి సమర్పించాలి.

గ్రామ పంచాయతీకి సమర్పించడం వలన ఇక్కడ ఎన్ని సమస్యలు పరిష్కరించబడతాయోనని చర్చించిన తరువాత మిగిలినవి మండలానికి పంపాలి. ఇంకా కొన్ని సమస్యలు పరిష్కారమైన తరువాత, మిగిలిన వాటిని జిల్లా పరిషత్‌కు పంపాలి. భారత్ నిర్మాణ్ వాలంటీర్లు వారి పరిధిలోని అన్ని కుటుంబాలతో మంచి సత్సంంధాలు నెలకొల్పుకోవాలి. వారితో వ్యక్తిగత పరిచయాలను పెంపొందించుకోవాలి. వారి సాధక, బాధకాలను ఓర్పుతో వినాలి. ఇందుకు వ్యక్తిగత చర్చలు, సామూహిక చర్చలు దోహదపడతాయి. సమస్య తలెత్తినప్పుడు ఆ సమస్య పట్ల స్పందించే తీరు, సమస్య పరిష్కారం పట్ల చూపే చొరవ, గ్రామస్థులలో



SthanikaCol_March15.indd 11 31/03/15 1:31 PM

# ఉపాధి హామీ ప్రజల హక్కు



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె. తారకరామారావు ఆదేశించారు.

ఉపాధిహామీ పథకం పేద ప్రజల హక్కు అని, ఈ పథకం నిర్విఘ్నంగా కొనసాగేలా జిల్లా కలెక్టర్లు, మండలాభివృద్ధి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, సచివాలయంలో కలెక్టర్లతో ఉపాధిహామీ పథకంపై ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న తీరుపై మంత్రి కేటీఆర్ నిర్వహించారు.

నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఉపాధి హామీ పథకం బాగా వెనుకబడి ఉంది. కనీసం జాతీయ ప్రమాణాల స్థాయిలో ప్రమాణాలు సాధించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి పనులు మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పనులు ప్రారంభించాలని, లేకుంటే శ్రమశక్తి సంఘాల ఉపాధికి తాము ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 200 1001కి ఫోన్ చేయాలని మంత్రి సూచించారు.

ఉపాధి హామీ పథకంలో బాగా పనిచేస్తున్న ఐకేపీ కేంద్రాలకు గోడౌన్లు, డ్రైయింగ్ ఫాం నిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్థలం లేని చోట జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలు స్థలం సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కేంద్రం ఉపాధి హామీ పథకంపై పరిమితులు విధిస్తుందన్న నేపథ్యంలో దాన్ని తీవ్రంగా వ్యతిరేకించామని గుర్తు చేశారు. కేరళలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి మంత్రుల సమావేశంలో ఉపాధి హామీ పథకం కొనసాగించాలని తాను పట్టుపట్టానని, ఇలాంటి నేపథ్యంలో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు సూచించారు.

పలు జిల్లాల్లో ఉపాధి పథకం నిర్వహణ సంతృప్తికంగా సంతృప్తికరంగా లేదని మంత్రి అన్నారు. ఇందుకు సరైన ప్రణాళికలతో ముందుకు రావాలని కలెక్టర్లకి ఆదేశాలిచ్చారు. ఎంపీడీవోలను ఉపాధిహామీ పథకం ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమించినా, ఇప్పటివరకు ఆ బాధ్యతలు పూర్తిగా స్వీకరించినట్టు కనిపించడం లేదని అన్నారు. ఎంపీడీవోలతో వారానికోసారి సమీక్ష నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.

జిల్లాల్లో పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రాంచంద్రన్ పర్యటించాలని, ప్రతి జిల్లా నుంచి సమర్థవంతంగా ఉపాధి హామీ పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కరువు ఛాయలు నెలకొన్నందున ఉపాధి హామీ పథకం పనులు పేదలకి ఉపశమనం కల్పిస్తాయని, 100 రోజుల ఉపాధిహామీ పథకం లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నూతన మార్గదర్శకాల అమలులో భాగంగా బయోమెట్రిక్ విధానంలో కూలీల నమోదు, మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ మొదలైన అంశాలను తప్పక చేపట్టాలని మంత్రి సూచించారు. ఉపాధి హామీ పథకంలో అవినీతి చోటు చేసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ రేమండ్ పీటర్, డైరెక్టర్ శ్రీమతి అనితా రాంచంద్రన్, ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు సెర్ప్ సీఈవో శ్రీ ఏ. మురళి పాల్గొన్నారు.

*- జి.ఓ.టి.*

భారత్ నిర్మాణ్ వాలంటీర్ల పట్ల నమ్మకాన్ని పెంపొందించి, సత్సంబంధాలు కొనసాగేలా దోహదపడతాయి.

గ్రామ పంచాయతీలో ఇంతకు మునుపే భారత నిర్మాణ వాలంటీర్లు ఎంపిక జరిగి వారు శిక్షణ పొంది ఉన్నట్లయితే, మీ నాయకత్వంలో గ్రామ పంచాయతీ పరిధిలో మీరు అమలు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయండి.

ఒకవేళ గ్రామ పంచాయతీ పరిధిలో భారత నిర్మాణ వాలంటీర్లు లేకపోతే, భారత నిర్మాణ వాలంటీర్ల భావన గురించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే 18 సంవత్సరాల పైబడిన యువతీ, యువకులు ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా, పార్టీలతో నిమిత్తం లేకుండా పనిచేసే స్వభావం కలిగి, మంచి మాటకారి, కలుపుగోలుతనం వంటి లక్షణాలు గల వ్యక్తులను ఎంపిక చేసి భారత నిర్మాణ వాలంటీర్లుగా చేర్పించవచ్చును. గ్రామ పంచాయితీ పురోభివృద్ధికి వారి స్వచ్ఛంద సేవలను ఉపయోగించుకోవచ్చును. ప్రజా ప్రతినిధిగా ఎంపిక అయినవారు కూడా భారత నిర్మాణ వాలంటీర్‌గా చేరి నలుగురికీ ఆదర్శంగా నిలవవచ్చు.

భారత నిర్మాణ వాలంటీర్లకు సంబంధించిన పూర్తి సమాచారం, భారత నిర్మాణ వాలంటీర్లుగా చేరటానికి మీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని యం.పి.డి.ఓని గాని, జిల్లా ప్రజాపరిషత్ కార్యాలంలోని జిల్లా శిక్షణా అధికారులను గాని సంప్రదించవచ్చును మరి యు.ఎ.యం.ఆర్.-అపార్డ్, హైదరాబాద్ ని కూడా సంప్రదించవచ్చును.

*- సి.ఎన్.ఆర్.ఎం.*



SthanikaCol_March15.indd 12 31/03/15 1:31 PM



# బంగారు పంటల సాగులో బానోతు గుజిరి

తెలంగాణలో సమాజంలో ఆరు శాతం జనాభా లంబాడీలే. అంటే ప్రతి పదహారు మందిలో ఒకరు లంబాడీ వారు ఉంటారు. ఇంతటి ప్రధానమైన తెగ ఇప్పటికీ పేదరికంలోనే ఉంది. ఎలాంటి మార్పు లేదు. భూస్వాముల దగ్గర 'బాంచన్ దొరా... పనివ్వండి...' అంటూ ప్రాధేయపడుతూ బతికేవారు.

కానీ ఆ రోజు మాత్రం వారి బతుకుల్లో కొత్త మలుపు.

అది 2005. ఆగస్టు 21.

అప్పటి ప్రధాని డా॥ మన్మోహన్‌సింగ్ మెదక్ వచ్చారు. అయన పక్కనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి, ఇతర మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ బి వెంకటేశం కూడా ఉన్నారు. అది ఆదివాసీలకు భూపంపిణీ కార్యక్రమం.

'ఇందిర ప్రభ' పథకంలో భాగంగా శమ్నాపూర్ పంచాయితీలోని కొచ్చెరు లంబాడా తండాకు చెందిన ఇరవై మంది ఆదివాసీలకు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని పంపిణీ చేశారు.అందరికీ పట్టాలిచ్చి అప్యాయంగా కరచాలనం చేశారు. ఇలా భూమిని పొందిన వారిలో గుజిరి, దేవిలి, ముదావత్ రామ్‌జీ కూడా ఉన్నారు. తరతరాలుగా కొండల మధ్య గొర్రెలను, పశువులను మేపుతూ, దిక్కూ మొక్కూ లేకుండా బతుకుతున్న వారు సొంత భూమికి యజమానులవడంతో పండుగ చేసుకున్నారు.

అయితే ఉరుములు, మెరుపులకు పంటలు పండవుగా....

భూపంపిణీ అయితే జరిగింది కానీ, వారికిచ్చిన బంజరు భూమిలో సాగు మొదలు కాలేదు. కొండరాళ్ల మధ్య నీటి సదుపాయం లేక పంటలు ఎలా పండించాలో ఆ పేద గిరిజనులకు తెలియదు.

ఫిబ్రవరి 14, 2015.

మెదక్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ బిజీగా ఉంది.

**మార్చి 8 – అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక గిరిజన మహిళ విజయ ప్రస్థానం**



SthanikaCol_March15.indd 13 31/03/15 1:31 PM

చిక్కుడు,టమాటా, సొర కాయలు, కొత్తిమిర, మిర్చి అమ్ముతోంది బానోతు గుజిరి.

అరగంటలో సరుకంతా అయి పోయింది. కూరగాయలు అమ్మగా వచ్చిన ఆరొందల రూపాయలను లెక్క పెట్టుకుంటూ తండాకు బయలు దేరిందామె... అపుడు మేం ఆమెను పలకరించాం. ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో ఏం చేస్తున్నారు, ఎలా బతుకుతున్నారని అడిగాం.

బానోతు గుజిరి ఒక్కసారి పదేళ్ల గతంలోకి వెళ్లి... ఇలా చెప్పుకొచ్చింది...

"ప్రధానమంత్రి మాకైతే భూపంపిణీ చేసిండుకానీ, దానిలో ఎట్ల పంటలు పండించాలో అర్థం కాలేదు. ఎందుకంటే ఆ భూమంతా కొండల కింద రాళ్లు,ముళ్ల పొదలతో ఉన్నది. దానిని చదును చేసుకునే స్తోమతు మాకు లేదు. నీటి సదుపాయం లేదు. గట్లనే దానిని వదిలేసి ఎప్పటిలాగే బయట పనులకు పోయేటోళ్లం ... ఇట్లనే దిక్కుతోచని స్థితిలో నాలుగేండ్లు గడిపేసినం.... సరిగ్గా ఆ సమయంలో సర్కారోళ్లు ఉపాధి హామీ పనులతో మా భూమిని బాగుచేసుకునేలా చేసింద్రు..." అని గతం గుర్తుకు చేసుకుంది గుజిరి.

ఎపుడైతే వాళ్ల తండాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మొదలైందో వారు వెనక్కి తిరిగి చూడ లేదు. జాబ్ కార్డులు పొంది భూములను అభివృద్ధి చేసుకొని చెరకు, కాయగూరలు సాగు చేయడం మొదలు పెట్టారు. ఒక బోరు వేసుకొని పైప్‌ల ద్వారా భూమిని తడుపుతున్నారు. కొచ్చెరు లంబాడా తండాలో గుజిరి కుటుంబం పంటల సాగులో చురుగ్గా పనిచేస్తారు.

### నిరంతరం శ్రమతో సస్యశ్యామలం...

కొచ్చెరు తండాలో తన మూడెకరాల భూమిలో అంగుళం కూడా వృధా కాకుండా గుజిరి అనేక రకాల పంటలు పండిస్తోంది. కూరగాయల మార్కెట్ కు మధ్యవర్తుల మీద ఆధారపడకుండా తాను ఉత్పత్తి చేసిన దిగుబడిని తానే స్వయంగా అమ్ముకొని తన కష్టానికి తగిన ప్రతిఫలం పొందటం ఈ ఆదివాసీ మహిళ విజయానికి మరో కారణం.

అరెకరంలో చిక్కుడు, టమాటా, సొర, పచ్చిమిర్చి, మరికొంత భూమిలో బెండకాయలు ఆకుకూరలు, మరో ఎకరంలో చెరకు, మొక్కజొన్న పండిస్తోంది. పొలంగట్లపై టేకు చెట్లను పెంచుతోంది. ఒక బోరు బావిని ఏర్పాటు చేసుకొని పైపుల ద్వారా నీటిని పంటలకు అందిస్తోంది. ఉదయం నుండి సాయంత్రం వరకు పొలం పనులు చేసుకుంటూ, వారానికోసారి పండిన కూరగాయలను కోసి వాటిని తానే స్వయంగా ఆటోలో వేసుకొని పది కిలో మీటర్ల దూరంలోని మెదక్ మార్కెట్‌కి వెళ్లి అమ్ముతోంది.

### అంతరపంటలతో అభివృద్ధి

అన్ని ఖర్చులు పోనూ కేవలం కూరగాయల మీద రోజుకు అయిదువందల వరకు సంపాదిస్తోంది.

గత సంవత్సరం చెరకు ఎకరానికి 50 టన్నులకు పైగా పండించి రూ. 80 వేలకు పైగా ఆదాయం పొందినట్టు మాకు వివరించిందామె.

పంటల సాగులో ఆమె సాధిస్తున్న ప్రగతిని చూసిన అదే తండాకు చెందిన ముడావత్‌రామ్‌జీ, పుల్యా, బానోతు దేవిలి, లంబాడిరాజ కూడా ఆమె బాటలో ముందుకు సాగుతున్నారు. వరి, మొక్కజొన్న, కాయగూరలు పండిస్తూ ఏడాదికి రూ. 3 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారు.

ఇపుడు వీరెవరూ భూస్వాముల దగ్గర 'బాంచను దొరా' అంటూ కూలీ కోసం పడిగాపులు పడటం లేదు. బంజరు భూములను బంగారంగా మార్చారు. సొంత భూముల్లోనే సాగుచేస్తూ ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో బతుకుతున్నారు. పిల్లలను చదివించుకుంటున్నారు.

"మాకు మరుగు దొడ్లు లేవు, తండాకి సరైన రోడ్డు లేదు. వాటిని ఇస్తే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటాం" అని ప్రభుత్వాన్ని కోరుతుంది బానోతు గుజిరి.

*- శ్యాంమోహన్, రూరల్‌మీడియా*
*9440595858*

## ఆహార ధాన్యాల ఉత్పత్తి

**పేదరికం ఆకలి చావులకు దారి తీస్తుంది. దేశంలో తగినన్ని ఆహార ధాన్యాలు ఉత్పత్తయిన ఆకలి చావులను నిరోధించలేకపోతున్నాం. భారతదేశంలో 33% పేదవారున్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి 2013-14లో ఇండియాలోసాధించిందని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన లెక్కలును బట్టి తెలుస్తుంది.**

గోధుమల ఉత్పత్తి 96 మెట్రిక్ టన్నులు, వరిధాన్యం 106.5 మెట్రిక్ టన్నులు రికార్డు స్థాయిలో ఉత్పత్తి అయ్యాయి. కారణం వాతవరణం అనుకూలత వలన, ఎరువులు ఆహార విధానం పరిశోధన సంస్థ (ఐఎఫ్‌పిఆర్‌ఐ) వెల్లడించింది. అయితే గ్లోబల్ ఆహార ధాన్యాల అవసరత 60% 2050 నాటికి ఉంటుందని ఎఫ్ఎఓ అంచనా వేసింది.

ప్రపంచ ధాన్య ఉత్పత్తులు నూతనంగా అధిక ఉత్పత్తులు సాధించాయి 2,534 మిలియన్ టన్నులు 2014కి పెరిగాయి. అంటే 2013 కంటే 13 మిలియన్ టన్నులు పెరిగినట్లు ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ లెక్కలు తెలుపుతున్నాయి.

ఒక దశాబ్దంలో ఆహార ధాన్య గింజలు ఉత్పత్తి 25% పెరిగినట్లు తెలిపింది. ఎఫ్ఎఓ ప్రపంచ దేశాలలో ఆకలి చావులు సంభవించటానికి కారణం పేదరికం ఆహారధాన్యాలున్నా కూడా ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు. కనుక అందుకు కృషి చేయాలన్న ఎఫ్ఎఓ అధికారులు పిలుపునిచ్చారు.


SthanikaCol_March15.indd 14 31/03/15 1:31 PM



# వ్యవసాయంలో మహిళల పాత్ర అధికం

భారతదేశ వ్యవసాయ రంగంలో 80% మహిళలు పనిచేస్తున్నారు. విత్తనాలు బాగుచేయడం, శుద్ధి చేయడం, ఎండబెట్టడం, విత్తనం నాట్లువేయడం, నీరు కట్టడం కలుపు తీయడం, కోతలు కోయడం, కల్లాలు బాగు చేయడం చేస్తారు. ఇంకా మోపులు మోయడం, కంది, చెరకు వంటివి నరకడం, దూదితీయడం, మిరప, పొగాకు గ్రేడింగ్ చేయడం మొదలైన ఎన్నో వ్యవసాయపనులను మహిళలు చేపట్టి సమర్థవంతంగా చేస్తూ ఉంటారు. వ్యవసాయాధారిత లెక్కల ప్రకారం నేడు ఒక ఎకరం వరి పంటలో 52 మంది పని చేస్తే వారిలో 42 మంది మహిళలు, 10 మంది మాత్రమే పురుషులు పనిచేస్తున్నారు.

అయితే వీరికిచ్చే వేతనాలు మాత్రం సమానం కాదు ఒకే పనికి పురుషులకు, మహిళలకు కూలి రేట్లు వేరుగా ఉంటాయి. గ్రామాలలో షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు తెగల మహిళల్లో భర్త పాలేరుగా ఉంటే అతని కుటుంబం మొత్తం యజమాని ఇంటిపనులు చేయాలి. అందుకుగాను ఏ కూలీ/ వేతనం చెల్లించరు. పూర్వకాలం నుండి గమనించినట్లయితే సమాజ పరిణామంలో స్త్రీలు మొదట వ్యవసాయదారులుగా ఉన్నారు.

పురుషుడు వేటకు వెళితే స్త్రీలు ఆహార సేకరణ, వ్యవసాయం, వ్యవసాయానికి అవసరమైన బుట్టలు, కుండలు చేయడం చేసే వారు. పరిణామ క్రమంలో వచ్చిన అనేక మార్పులలో వ్యవసాయ పరికరాల అభివృద్ధి, ఉత్పత్తి సంబంధాలలో వచ్చిన మార్పుల వల్ల స్త్రీలలో అత్యధికులు వ్యవసాయ కార్మికులుగా మారారు. భూమిపై వారికి ఏ విధమైన హక్కులు ఉండవు.

వ్యవసాయంను ఒక పరిశ్రమగా గుర్తించడం వలన భూస్వాములు, ధనిక రైతులు వ్యవసాయంపై పెట్టిన ఖర్చు తగ్గించి ఉత్పత్తి పెంచడం ధ్యేయంగా పెట్టుకున్నారు.

యంత్రీకరణ వలన మహిళలకు పనిదినాలు తగ్గాయి, కూలీల సంఖ్య తగ్గింది మహిళలు ముఖ్యంగా పనులు కోల్పోయారు. ఈ పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ కనీసం కొన్ని వ్యవసాయ పనులు చేయించడం వలన మహిళల కూలీలను ఆదుకోవాల్సిన కర్తవ్యం ఉంది.

- కనీసవేతనం/ కూలీ అమలు
- కూలీలో వ్యత్యాసం తొలగించడం
- భూ సంస్కరణల అమలు చేయడం
- దేవాలయ, పంచాయతీ భూములు ప్రభుత్వ బంజరు భూమి, స్త్రీలకు ఉపాధి కొరకు ఇవ్వడం.
- పాడి పరిశ్రమ అభివృద్ధి, గడ్డి పెంచడం కోసం స్త్రీలకు పంచాయతీ భూములు కేటాయించడం
- శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం
- అంగన్‌వాడిలు సమర్థవంతంగా పనిచేయించడం
- ఆసుపత్రులు గర్భిణీ మహిళలకు మందుల పంపకం.

తదితర విషయాలలో గ్రామపంచాయతీ శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ పథకాలను అమలు చేయించాలి.

*- సి.ఎం.పి.*



SthanikaCol_March15.indd 15 31/03/15 1:31 PM



అపార్డులో జరిగిన భారత్ నిర్మాణ్ వాలంటీర్ల శిక్షణా

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల




స్వచ్ఛంద సేవా సంస్థల సమ్మేళనంలో పాల్గొన్న భారత్ నిర్మాణ్ వాలంటీర్లు





కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనీ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు

# కార్యక్రమాలు





భారత్ నిర్మాణ్ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమం అనంతరం అపార్డ్ పరిసర ప్రాంతాల్లో
స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించిన ట్రైనీ భారత్ వాలంటీర్లు







# చెరువుల్లో చేపల దిగుబడి పెరగాలంటే. . .

రాష్ట్రంలో మంచినీటి చేపల పెంపకం రిజర్వాయర్లు, సాగునీటి చెరువులు, కుంటలు మరియు ప్రత్యేకంగా త్రవ్విన చెర్వులలో చేపట్టడం జరుగుతోంది. ప్రస్తుతం సాగునీటి చెరువు, కుంటలలో చేపల ఉత్పత్తి ఆశాజనకంగానే ఉన్నా, దిగుబడిని అధికం చేయడానికి ఇంకా ఎన్నో అవకాశాలు ఉన్నాయి.

చెరువు, కుంటలలో చేపల దిగుబడిని పెంచడానికి ఎన్నో మార్గాలున్నా, అందులో ముఖ్యమైనవి మూడు. అవి :

1. నీటి యాజమాన్యం 2. ఆహార యాజమాన్యం 3. ఆరోగ్య యాజమాన్యం

## 1. నీటి యాజమాన్యం :

చేపలు నిరంతరం నీటిలో నివశించే జీవులు. చేపల పెంపకంలో నీటి యాజమాన్యం ఎంతో కీలకమైనది. ఎందుకంటే నీటి గుణాలలో ఏ మాత్రం తేడాలు వచ్చినా, అవి చేపల పెరుగుదలపై ఫలితంగా దిగుబడిపై ప్రభావాన్ని చూపుతాయి. కావున రైతులు నీటి గుణాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, నిపుణుల సలహా, సూచనల మేరకు తగిన యాజమాన్య పద్ధతులను పాటించాలి. నీటి గుణాలలో కరిగిన ఆక్సీజన్‌స్థాయి, ఉదజని సూచిక మరియు నీటి పారదర్శకత అతి ముఖ్యమైనవి.



*నీటిలో కరిగిన ఆక్సిజన్ :* చేపల పెంపకంలో ఇది అత్యంత కీలకమైనది. నీటిలో దీని స్థాయి ఎల్లప్పుడూ 5 నుండి 8 పి.పి.యం.గా ఉండాలి. నీటిలో కరిగిన ఆక్సిజన్ స్థాయి 2 పి.పి.యం కంటే తగ్గినచో చేపలలో చురుకుదనం తగ్గి ఒత్తిడికి లోనవుతాయి. ఫలితంగా ఆహారాన్ని సక్రమంగా తీసుకొనక వ్యాధులకు లోను కావడం లేదా అధిక సంఖ్యలో మరణించడం జరుగుతుంది.

చెరువు నీటిలో ఆక్సిజన్ కొరతను తేలికగా గుర్తించవచ్చు. రైతులు సూర్యోదయానికి ముందుగా చెరువు గట్లపై తిరుగాడుతూ, చేపల కదలికల



SthanikaCol_March15.indd 16 31/03/15 1:31 PM





ను జాగ్రత్తగా గమనించాలి. నీటిలో ఆక్సిజన్ కొరత తీవ్రంగా ఉన్నప్పుడు చేపలు అధిక సంఖ్యలో నోరు తెరచుకొని నీటిపైకి వచ్చి, వాతావరణలోని గాలిని పీల్చుకునే ప్రయత్నం చేస్తుంటాయి. ఇలాగే ఆక్సిజన్ లేమితో బాధపడే చేపలు నీటి పరితలంలో చలాకీతనం కోల్పోయి, నీరసించి గుంపులు గంపులుగా సమన్వయం కోల్పోయి తిరుగాడుతూ వెల్లకిలా పడిపోతుంటాయి. కావున రైతులు నీటిలో ఆక్సిజన్ స్థాయిని పెంచే పద్ధతులను వెంటనే చేపట్టి జరగబోయే నష్టాన్ని వెంటనే అరికట్టుకోవాలి.

*ఉదజని సూచిక :* నీటి యాజమాన్యంలో ఉదజని సూచిక కూడా ముఖ్యమైనది. ఇది చేపల పెరుగుదలపై నేరుగా ప్రభావం చూపుతుంది. కావున చెరువు నీటిలో ఉదజని సూచిక ఎల్లప్పుడు 7.5 నుండి 8.5 వరకు ఉండేటట్లు తగిన యాజమాన్య పద్ధతులను చేపట్టాలి.

*నీటి పారదర్శకత :* ప్లవకాల ఉత్పత్తి మరియు నీటిలోని మట్టిరేణువుల వలన నీటి పారదర్శకతలో మార్పు సంభవిస్తూ ఉంటాయి. ఇది 30-40 సెం.మీ. వరకు ఉంటే మంచిది. అలాగే చేపలు సత్వర పెరుగుదలకు చెరువులో నీరు ఎల్లప్పుడు లేత ఆకుపచ్చ రంగులో ఉంటే మంచిది.

## 2. ఆహార యాజమాన్యం :

చేపలు సక్రమంగా మరియు ఆరోగ్యంగా పెరగాలంటే పెంపక కాలంలో చెరువు నీటిలో ఎల్లప్పుడూ చేపలకు సంమృద్ధిగా ఆహారం లభిస్తూ ఉండాలి. లేనిచో పెరుగుదల మందగించి, దిగుబడి తగ్గిపోతుంది. కావున రైతులు ఇందులో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆహార యాజమాన్యంలో సహజ ఆహారం అభివృద్ధి మరియు కృత్రిమ



ఆహారం ఇవ్వటం ముఖ్యమైనవి.

*సహజ ఆహారం :* చేపల సహజ ఆహారం ప్లవకాలు (ప్లాంకాన్స్). ఇవి సహజంగానే చెరువులో తయారవుతుంటాయి. చేపల సాంద్రత అధికంగా ఉన్నపుడు మరియు చేపలు పెరుగుతున్న కొలదీ, ఎరువు నీటిలో ఉత్పత్తి అయ్యే ప్లవకాల స్థాయి సరిపోదు. కావున చెరువు నీటిలో అధిక పరిమాణంలో ఈ సహజ ఆహారం ఉత్పత్తి చేయడం కోసం తగిన మోతాదులో సేంద్రీయ (పశువుల, కోళ్ళ) ఎరువులను మరియు రసాయనిక (యూరియ, సూపర్, పోటాష్) ఎరువులను నెలసరి వాయిదాల్లో వాడాలి.

*కృత్రిమ హారం :* చేపలు త్వరగా పెరిగి అధికోత్పత్తి పొందడానికిగాను అనుబంధహారంగా తాడు, పత్తి లేదా పల్లి చెక్క పిండిని మిశ్రమంగా చేసి చేపల శరీరం బరువులో 3 నుంచి 5 శాతం వరకు ఇవ్వాలి. అలాగే ప్రతి వంద కిలోల దాణాకు ఒక కిలో మినరల్ మిక్చర్‌ను కలిపి ఇవ్వడం మంచిది. చేపలకు నాణ్యమైన మేతలనే ఇవ్వాలి. ఎట్టి పరిస్థితిలోను పాడైన లేదా ముతికిన వాసన వచ్చే బూజు పట్టిన మేతలను వాడరాదు.

## 3. ఆరోగ్య యాజమాన్యం :

చెరువు నీటిలో ఒక్కోసారి ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే చేపలు అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుంది. అలాగే చేపల్లో సూక్ష్మ జీవులు (బ్యాక్టీరియ, వైరస్) లేక బాహ్య పరాన్న జీవుల వలన కూడా వ్యాధులు కలుగుతాయి. చేపల చర్మం, మొప్పలపైన ఎరుపు లేక గోధుమ, తెలుపు మచ్చలు ఏర్పడటం మరియు వాజాలు కుళ్ళిపోవడం, శరీరం ఎర్రబడటం మొదలైనవి. లక్షణాలన్నీ చేపలు వ్యాధులకు గురైనట్లు ఇవన్నియు చేపల పెరుగుదలపై ప్రభావం చూపుతాయి.

చేపల పెంపకంలో రైతులు కనీసం 15-20 రోజులకొకసారి వలతో చేపలను 'ట్రయిల్ నెట్టింగ్' చేసి ఆరోగ్యాన్ని పెరుగుదలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. అలాగే చెరువులోని అననుకూల పరిస్థితులను పరి శీలిస్తూ తగిన యాజమాన్యాన్ని చేపట్టాలి. లేనిచో ఇవి చేపల పెరుగుదల పై ప్రభావం చూపుతాయి. కావున రైతులు చేపల పెంపకంలో పై మూడు యాజమాన్య పద్ధతులను కీలకమైనవిగా భావించి శ్రద్ధ వహిస్తే, చేపల దిగుబడిన గణనీయంగా పెంచుకోవచ్చు.

*- డాక్టర్ బి.లక్ష్మమ్మ, మత్స్య శాఖ,*
*మహబూబ్‌నగర్ - 509 001*




SthanikaCol_March15.indd 17 31/03/15 1:31 PM



# ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణకు ఆధునిక సాంకేతికత

**ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలదే పైచేయి. మానవాళి సాంకేతికతకు దగ్గరవుతున్నదనేది జగమెరిగిన సత్యం. ప్రకృతి ముందు ఎవరూ అతీతులు కాదు. అలాంటి ప్రకృతి స్థితిగతులను సైతం సాంకేతిక వ్యవస్థ పసిగట్టగలుగుతోంది.**

ప్రకృతిలో వచ్చే పెనుమార్పులు మంచా? చెడా అనే విషయాలను కూడా సాంకేతికత తెలియచేస్తోంది. ముందస్తు సూచనలు, హెచ్చరికల ద్వారా ప్రజలకు సమాచార, సాంకేతిక వ్యవస్థ అప్రమత్తం చేస్తోంది. ఇటీవల కాలంలో సాంకేతికత అందిస్తున్న అద్భుత ఫలితాలు మానవాళికి ఎంతగానో మేలు చేస్తున్నాయి. భవిష్యత్‌ను సైన్స్ & టెక్నాలజీయే శాసిస్తుందనేది ముమ్మాటికీ నిజం. ప్రకృతి సిద్ధంగా ఆవిర్భవించిన గ్రహాలతో పాటు ఆధునిక మానవుడు సృష్టించిన ఉపగ్రహాలు మానవ వ్యవస్థను నడిపిస్తున్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు.



మన కంటికి కనిపించని మూడో నేత్రం అయిన ఉపగ్రహాలు అంతరిక్షంలో ఉండటం వల్లే భూమండలం మీద జీవకోటి మనుగడ సాగిస్తోంది. రోజు రోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్లే ఎన్నో అద్భుతాలను చూడగలుగుతున్నాం. అంతేకాదు భయంకరమైన ముప్పు నుంచి తప్పించుకోగలుగుతున్నాం. ఇది సాంకేతిక రంగం సాధించిన విజయంగా చెప్పుకోవచ్చు. తాజాగా ఉత్తరాంధ్ర వెన్నులో వణుకు పుట్టించిన హుదూద్ తుఫాను గురించి ప్రముఖంగా చెప్పుకోవాల్సి ఉంటుంది.

అంతరిక్షంలోన ఉపగ్రహాలు అందించిన సమాచారం కారణంగా వందలాది ప్రాణాలు నిలిచాయి. ముందస్తు హెచ్చరికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడంతో ప్రాణ నష్టం పెద్దగా జరగలేదు. రాక్షస గాలుల కారణంగా పర్యావరణం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. పచ్చని చెట్లు నేలకొరిగిపోయాయి. పంటలకు తీరని నష్టం జరిగింది.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలతో కూడిన ఉత్తరాంధ్రను నట్టేట ముంచిన హుదూద్ ఆషామాషి తుఫాను కాదు. ఈ ప్రాంత ప్రజలు కనీవినీ ఎరుగని ప్రచంఢ గాలుల వేగం గంటకు సుమారుగా 299 కిలోమీటర్లు దాటిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఉత్తరాంధ్రతో సహా తూర్పు గోదావరి, ఒడిషా ప్రజలకు భయం అంటే ఏంటో హుదూద్ చూపించింది.



SthanikaCol_March15.indd 18 31/03/15 1:31 PM

భయంకరమైన తుఫాను ఉత్తరాంధ్రను తాకుతుందని నాలుగురోజుల ముందే ఉపగ్రహం కనిపెట్టింది. అందుకనే పెనుముప్పు నుంచి ప్రజలు బయటపడ్డారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వానికి సమయం దొరికింది. బంగాళాఖాతం ఉపరితలంపై ఏర్పడిన కల్లోలాన్ని అమెరికాలోని నాసా శాటిలైట్ 'అక్వా' ముందుగా గుర్తించింది.

అక్టోబర్ 8న తీసిన ఫొటోలను భూమికి పంపించింది. తొమ్మిదవ తేదీ తెల్లవారుజామున అక్వా శాటిలైట్ తీసిన మరికొన్ని చిత్రాల్లో బంగాళాఖాతంలోని కల్లోల ప్రాంతం ఉదారంగులో ఉంది. మేఘాలపై అతి శీతలంగా ఉన్న ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 63 డిగ్రీల ఫారిన్ హీట్ ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన తాజా మార్పులను నాసా హుటాహుటిన అధ్యయనం చేసింది. మార్పుల ప్రభావం వల్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని నాసా హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికలే వేలాది మంది ప్రాణాలను కాపాడాయి.



అక్వా సహా టెర్రా శాటిలైట్ కూడా తన సేవలను అందించింది. భూ వాతావరణంలో ఉపరితలంపై వచ్చే నీటిమార్పులను గుర్తించేందుకు వీలుగా అమెరికా అంతరిక్ష కేంద్రం (నాసా) తొలిసారిగా 1999లో టెర్రా అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది. వీటికి తోడుగా మూడేళ్ళ అనంతరం 2002లో అక్వా పేరుతో మరో ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించింది, ఈ ఉపగ్రహాల్లో మోడరేట్ రిజల్యూషన్ ఇమేజింగ్ స్పెక్ట్రోరేడియో మీటరు (మోడిస్) అనే పరికరం ఉండటం వల్ల నీటి మీద మార్పులను పసిగట్టగలుగుతున్నాయి.

టెర్రా ఉపగ్రహం భూమధ్య రేఖ మీద దక్షిణం నుంచి ఉత్తరానికి ఉదయం వేళల్లో అక్వా ఉత్తరం నుండి దక్షిణానికి మధ్యాహ్నం సమయంలో తిరుగుతాయి. ఈ రెండూ ఉపగ్రహాలు కేవలం రెండు రోజుల్లో భూమిని చుట్టేస్తుంటాయి. టెర్రా, అక్వా ఈ రెండింటిలో ఉన్న మోడిస్ పరికరాలు భూమి మీద ఒకే ప్రాంతాన్ని రెండు భిన్నమైన దిశల నుంచి వేర్వేరు సమయాల్లో ఫొటోలు తీస్తాయి. ఇలా భూమి, మేఘాలు, సముద్రాలు వాతావరణంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు ఈ రెండు ఉపగ్రహాలు కనిపెడుతూనే ఉంటాయి. అలాంటి ప్రక్రియలో భాగంగానే బంగాళాఖాతంలో ఏర్పడిన హుదూద్‌ను టెర్రా, అక్వా కనిపెట్టగలిగాయి.

అక్టోబర్ 11వ తేదీ అర్ధరాత్రి నుంచి 12వ తేదీ అర్ధరాత్రి వరకు ప్రకృతి సృష్టించిన విలయతాండవానికి ఉత్తరాంధ్ర చితికిపోయింది. ముఖ్యంగా విశాఖపట్నం తీవ్రంగా నష్టపోయింది. గంటకు 299 కిలోమీటర్ల కన్నా వేగంగా వీచిన గాలులకు విశాఖ వణికిపోయింది. వందల ఏళ్ళకు పైగా వయసు కలిగిన వేలాది వృక్షాలు నేలకొరిగిపోయాయి. విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైంది. కమ్యూనికేషన్ రంగం మూగబోయింది. రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. నేవీ, ఎయిర్‌ఫీల్డ్ ధ్వంసమయింది. పరిశ్రమల్లో ఉత్పత్తి నిలిచిపోయింది.

విశాఖ సహా పరిసర ప్రాంతాల్లో జనజీవనం స్థంభించిపోయింది. హుదూద్ తీరం దాటే సమయంలో సృష్టించిన విలయతాండవానికి ఉత్తరాంధ్ర భీతిల్లిపోయింది. కేవలం విశాఖ నగరమే నాలుగు రోజుల పాటు అంధకారంలో ఉండిపోయిదంటే తుఫాను సృష్టించిన భీభత్సం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ప్రకృతి విలయ తాండవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పాఠంగా తీసుకున్నాయి. నష్ట నివారణ చర్యలు తీసుకుంటూనే భవిష్యత్‌లో ఇలాంటి విపత్తుల ఉంచి బయటపడేందుకు ఆలోచన చేస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం వల్లే నష్టం పెద్దగా లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది ముమ్మాటికీ నిజం. అదే టెక్నాలజీని సహాయక చర్యలకు ప్రభుత్వం వినియోగించింది. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ఫొటోలు తీసి పంపించే విధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. సహాయక చర్యలను కూడా శాటిలైట్ సమాచారంతోనే అందించింది.



టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు, త్వరితగతిన అందుతాయనేది మరోసారి స్పష్టమయింది. అయితే ప్రతి ఎదురు దెబ్బ మనకొక గుణపాఠం కావాలి. ఈ హుదూద్ అందించిన అప్రమత్తత గుజరాత్‌ను తాకనున్న నీలోఫర్, ఇలాగే భవిష్యత్తులో సంభవించే ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజలను, ఆస్తులను కాపాడుకునే మార్గదర్శి కావాలి.

*- జి.ఓ.ఐ*



SthanikaCol_March15.indd 19 31/03/15 1:31 PM

# బతుక్కి భరోసా – జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

నైపుణ్యం అవసరం లేని, శారీరక శ్రమతో కూడిన కూలీ పనులు చేయడానికి ముందుకు వచ్చే పేదవాళ్లందరికీ ఆయా కుటుంబానికి కనీసం 100 రోజులు ఉపాధి హామీ కల్పించడం ద్వారా దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాల బతుకు భద్రత పెంపొందించడమే ఈ పథకం ఉద్దేశ్యం.

### గ్రామీణ ప్రాంతాలలో కూలీల బతుకులకు భద్రత

- కుటుంబానికి ఏడాదిలో కనీసం 100 రోజులు పని కల్పించడం
- నైపుణ్యం అవసరం లేని పనులనే గుర్తించడం
- కూలీ పని చేయడానికి ముందుకు వచ్చే పేదవాళ్ళకు పని ఇవ్వడం. వ్యక్తిగత, ఉమ్మడి, సామాజిక, మౌలిక వనరుల అభివృద్ధి.
- కూలీ అవకాశాలు అందించడం
- వనరుల బాగుతో కూలీలు పేదల బతుకులు మెరుగుపర్చడం.

### పథకం అమలు, మన బాధ్యతలు

గ్రామీణ పేదలకు ఉపాధి హక్కుగా చట్టం చేయబడి ఫిబ్రవరి 2, 2006 సంవత్సరం నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోనికి తీసుకురాబడి ముందుగా మన రాష్ట్రంలో కరువు ప్రాంతాలు అధికంగా గల 13 జిల్లాల్లో ప్రారంభించబడి, తరువాత 2007-08 సంవత్సరం నుండి అమలుకు శ్రీకారం చుట్టబడింది.

### రాజీలేని అంశాలు - కూలీల హక్కులు

- ఉపాధి కోరిన కుటుంబాలకు సంవత్సరానికి కనీసం 100 రోజుల పనికల్పన.
- వారం లేదా 15 రోజులకొకసారి కూలీ చెల్లింపు.
- పనిచేసే చోట సౌకర్యాలు
- ఆడ, మగ తేడా లేకుండా సమాన కూలీ.





SthanikaCol_March15.indd 20 31/03/15 1:31 PM



- యంత్రాలు, కాంట్రాక్టర్లకు తావు లేకుండా కూలీలకు పని కల్పించడం.
- గ్రామ సభలో గుర్తించి, గ్రామ పంచాయితీ, మండల/జిల్లా పరిషత్ ఆమోదించిన పనులనే చేపట్టడం
- పని కోరిన 15 రోజుల్లో పని పొందకపోతే నిరుద్యోగ భృతి.
- పని ప్రదేశం 5 కి.మీ. దూరంలో ఉంటే పది శాతం అదనపు కూలీ.

పోస్ట్ ఆఫీస్ ద్వారా చెల్లింపులు, సకాలంలో కూలీ చెల్లింపు, కంప్యూటరీకరణ ద్వారా ఆలస్యం కాకుండా చెల్లింపులు జరిపి, శిక్షణల ద్వారా పథకం అమలును పటిష్టపరచటమే కాకుండా వెబ్ రిపోర్టింగ్ ద్వారా పర్యవేక్షణా విధానాన్ని మెరుగుపరుచుకోవడం జరిగింది.

మన రాష్ట్రంలో రెండు సంవత్సరాలపాటు జరిగిన పథకం అమలులో ప్రజల భాగస్వామ్యంతో, సామాజిక తనిఖీ ద్వారా పథకం అమలు, పర్యవేక్షణను మెరుగుపరుచుకొనేందుకు కృషి చేయడం జరిగింది.

కానీ, అమలులో పర్యవేక్షణా లోపం, గ్రామ పంచాయతీల వద్ద రికార్డులను నిర్వహించకపోవడం, పర్యవేక్షణ అమలులో కొన్ని చోట్ల గ్రామ పంచాయితీలను పరిగణనలోనికి తీసుకొనకపోవడం, పనుల అరమను పర్యవేక్షించి, అందుకు తగ్గట్టుగా పనులు సకాలంలో జరిగేలా వారం వారం మండల స్థాయి సమావేశాలను పటిష్ట పరుచుకొనకపోవడం, కొంతమంది పేదవారికి పథకం అందకపోవడం, మస్టరును పర్యవేక్షించకపోవడం, జాబ్‌కార్డులో వివరాలు నమోదు కాకపోవడం, పని నిర్వహించే సమయంలో సాంకేతికంగా పటిష్టమైన సహకారం అందకపోవడం, క్షేత్ర స్థాయిలో యంత్రాంగం పారదర్శకతతో వ్యవహరించకపోవడం మొదలైన సమస్యలను గుర్తించడం జరిగింది.

కాబట్టి పై అంశాలను దృష్టిలో ఉంచుకొని పథకాన్ని పటిష్టపరడానికి, అమలును సమర్థవంతంగా నిర్వహించడానికి, పథకం అమలులో, పర్యవేక్షణలో కొన్ని మార్పులు తీసుకొని రావడం జరుగుతుంది. వీటిని సమర్థవంతంగా అర్థం చేసుకొని పేదలకు ఉపాధి కల్పించడం ముఖ్య ఉద్దేశ్యంగా పరిగణించి జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీలు ఉపాధి హామీ ప్రణాళికల అమలును, పర్యవేక్షణను పటిష్టపరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అంతేకాకుండా సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, మస్టరు నిర్వహణను పటిష్ట పరుస్తూ ఉపాధి కోరుతున్న పేదలకు ఈ పథకాన్ని అందించాల్సిన గురుతర బాధ్యతత ఈ పథకం అమలులో పాలు పంచుకుంటున్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యంత్రాంగం అందరిపైనా ఉంది.

## ఉపాధి అమలులో పటిష్టత కోసం చేపట్టిన విధానాలు

### *ఉపాధి హామీ క్యాలెండర్*

ఈ క్యాలెండర్ రెండు సంవత్సరాలకు రైతులు, కూలీల సమక్షంలో



SthanikaCol_March15.indd 21 31/03/15 1:31 PM

గ్రామ స్థాయిలో తయారు చేయబడి, పంచాయతీ తీర్మానంతో మండల పరిషత్‌కు పంపించబడుతుంది. దీని ద్వారా ముందుగా రైతులకు వ్యవసాయ పనులు ఎప్పుడు ఉంటాయో గుర్తించి, అవి లేని సమయంలో లేదా తక్కువ పనులు దొరుకుతున్న సమయంలో ఉపాధి హామీ పథకం పనులు కూలీలకు కల్పించేందుకు వీలుగా ప్రణాళికలు తయారు చేసుకొనడం జరుగుతుంది.

### ప్రాజెక్టు పద్ధతి

పేద రైతుల పొలాలను సాగులోనికి తీసుకొని రావడం ద్వారా వారికి ఉపాధి కల్పించడం, ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశ్యం. 15 రోజులలో పేదలకు ఉపాధి కల్పించడం, దానితో పాటు రైతుల కమతాలలో మన్నికగల పనులు జరగడం అనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశం. 15 రోజులలో పేదలకు ఉపాధి కల్పించడం దానితో పాటు రైతుల మతాలలో మన్నికగల పనులు జరగడం అనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

కానీ, గత రెండు సంవత్సరాలుగా ఒకేసారి వందల మంది కూలీలు రావడం, అక్కడక్కడా పనులు జరగడం వల్ల పనుల నాణ్యతపై పర్యవేక్షణ కష్టతరంగా ఉంది. కూలీలు తేలిక పనులే ఎన్నుకొనడం, కొన్ని అవసరమైన పనులు చేపట్టకపోవడం వల్ల వ్యవసాయ భూములు అభివృద్ధి చెందక, సాగు చేసుకొనడానికి అనుకూలంగా మారకపోవడం జరుగుతున్నది. అందువల్ల ప్రాజెక్టు పద్ధతి ద్వారా గ్రామ పంచాయితీ తన పరిధిలో ఉన్న భూముల పరిస్థితిని బట్టి, అసైన్డ్ భూములు, పేద రైతుల భూములన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి 100 హెక్టార్ల (250 ఎకరాల) భూమిని బ్లాక్‌గా పరిగణించి ఈ క్రింది పనులను ఆ భూమి బట్టి పరి స్థితిని గుర్తించి షెల్ఫ్‌లో ఉంచుకొని, ఆమోదాలు పొంది ప్రాధాన్యతా క్రమంలో అమలు జరిగేలాగా పర్యవేక్షణ జరపాలి.

- పూర్తి భూమి అభివృద్ధి ప్రాజెక్టు (ఫెలో ల్యాండ్సులో)
- పండ్ల తోటల పెంపకం (హార్టి కల్చరు, ప్లాంటేషన్)
- మైనరు ఇరిగేషను ట్యాంకుల అభివృద్ధి
- డ్రైనేజి ట్రీట్‌మెంట్ ప్రాజెక్టు (పంట పొలాలకు సంబంధించి)
- సాగునీటి కోసం దిగుడు బావులు
- వరదను అరికట్టడానికి ప్రాజెక్టు
- అటవీకరణ ప్రాజెక్టు (అటవీశాఖ సహకారంతో)
- అడవుల సంరక్షన ప్రాజెక్టు (అటవీశాఖ సహకారంతో)
- సేంద్రీయ ఎరువుల యాజమాన్యం (ఎన్.పి.యం)
- కాలువలు, ఛానల్స్
- బయోడీజిల్ మొక్కల పెంపకం
- రోడ్ల ప్రాజెక్టు

ఎక్కడైతే పూర్తి భూమి అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందో ఆ బ్లాకులో డ్రైనేజీలైను ట్రీట్‌మెంట్ రెండవ ప్రాధాన్యతగా పరిగణించాలి.

- రాతి కట్టలు
- రోడ్ల మరమ్మత్తులు
- మట్టి, గ్రావెల్ రోడ్లు
- తూడి కాడ తీయడం, గుర్రపు డెక్క తీయడం
- గ్రామంలో సమాచార గోడ
- ఫారంపాండ్ - రివిట్‌మెంట్‌లో
- 1 మీటరు కన్నా తక్కువ ఉన్న ఫీల్డు ఛానల్స్
- ఫీడర్ ఫీల్డ్ ఛానల్స్, కాలువలలో సిల్టు తీయడం మొదలైనవి.

### కొత్త మస్టరు రోల్ (మెజరుమెంటు బుక్)

అక్టోబర్ 1 నుండి ఒక కొత్త ఐ.డి.తో హోల్‌గ్రామ్‌తో రాష్ట్ర స్థాయిలో రూపొందించబడిన మస్టర్లు ప్రాజెక్టు డైరెక్టరు ద్వారా మండలాలకు చేరుతాయి. మస్టర్లు ఎ.పి.ఓ వద్ద తాళం వేసిన ప్రదేశంలో జాగ్రత్త చేయబడతాయి. మస్టరు ఫీల్డ్ అసిస్టెంటుకు అందజేయబడి అన్ని వివరాలతో టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా మండలానికి చేసిన మస్టర్ రోల్ రిజిష్టరులో నమోదు చేయబడి ఉండాలి.

15 రోజుల లోపు మాత్రమే మస్టరును పనివారీగా ఉపయోగించాలి. సకాలంలో తిరిగి రాని మస్టర్లపై నిఘా ఉంచి పర్యవేక్షణ జరపాలి. ప్రోగ్రామ్ ఆఫీసరు, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు కనీసం 3 పని ప్రదేశాలకు ఆకస్మిక తనిఖీల ద్వారా మస్టరును పర్యవేక్షించాలి. వాడని మస్టర్లను సకాలంలో రికార్డులో రాసి భద్రపరచాలి.

మెజరుమెంటు (కొలతల పుస్తకం) బుక్ ద్వారా టెక్నికల్ అసిస్టెంట్ ఎప్పటికప్పుడు పని కొలతలు, వస్తు సామాగ్రి వివరాలు అన్నీ నమోదు చేసిన ఏ.పి.ఓ.కు మస్టరు రోల్స్‌తో పాటు అందజేయాలి. అంతేగాక మండల ఇంజనీరు జరిపిన ఎక్స్ మెజరుమెంటు వివరాలు నమోదు కాబడి ఉండాలి. మండల అభివృద్ధి అధికారి పేమెంటు చేసేముందు పర్యవేక్షణ చేసి మెజరుమెంటు బుక్‌లో పాస్ ఆర్డరు వేయాలి. 'కొలతల పుస్తకం వాచ్ రిజిష్టరు' ఏ.పి.ఓ వద్ద నిర్వహించాలి.

## సామాజిక తనిఖీ

సామాజిక తనిఖీ రిపోర్టు ఆధారంగా సూచించబడిన అంశాలపై వివిధ స్థాయిలలో సత్వర చర్యలు తీసుకొనడానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి పథకం అమలును పటిష్ట పరుచుకోవాలి.

## సాంకేతికపరమైన నాణ్యతలు

మొత్తం మేట్ దగ్గర నుండి ఫీల్డు అసిస్టెంట్‌లకు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు సాంకేతికపరమైన అంశాలపై శిక్షణలు ఏర్పాటు చేయడం జరిగింది. మండల, జిల్లా స్థాయి యంత్రాంగం సాంకేతిక నాణ్యతల పట్ల శ్రద్ధ పెట్టినట్లయితే పేద రైతుల భూమిని సాగులోనికి తీసుకువచ్చి రైతుకు జీవనోపాధి కల్పించడం జరుగుతుంది. కనుక ప్రతి క్షణం పర్యవేక్షణ జరపడం ద్వారా ఈ పథకాన్ని పటిష్టపరుచుకొని ప్రజల స్థితిగతుల మెరుగుకు, ఆహార భద్రతకు తోడ్పడదాం.

◆



SthanikaCol_March15.indd 22 31/03/15 1:31 PM

# ఇంధన పొదుపు - ఆవశ్యకత

భారతదేశంలో వినియోగమయ్యే వివిధ రకాల ఇంధనాలలో పెట్రోలు వాటా 12 శాతం కాగా, డీజిల్ వాటా 40 శాతం వరకు ఉంది. మిగిలిన విద్యుత్, కట్టెలు, కిరోసిన్, గ్యాస్, బొగ్గు మొదలైనవి.

## అధిక ధరలు, అధిక వినియోగం మరియు ప్రభుత్వంపై అధిక భారం

మనదేశ అవసరాలకు కావల్సిన పెట్రో ఉత్పత్తులలో 74 శాతం దిగుమతి చేసుకుంటూ, కేవలం 26 శాతం మాత్రమే దేశీయంగా ఉత్పత్తి చేసుకోగలుగుతున్నాం. ప్రపంచ పెట్రో ఉత్పత్తులలో మన దేశంలో ఉత్పత్తి అయ్యేది కేవలం 0.6 శాతం మాత్రమే. కానీ మన ప్రపంచ పెట్రో ఉత్పత్తులలో రెండు శాతం వినియోగిస్తున్నాం.

మనం ఇంట్లో వంటకు ఉపయోగించే 14.2 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ఉత్పత్తి వ్యయంపై దాదాపు రూ. 400 సబ్సిడీ రూపంలో ప్రభుత్వం భరించి, మనకు గృహ అవసరాలకు సప్లయి చేస్తున్నది. అలాగే ఒక లీటరు కిరోసిన్ ప్రజా పంపిణీ విధానం ద్వారా అందించడానికి ప్రభుత్వం వారు రూ. 30 పైగా నష్టాన్ని భరిస్తోంది. అలాగే లీటరు డీజిల్‌పై రూ. 17 మరియు లీటరు పెట్రోలుపై రూ. 6 నష్టాన్ని చమురు కంపెనీలు భరిస్తున్నాయి.

కనుక మనమందరమూ వంటగ్యాస్, కిరోసిన్, డీజిల్ మరియు పెట్రోలును పొదుపుగా వాడుకోవాలి. పెట్రో డీజిల్ మొదలైన ఉత్పత్తుల రేట్లు మారుతూ ఉంటాయి. కావున ఈ సబ్సిడీ అనేది సుమారుగా ఇస్తున్నారు.

## తరుగుతున్న వనరులు

మనకు నిత్యమూ చాలా అవసరమైన ఈ పెట్రోలు ఉత్పత్తులు భూమి నుండి తవ్వి తీస్తారు. వీటిని శిలాజ ఇంధనాలు (ఫాసిల్ ఫ్యూయల్స్) అంటారు. ఇవి ఇంకా 40 సంవత్సరాలు మాత్రమే ఈ విధంగా లభ్యమవుతాయి. అటు తరువాత మనము భూమిపై ఉత్పత్తి చేసుకొనే ఇంధనాలపై ఆధారపడవలసి ఉంటుంది. అనగా డీజిల్ కోసం బయోడీజిల్ మొక్కలు (జాట్రోపా, కానుగ) పెంచటం, పెట్రోలు కోసం పంచదార ఫ్యాక్టరీల నుండి వచ్చే ఇథనాల్, గ్యాస్ కోసం గోబర్ గ్యాస్ (పేడ నుండి లభిస్తుంది) మొదలైన వాటిపై ఆధారపడాల్సి వస్తుంది.

## గ్లోబల్ వార్మింగ్‌ను అదుపు చేయుటకు

శిలాజ ఇంధనాలు వాడటం వలన అధిక మొత్తంలో గ్రీన్‌హౌస్ గ్యాసెస్ విడుదలై దానివలన గ్లోబల్ వార్మింగ్ (భూమి వేడెక్కుట) ప్రక్రియ మొదలవుతుంది. భూమి వేడెక్కటం వలన అనేక ప్రకృతి వైపరీత్యాలు (సముద్రం పొంగటం, తుపానులు మొదలైనవి) కలుగుతాయి.

పంటలు కూడా దెబ్బతింటాయి. కావున ఇంధన వినియోగం వలన కలిగే కాలుష్యాన్ని తగ్గించటం చాలా అవసరం. దీనికోసం ఇంధన పొదుపు అందరూ పాటించి కాలుష్యాన్ని తగ్గించటానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలి. కేవలం మొక్కలను నాటుతూ పోవటం వలన ఈ సమస్య పరిష్కారం కాదు. 'prevention is better than Cure' అన్న సామెతను అనుసరించి కాలుష్యాన్ని జనియించకుండా చేయటానికి ఇంధన పొదుపు తప్పనసరి అని గమనించాలి.

## పర్యావరణ కాలుష్యం వలన వచ్చే వ్యాధులు తగ్గించటానికి

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం మనుష్యులకు వచ్చే 102 వ్యాధులలో 85 వ్యాధులు పర్యావరణ కాలుష్యం వలన వస్తున్నాయని తేలింది. పర్యావరణ కాలుష్యానికి ఇంధన కాలుష్యం ఒక ప్రధాన కారణం. ఇంధన పొదుపు పాటించటం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుకొని వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చును.

## విద్యుశ్చక్తి పొదుపు ఆవశ్యకత

మనం వినియోగించే విద్యుత్తులో 60 శాతం వరకు థర్మల్ స్టేషన్లలో ఉత్పత్తి అవుతోంది. ఈ ప్రక్రియలో బొగ్గును మండించుట వలన థర్మల్ స్టేషన్ల నుండి వెలువడే వాయువుల వలన వాయు కాలుష్యం ఏర్పడుతుంది. దీని వలన థర్మల్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో నివసించే వారికి అనారోగ్యాలు కలుగుతున్నట్లు సర్వేలో తేలింది. కావున విద్యుత్ ఉత్పత్తి వినియోగాన్ని తగ్గించుకోవాలి. పొదుపుగా విద్యుత్తు వాడుకోవాలి.

థర్మల్ విద్యుత్ కోసం ఉపయోగించే రాక్షసి బొగ్గు ఇంకా 90 సంవత్సరాలు మాత్రమే లభ్యమవుతుంది. అటు తరువాత ఈ పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది. తరుగుతున్న వనరులను దృష్టిలో ఉంచుకొని విద్యుత్‌ను అందరూ పొదుపుగా ఉపయోగించాలి.

## ఇంధన పొదుపు కోసం మనం ఏం చేయాలి ?

భారత ప్రభుత్వం (పెట్రోలియం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో) పెట్రోలియం కన్సర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్ అనే ఒక సంస్థను స్థాపించి దాని ద్వారా ప్రజలకు వివిధ రకాలైన పద్ధతుల ద్వారా ఏ విధంగా ఇంధనం ఆదాయ చేయవచ్చునో అనే అంశంపై శిక్షణా తరగతులను దేశమంతటా నిర్వహిస్తున్నారు.

◆



SthanikaBW_March15.indd 17 31/03/15 1:33 PM

# ఆడబిడ్డను బతుకనిద్దాం

ఆడబిడ్డలను బతుకనిద్దామని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ జాతికి పిలుపునిచ్చారు. ఆడపిల్లలను పురిట్లోనే చంపేయడం మానసిక రోగమేనని ఆవేదన వ్యక్తం చేశారు. 18వ శతాబ్దం ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కిరాతక చర్యలో భాగంగా పాలుపంచుకుంటున్న వైద్యుల తీరుపైనా మండిపడ్డారు.

దేశంలోనే అత్యంత కనిష్ట స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న హర్యానాలోని పానిపట్ జిల్లాలో 'బేటీ బచావో, బేటీ పడావో' పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఆడపిల్లను మహాలక్ష్మిగా కొలిచే దేశంలో సమాజానికి శత్రువుగా చూడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టగానే ఆడపిల్లను చంపేసే పరిస్థితులు భారతదేశాన్ని, మనల్ని 21 శతాబ్దం నుంచి 18వ శతాబ్దానికి పడేస్తాయని హితవు పలికారు.

ఈ సందర్భంగా సభకు హాజరైన ప్రజలతో ఆడపిల్లలను కాపాడుతామని, వారికి చదువు చెప్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## శ్రీ మోదీ ప్రసంగంలో ముఖ్యాంశాలు

- కొడుకుకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటమే కాక, ఆడపిల్లను పరాయి ఇంటిమనిషిగానే చూస్తున్నారు. ఈ రోగం ఒక్క హర్యానాలోనే కాదు, దేశమంతటా ఉంది.
- ఆడపిల్లలను పొత్తిళ్లలోనే చంపేసే పద్ధతి మానసిక దరిద్రానికి నిదర్శనం.
- అంతరిక్ష యాత్ర చేసిన కల్పనాచావ్లాకు జన్మనిచ్చిన హర్యానా... దేశంలోనే ఆడపిల్లల నిష్పత్తి అతి తక్కువగా రాష్ట్రం కావడం దురదృష్టకరం. కల్పనాచావ్లాలాంటి అద్భుత మహిళలెందరినో పొత్తిళ్లలోనే చంపేయడం అతి కిరాతకం.
- కొడుకులు వృద్ధాప్యంలో ఆదుకొంటారని భావించడం మిథ్య. దేశంలో గత 50 ఏండ్లలో పెరుగుతున్న వృద్ధాశ్రమాలే ఇందుకు సజీవ సాక్ష్యం.
- కొడుకులు ఉన్న ఎన్నో కుటుంబాలు సుఖంగా లేవు. కూతుళ్లతో సంతోషంగా ఉన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.

"భారతదేశ ప్రధానమంత్రి ఓ బిచ్చగాడిలా మిమ్మల్ని అర్థిస్తున్నాడు. ఆడపిల్లలకు జీవితాన్ని ప్రసాదించండి" అని ఉద్వేగభరితంగా కోరారు. ఆడపిల్లల సంఖ్య తగ్గిపోవడం దేశానికే కాదని, భవిష్యత్ తరాలకు తీరని ముప్పు వాటిల్లుతుందని అన్నారు. స్త్రీ, పురుష నిష్పత్తి సమంగా ఉంచేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా హర్యానాలో చోటుచేసుకున్న ఓ ఉదంతాన్ని గుర్తు చేశారు. "ఇదే రాష్ట్రంలో 2006లో ప్రిన్స్ అనే బాలుడు బోరుబావిలో పడిపోయాడు. సైన్యం, అధికార యంత్రాంగం 50 గంటలు కష్టపడి ఆ బాలుడిని రక్షించాయి. అప్పుడు దేశం మొత్తం బాలుడి కోసం పూజలు చేసింది. అలాంటి రాష్ట్రంలో ఆడబిడ్డలను పొత్తిళ్లలోనే చంపేస్తుండటం ఊహించరాని విషయం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రచారకర్తగా ఉండేందుకు అంగీకరించిన సినీనటి మాధురీదీక్షిత్‌కు ప్రధాని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 'సుకన్యా సమృద్ధియోజన'కు శ్రీకారం చుట్టారు. ఈ పథకంలో భాగంగా బ్యాంకు అకౌంట్లు ఉన్న పదేండ్లలోపు ఉన్న బాలికలకు వడ్డీ ఎక్కువగా ఇవ్వడంతో పాటు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపులు ఇస్తారు.

ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా స్త్రీ పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న 100 జిల్లాల్లో అమలు చేస్తారు. హర్యానాలోని 12 జిల్లాల్లో ఈ జాబితాలో ఉన్నాయి. భ్రూణహత్యలకు వ్యతిరేక కార్యక్రమ ప్రచారకర్త బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్, కేంద్ర మంత్రులు మేనకాగాంధీ, రవిశంకర్ ప్రసాద్, స్మృతి ఇరానీ, జేపీ నడ్డా హర్యానా గవర్నర్ కప్తాన్‌సింగ్ సోలంకి, రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖత్తార్ పాల్గొన్నారు.

### రోజూ 2 వేల మందిని చంపుతున్నారు: మేనకాగాంధీ

దేశవ్యాప్తంగా రోజూ 2 వేల మంది ఆడ శిశువులను పొత్తిళ్లలోనే హతమార్చుతున్నారని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి మేనకాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో స్త్రీ, పురుష నిష్పత్తి 1000 మంది బాలురకు 840 మంది బాలికలు మాత్రమే ఉన్నారని తెలిపారు. హర్యానాలోని కొన్ని జిల్లాల్లో 775 నుంచి 837 మంది బాలికలే ఉన్నారని పేర్కొన్నారు.

### ఆడబిడ్డను బరువుగా చూడటం దారుణం : మాధురీదీక్షిత్

చంద్రుడు, అంగారకుడిని మానవుడు చేరుతున్నా ఆడబిడ్డలను బరువుగా భావించడం దురదృష్టకరమని భ్రూణహత్యలు వ్యతిరేక కార్యక్రమ ప్రచారకర్త బాలీవుడ్ నటి మాధురీదీక్షిత్ అన్నారు. "మా ఇంట్లో ముగ్గురు అక్కా చెల్లెళ్లం, ఒక అన్న. మా నాన్న ఎప్పుడూ ఆడపిల్లలని తక్కువగా చూడలేదు. మా అభివృద్ధిని అడ్డుకోలేదు" అని చెప్పారు. ◆



SthanikaBW_March15.indd 18 31/03/15 1:33 PM

రాష్ట్రాలలో పేరుకుపోయిన ఫిర్యాదుల పరిష్కారం త్వరితగతిన నిర్వహించటానికి కేంద్రప్రభుత్వం నిమింపబడిన పరిపాలనా సంస్కరణల కమీషన్ రిపోర్టు ఆధారంగా రాష్ట్రాలలో లోకాయుక్త వ్యవస్థను రూపొందించటానికి సిఫార్సు చేయబడినది. అందుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తేది 01.11.1983 నుండి మలు జరగటానికి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టం 198 (చట్టం నెం. 11/1983) జి.ఓ.యం.యస్.నెం. 153 సా.ప. (5సిడి.) తేదీ 13.03.1984 ద్వారా ప్రవేశపెట్టబడింది.

### చట్టం స్వరూప స్వభావాలు

- ఈ చట్టం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టం 1983గా అమలులోకి రాబడినది.
- ఈ చట్టం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం వర్తింపబడును.
- స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన న్యాయ వ్యవస్థగా ఏర్పాటు గావించబడింది.
- రాష్ట్ర గవర్నరు, హై కోర్టు ప్రధాన నాయయమూర్తి సంప్రదింపుల ద్వారా లోకాయుక్త మరియు ఉప లోకాయుక్త పదవుల నియామకం జరుపబడును.
- ఫిర్యాదులను సులభతరంగా సత్వరమే పరిష్కరించిన చర్యను ఫిర్యాదుదారులకు తెలియపర్చటం.
- పౌరులకు ఉచిత సత్వర సేవలు అందించటం.
- న్యాయమూర్తి గానీ రిటైర్డ్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి గానీ లోకాయుక్త మరియు ఉప లోకాయుక్త న్యాయమూర్తులుగా అర్హులు.
- హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి నుండి పంపించబడిన 5 గురు ప్యానల్ సభ్యుల నుండి ఎంపిక చేయబడిన గ్రేడ్-1 జడ్జీల నుండి 1 గాని, మించి గాని ఉపలోకాయుక్త న్యాయమూర్తిగా రాష్ట్ర గవర్నరు నియామకం గావించబడును.

### అధికారాలు - విధులు

- అధికార దుర్వినియోగం ద్వారా వ్యక్తిగత లాభం పొందటానికి గానీ, ఏ ఒక్క వ్యక్తి నష్టం కల్గించటం వలన వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటం.
- అక్రమ పరిపాలన వలన రాష్ట్ర ప్రభుత్వం గానీ లేక వ్యక్తి గానీ నష్టం జరిగిన వాటికి న్యాయ పరిష్కార మార్గాలు చూపటం.
- దేశ సమగ్రతకు భంగం కలగటం మరియు అన్ని రకాల అవినీతి కేసులకు సంబంధించిన వాటిపై చర్యలు గైకొనుట.
- ప్రభుత్వం నుండి పొందవలసిన సౌకర్యాలు/లాభాలు ఇతరాల పై ఆటంకాలు/అభ్యంతరం/నష్టం కల్గిస్తే పౌరుని ఫిర్యాదులను స్వీకరించి సత్వర న్యాయ పరిష్కారం చేకూర్చటం.
- నియామకం కాబడిన లోకాయుక్త, ఉపలోకాయుక్త న్యాయమూర్తుల పదవీ కాలం కార్యలయంలో చేరిన తేదీ నుండి 5 సంవత్సరాల వరకు పదవిలో కొనసాగటానికి అర్హులు.

### చట్ట పరిధిలోకి తీసుకురాబడిన ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు

గత, ప్రస్తుత రాష్ట్ర మంత్రులు (ముఖ్యమంత్రి మినహా), శాసన, మండలి సభ్యులు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మనులు, డైరెక్టరులు, మున్సిపల్ మేయర్లు, ఛైర్మనులు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు.

# ప్రజల కోసం చట్ట పరిజ్ఞానం

ప్రిన్సిపల్ కార్యదర్శులు, కార్యదర్శులు, ప్రత్యేక కార్యదర్శులు, జాయింట్ కార్యదర్శులు, అన్ని రకాల కార్యదర్శులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు (చివరి గ్రేడ్ ఉద్యోగులు మినహా) మున్సిపల్ కమీషనర్, రెండవ, మూడవ గ్రేడ్ తక్కువ కాకుండా.

### లోకాయుక్త విచారణ అంశాలు

ప్రతి పౌరునికి సంబంధించిన అన్ని రకాల అభియోగాలను, ఫిర్యాదులు చేసిన వాటికి విచారణ జరిపి న్యాయం చేకూర్చుట.

### ఇతర ముఖ్య చట్టాలు

**1. నిర్బంద వివాహాల రిజిస్ట్రేషన్ చట్టం - 2002/2008**

***ముఖ్యాంశాలు :*** జి.ఓ.యం.ఎస్.నెం. 193, తేది: 12-05-2006 ద్వారా వివాహ రిజిస్ట్రేషన్ అధికారిగా గ్రామ పంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శిని నియమించడం జరిగింది.

వివాహం జరిగిన తేదీ నుండి 30 రోజుల లోపుగా రూ. 50 రుసుముతో వివాహాన్ని నమోదు చేసుకోవాలి. 30 నుండి 60 రోజుల లోపు 100 రూపాయల రుసుముతో నమోదు చేయించుకోవచ్చు. వధూవరులు, వారి తరుపున ఇద్దరు సాక్షులతో నమోదు చేయించుకోవాలి. నమోదు కాబడిన వెంటనే ఉచితంగా వివాహ ధృవపత్రం జారీ చేస్తారు. తదుపరి ప్రతి దరఖాస్తుకు రూ. 10.00 మరియు పేజీ 1 కి రూ. 2.00 వివాహ నమోదు విషయంలో బుద్ధిపూర్వకంగా రిజిష్టరు చేయించనిచో



SthanikaBW_March15.indd 19 31/03/15 1:33 PM

రూ. 100 పెనాల్టీ, తప్పుడు వివరాలు ఇచ్చినందుకు రూ. 1000 జరిమానా లేదా సంవత్సరం జైలు శిక్ష లేదా రెండూ విధిస్తారు. వివాహ అధికారి రిజిస్ట్రేషన్ విషయంలో విఫలమైనట్లయితే రూ. 500 జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించడం జరుగుతుంది.

గత నెలలో రిజిష్టర్ కాబడిన వివాహ వివరాలను వివాహ నమోదు మెమోరాండం డూప్లికేట్ ప్రతులలో తదుపరి నెల 30వ తేదీలోగా పై అధికారులకు సమర్పించాలి.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** బాల్య వివాహాలను, బహు వివాహాలను అరికట్టడం. మహిళల అక్రమ రవాణా నిరోధించడం. వివాహ వ్యవస్థను బలోపేతం చేయడం. ప్రభుత్వ పథకాలకు అర్హతగా సర్టిఫికెట్ జారీ చేయడం. ముఖ్యంగా విదేశాలకు వెళ్ళే సందర్భంలో పాస్‌పోర్ట్ జారీకి వివాహ నమోదు పత్రం ముఖ్యంగా పరిగణిస్తున్నారు.

### 2. సమాచార హక్కు చట్టం - 2005

***ముఖ్యాంశాలు :*** ప్రభుత్వం నుండి గానీ, ప్రభుత్వ ప్రమేయం ఉన్న సంస్థల నుండి కాని సమాచారాన్ని పొందే హక్కును ప్రతి పౌరునికీ ప్రసాదిస్తూ సమాచార హక్కు చట్టం-2005 అక్టోబర్ నుండి అమల్లోకి వచ్చింది. ప్రజ సమాచార అధికారికి లిఖిత పూర్వ దరఖాస్తు ఇవ్వాలి. లేనిచో మౌఖికంగా కూడా అభ్యర్థన చేయవచ్చు.

గ్రామ స్థాయిలో రూ. 5 మరియు ఇతర కార్యాలయాలలో రాష్ట్ర స్థాయి వరకు రూ. 10 చొప్పున ప్రతి దరఖాస్తుకు (ఐ.పి.ఓ) లేదా (డి.డి) రూపంలో కానీ ఇవ్వాలి. దరఖాస్తుదారు తిరుగు రశీదు పొందాలి.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** ప్రభుత్వ పాలనని పారదర్శకంగా నడిపించడంతో పాటు, పౌర సమాజానికి మెరుగైన సేవలను అదించడం, సమ సమాజ స్థాపననే లక్ష్యంగా పాటుపడటం. దరఖాస్తు అందిన 30 రోజులలోపు దరఖాస్తుదారునికి సమాచారాన్ని అందజేయాలి. 30 రోజులలోపు ఆశించిన సమాచారం ఇవ్వనిచో సీనియర్ హోదా కలిగిన అధికారికి అప్పీల్ చేసుకోవాలి.

### 3. బాలల ఉచిత, విద్యాహక్కు చట్టం -2009

***ముఖ్యాంశాలు :*** బాలల ఉచిత, నిర్బంధ విద్యాచట్టం, ఏప్రిల్ 1, 2010 నుండి అమలులోనికి వచ్చింది. 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత విద్యని తప్పనిసరిగా అందించాలి. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యనందించడం జరగాలి. బడి నుండి తీసివేయడం లేదా ఎక్కువ సంవత్సరాలు ఒకే తరగతిలో కొనసాగించడం, ప్రవేశ పరీక్షలు, ప్రవేశ రుసుములను నిషేదించడమైనది.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** గ్రామ పంచాయతీ పరిధిలో 0-14 సంవత్సరాల వయసు గల పిల్లలందరి రికార్డులు నిర్వహించాలి. సర్పంచ్, యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. పాఠశాల భవనం, బోధన సిబ్బంది, బోధన పరికరాలతో అన్ని మౌళిక సదుపాయ కల్పనలు కల్పించాలి. ప్రతి నెల యాజమాన్య కమిటీ సమావేశాలు నిర్వహించాలి.

### 4. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005

***ముఖ్యాంశాలు :*** గ్రామీణ ప్రాంతాలలోని నైపుణ్యం లేని కూలీలకు పనులు కల్పించి, ప్రజలకు జీవనోపాధి, భద్రత, వలసల నివారణకు పాటు పడడం, కుటుంబానికి 150 రోజులు పని కల్పించడం. పనులు కోరే వారికి 15 రోజుల లోగా పని కల్పించడం లేనిచో నిరుద్యోగభృతి చెల్లించడం పనిచేసే చోట త్రాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ కిట్, నీడ మొదలగు వసతులు కల్పించడం.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** నీటి వనరులను సంరక్షించడం వనరుల పునరుద్దరణ భూమి అభివృద్ధి పరచడం కరువు నెదుర్కొనడానికి చెట్లను, అడవులను పెంచడం సూక్ష్మ మరియు చిన్ననీటి వనరుల నిర్మాణం, అభివృద్ధి. వలసల నివారణ సమాన పనికి సమాన వేతనం.

### 5. నీరు, భూమి మరియు వృక్షాల చట్టం 2002

***ముఖ్యాంశాలు :*** ఈ చట్టం అమలు చేయడానికి జి.ఓ.యం.యస్.నెం. 224 పంచాయతీరాజ్ మరియ రూరల్ డెవలప్‌మెంట్ (ఆర్.డి.-4) తేది 15-06-2002 ద్వారా రూల్సు జారీ చేశారు.

ఈ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం మండలస్థాయిలో అథారిటీలను ఏర్పాటు చేశారు. తహశీల్దార్ ఛైర్మన్, మండల అటవీ అధికారి వైస్ ఛైర్మన్, మండల ఇంజనీర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు.

చట్టం అతిక్రమణకు రూ. 1000 నుంచి 5000 వరకు జరిమానా, చెట్టు నరికినందుకు చెట్టు విలువకు 2 నుండి 5 రెట్లు నష్ట పరిహారం, నీటి వనరులు, భూగర్భజలాల కలుషితానికి రూ. 2000 నుండి 50,000 వరకు జరిమానా లేదా 1 నుండి 6 నెలల వరకు జైలు శిక్ష లేదా రెండునూ విధించబడును.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** ప్రకృతి సిద్ధమైన సహజ వనరులు పరిరక్షణ. విచక్షణ రహితంగా ఉపయోగిస్తున్న భూగర్భ జలాలను పరిరక్షించి వాటి వినియోగాన్ని క్రమబద్ధీకరించడం. చట్టం మరియు రూల్సు అమలు కోసం రాష్ట్ర, జిల్లా మరియు మండల స్థాయిలో అథారిటీలను నియమించడం.

బోరుకు బోరుకు మధ్య దూరం కనీసం 100 మీ. ఉండేటట్లు చూడాలి. త్రాగునీటి వనరులకు 250 మీ. పరిధిలో బావులు, బోర్లు వేయరాదు. నీటిసెస్సు, భూమి వినియోగంలో మార్పులు, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు విధి, విధానాల మేరకు నడుచుకోవాలి.

### 6. ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంత పంచాయతీరాజ్ (పీసా) చట్టం 1992

***ముఖ్యాంశాలు :*** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ఆమెదిస్తూ పీసా చట్టం 1998లో షెడ్యూలు ప్రాంతాలకు వర్తింప చేస్తూ అమలులోనికి వచ్చింది. ఈ చట్టాన్ని అనుసరించి జి.ఓ.యం.యస్.నెం.-66 తేది: 24-03-2011లో రూల్సు జారీ చేసింది.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** సెక్షన్ 242 (సి) ననుసరించి గ్రామంలో ఆచారాలను అనుసరించి వివాదాలను పరిష్కరించటం. ప్రణాళికలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల అమలుకు ముందస్తు అనుమతి. నిధుల వినియోగ ధృవపత్రం సెక్షన్ 242 (ఐ) ననుసరించి మత్తు పదార్థాల వినియోగంపై నిషేదం లేదా క్రమబద్ధీకరించడం.

చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులు కల్పించడం. సెక్షన్ 242 (జి) ననుసరించి గ్రామ పంచాయతీ లేదా మండల పరిషత్ లేదా జిల్లా పరిషత్‌లకు పీసా చట్టం అమలు బాధ్యతలను అప్పగించాలి.



SthanikaBW_March15.indd 20 31/03/15 1:33 PM

### 7. జనన-మరణముల రిజిస్ట్రేషన్ చట్టం - 1969

***ముఖ్యాంశాలు :*** జనన-మరణముల రిజిస్ట్రేషన్ ప్రభుత్వ ఉత్తర్వు నెం. 276 పి.ఆర్.అండ్ ఆర్.డి. తేది 18.06.2002 ప్రకారం జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి అడిషనల్ రిజిస్ట్రార్‌గా, రాష్ట్ర అడిషనల్ రిజిస్ట్రార్‌గా, రాష్ట్ర అడిషనల్ చీఫ్ రిజిస్ట్రార్‌గా డిప్యూటీ కమీషనర్, పంచాయతీరాజ్ వ్యవహరిస్తారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ వ్యవహరిస్తారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, జనన, మరణ ధృవీకరణ పత్రం జారీ చేయాలి. జననం లేదా మరణం సంభవించిన 21 రోజులలోగా నమోదు జరగాలి. ఇంటివద్ద/ హాస్పటల్/జైల్ ఎక్కడ జననం సంభవిస్తే అక్కడే నమోదు జరగాలి.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** జనన-మరణముల రిజిస్ట్రేషన్ సక్రమముగా జరిపి, దేశ జనాభా గణాంకములు సంక్రమంగా సేకరించటానికి, పలు సందర్భాలలో గుర్తింపు ధృవీకరణకు అవకాశం, జనాభా గణాంకాల ను బట్టి ప్రణాళికలు తయారీ అమలుకు జనన మరణాలు నమోదు తప్పనిసరి. జనన మరణ ధృవీకరణ పత్రం జారీకి కనీసపు రుసుము 5 రూపాయలు చెల్లించాలి. అదే వెతకవలసిన సందర్భంలో ఒక్కో సంవత్సరానికి 2 రూపాయల అదనపు రుసుమును చెల్లించవలసి వుంటుంది.

21-30 రోజుల వరకు 2 రూపాయల అపరాధ రుసుము చెల్లింపుతో 30 రోజుల నుండి సంవత్సరం వరకు తహసీల్దారు వారి అనుమతితో, సంవత్సరం నుండి 15 సంవత్సరాల వరకు ఆర్‌డిఓ అనుమతితో, రిజిస్టర్ చేయడం జరుగును.

### 8. బాల కార్మిక నిరోధ మరియు నియంత్రణ చట్టం - 1986

***ముఖ్యాంశాలు :*** బాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని రాజ్యాంగం చేసిన ఆదేశాలు అమలులో భాగంగా వెట్టి చాకిరీతో నలుగుచున్న బాలలను కాపాడేందుకు ఈ చట్టాన్ని 1986లో తీసుకువచ్చారు.

రైళ్ళు, రైల్వే స్టేషన్లు, మందు సామాగ్రి దుకాణాలు, కబేళాలు, బీడి, తివాచి, సిమెంట్, సబ్బుల పరిశ్రమలు, బట్టల డయ్యింగ్, ఉన్ని దుస్తుల శుభ్రపరిచే పనులలో బాలలు కన్పించకూడదు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి రూ. 10,000-20,000 వరకు జరిమాన, ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరుగును.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** బాలలకు అనారోగ్యం కల్గించే కొన్ని వృత్తులలో చిన్న పిల్లలు పనిచేయకుండా నిషేధించటం, (చర్మ వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, మరణానికి, బలహీనపడే లాంటి) చట్ట ఉల్లంఘనలకు శిక్షార్హులు అవుతారు. 14 సంవత్సరాలలోపు బాల బాలికలు పనిలో ఉండరాదు. గ్రామ పంచాయతీ పరిధిలోని బాల కార్మికులను గుర్తించడం, వారిని బడిలో చేర్పించడం, వారి తల్లి దండ్రులకు అవగాహన కల్పించడం, అందుకు పురికొల్పిన వారికి శిక్షలు పడేటట్లు చేయడం గ్రామ పంచాయతీ బాధ్యత.

### 9. లింగ ఎంపిక నిషేధ చట్టం - 1994

***ముఖ్యాంశాలు :*** 1994లో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం క్రింద గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలపై నియంత్రణ కల్పించడం జరిగింది. చట్టాన్ని అతిక్రమించినట్లయితే జన్యు సలహా కేంద్రాలు, ప్రయోగశాలలు, క్లినిక్‌లు విషయంలో రూ. 10,000 జరిమాన, 3 సంవత్సరాల జైలు శిక్ష, మెడికల్ ప్రాక్టీస్‌నగర్‌కు రూ. 10,000 నుండి 50,000 వరకు జరిమాన, 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్ష.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** స్త్రీ భ్రూణ (శిశువు) హత్యలను నివారించటానికి ఏర్పడిన చట్టం. అనైతిక చర్యలను నిరోధించేందుకు నిర్ధారణ, ఎంపిక మరియు వెల్లడి చట్టరీత్యా నేరము. క్రోమోజోమ్‌ల వైపరీత్యాలు, జన్యుపరమైన వ్యాధులు, ఇతర లోపాలను గుర్తించటానికి మాత్రమే స్కానింగ్ ఉపయోగించాలి. గర్భస్థపిండం ఆడ, మగ అనేది వెల్లడించకూడదు.

### 10. గృహహింస చట్టం - 2005

***ముఖ్యాంశాలు :*** శారీరకంగా, మానసికంగా, ఆర్థికపరంగా, లైంగికపరంగా హింసించడం, బెదిరించడం, భయపెట్టడం, దౌర్జన్యానికి పాల్పడడం, ఆరోగ్యాన్ని కుంటుపరిచే చర్యలన్నీ గృహహింసకు సంబంధించినవి. అందుచే గృహహింస రక్షణ చట్టం 2005లో రూపొందించారు.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** బాధితురాలు నేరుగా గానీ, ఆమె తరపున ఎవరైనా హింస జరుగుతుంది లేక జరగబోనుంది అని కాని రక్షణ అధికారికి ఫిర్యాదు ఇవ్వవచ్చు. ఈ చట్టం అమలు పరిచే యంత్రాంగం రక్షణ అధికారి, న్యాయసేవల అధికారి, సేవలు అందించే సంస్థలు మరి యు పోలీసు అధికారులు బాధితురాలికి తప్పనిసరిగా చట్టపరమైన సహాయం అనగా ఉచిత న్యాయసేవలు, ఆర్థిక సహాయం, ఆశ్రయం అందించే సంస్థలు, వైద్య సహాయం, ఇతర సేవలు వంటి సమాచారం తెలియచేయడంనోడల్‌అధికారి ప్రధాన బాధ్యత.

మెజిస్ట్రేటు దరఖాస్తు అందిన 3 రోజులలో మొదటి వాదన వినాలి. 60 రోజులలో తుది తీర్పు వెలువరించాలి.

### 11. బాల్య వివాహ నిరోధక చట్టం - 2006

***ముఖ్యాంశాలు :*** బాల్య వివాహాలు నిరోధించటానికి ఈ చట్టం చేయబడింది. 18 సంవత్సరాలు నిండని అమ్మాయి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయి వివాహానికి అనర్హులు. బాల్య వివాహం అని రుజువైతే అందుకు ప్రత్యక్షంగా/పరోక్షంగా ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులు. 2 సంవత్సరాలు జైలు శిక్ష లేదా రూ. 1,00,000 లు జరిమానా లేదా రెండు శిక్షలూ విధించవచ్చును. బాల్య వివాహాన్ని చేయించే తల్లిదండ్రులైన, సంరక్షకులైన చట్టరీత్యా శిక్షార్హులు.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** బాల్య వివాహాలను జరిపే ఆచారాన్ని నిరోధించుట. బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాపై అవగాహన కల్పించడం, బాలల హక్కులను కాపాడటం, ప్రభుత్వానికి సహాయపడటం, జిల్లా ప్రధాన న్యాయాధికారి ఈ చట్ట పరిధిలో కేసులు విచారించవచ్చును.

1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి బాల్య వివాహాల గురించిన సమాచారాన్ని అందజేయవచ్చు.

### 12. నిర్భయ చట్టం - 2013

***ముఖ్యాంశాలు :*** ఢిల్లీ గ్యాంగ్‌రేప్ ఘటనపై భారత ప్రభుత్వం నియమించిన జస్టిస్ వర్మ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు భారత శిక్షాస్మృతి, నేర విధాన స్మృతి-1973, భారత సాక్ష్యాల చట్టం -1872లకు



SthanikaBW_March15.indd 21 31/03/15 1:33 PM

# మానవ వనరుల అభివృద్ధిలో భారత్

భారతదేశంలో మానవ అభివృద్ధి ద్వారా సమకూరే డెమోగ్రఫిక్ విభజన మనదేశానికి ఒకవరం. అదేవిధంగా ఆ అవకాశం తెలంగాణ రాష్ట్రానికి కూడా మంచి లబ్ధిని చేకూరుస్తుందని చెప్పవచ్చు. మానవవనరులకు సరియైన విద్య, ఆరోగ్యం, నైపుణ్యం అందించినపుడే మన జనాభా మనదేశ పురోభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పవచ్చును. అందుకే మన కేంద్ర ప్రభుత్వం నైపుణ్యానికి పెద్దపీట వేసింది.

2020 వరకు 300 మిలియన్ల ప్రజలకు వివిధ రంగాలలో నైపుణ్యతల శిక్షణ ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికోసం పెద్ద ఎత్తున వివిధ సంస్థల ద్వారా నైపుణ్యతకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టింది. అందుకే మన రాష్ట్రంలో నైపుణ్యంను పెంచే సంస్థలను గుర్తించి మెరుగైన శిక్షణనిచ్చేందుకు పలు సంస్థలను గుర్తించింది అందు పలు గ్రామీణ అభివృద్ధి సంబంధించిన సంస్థలు గుర్తించింది.

ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం భారతదేశంలో మాధ్యమిక టెక్నికల్ స్టాఫ్ కొరత ఉందని, ముఖ్యంగా ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, పెట్టీ టూల్ వర్కర్స్ కొరత ఉందని కనుక ఐటిఐ విద్యను మరింతగా ప్రోత్సహించాలి. మన దేశంలోనున్న మాధ్యమిక విద్యావంతులకు తగిన శిక్షణ అందించుట వలన ఎన్నో రకాల మానవ వనరులు ఉపయోగంలోకి వస్తాయనటలో వాస్తవ దూరం కాదు.

వ్యక్తి అభివృద్దే దేశాభివృద్ధిని యువతకు వున్న అద్భుతమైన సామర్థ్యాలను వెలికి తీయాలి. జాతీయ సింపుల్ సర్వే ప్రకారం వివిధ రంగాలలో పనిచేసే 470 మిలియన్ల సిబ్బందికి తగిన అర్హతలు కోరుతుంది. కేవలం 10% సిబ్బందికి మాత్రమే నైపుణ్యతలున్నాయని పేర్కొంది.

అలాగే 95% బి.ఎ ఎం.ఎ చదివిన విద్యార్థులకు పరిశ్రమలకు కావలసిన నైపుణ్యం లేదు. 75% ఇంజనీరింగ్ 1 టెక్నికల్ ఎడ్యుకేషన్ చదివిన చదివిన విద్యార్థులకు పరిశ్రమలకు కావలసిన నైపుణ్యం లేదు.

అలాగే 2011 జనాభా లెక్కల ప్రకారం 11.3 కోట్ల మంది ఉద్యోగ అన్వేషణలో ఉన్నారు. మరి 1.28 కోట్ల మంది ప్రతి ఏడాది కొత్తగా ఉద్యోగాల కోసం జాబ్ మార్కెట్‌కి వస్తున్నారు. ఇపుడు దేశంలో వున్న పరిస్థితులను బట్టీ ప్రతి ఏటా 50 లక్షల కంటే ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వలేకపోతుంది. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఏటా 5 కోట్ల మందికి శిక్షణ ఇవ్వాలి. కాని కోటి కంటే ఎక్కువ మందికి ఇవ్వలేకపోతున్నాం.

2020 నాటికి 30 కోట్ల మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇందువలన పలువురులు ఉపయోగం వస్తే దేశాభివృద్ధి ముందుకు నడుస్తుందని ఆశిద్దాం.

*- సి.ఎం.పి.*

కొన్ని మార్పులు, చేర్పులు చేస్తూ నేర చట్టం సవరణ శాసనం - 2013ను భారత ప్రభుత్వం జారీ చేసింది.

ఈ నిర్భయ చట్టం 2013 భారతదేశ మహిళలపై లైంగిక దాడుల నుండి రక్షణకు తోడ్పడుతుంది. భారత శిక్షాస్మృతి ప్రకారం నేర విచారణ, యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, లైంగిక దౌర్జన్యాలు మొదలైన వాటిపై శిక్షలు విధించే అవకాశం ఈ చట్టం కల్పించింది.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** మహిళలపై లైంగిక మరియు పాశవిక చర్యలను నిరోధించటం ఈ చట్ట ముఖ్య ఉద్దేశ్యం. ఒకే ఉద్దేశ్యంతో ఒకరు లేదా ఎక్కువ మంది వ్యక్తులు ఒక బృందంగా ఏర్పడి మరో వ్యక్తిపై లైంగికంగా దౌర్జన్యం చేయడం జరిగినప్పుడు ఆ దాడిలో పాల్గొన్న అందరిపై సెక్షన్ 376-డి క్రింద 20 సంవత్సరాలకు తక్కువ కాకుండా, జీవితకాలం వరకు పొడిగించగల కఠిన జైలు శిక్ష విధించబడును.

అంతేకాకుండా బాధితులకు వైద్యఖర్చులు, పునరావాసం క్రింద తగిన నష్టపరిహారం చెల్లించటం. 356-ఏ సెక్షన్ ప్రకారం యాసిడ్ దాడి చేయడం ద్వారా పూర్తిగా కానీ, పాక్షికంగా కానీ తీవ్రంగా బాధించడం జరిగినా, ఎవరైన వ్యక్తి ఉద్దేశ్యపూర్వకంగా అటువంటి నేరాలకు పాల్పడటం జరిగినా అటువంటి వ్యక్తులకు కనీసం 10 సంవత్సరాలు జైలుశిక్ష గరిష్టంగా జీవిత ఖైదు, 10 లక్షల జరిమాన విధించడం.

### 13. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల మరియు గిరిజన ఉప ప్రణాళిక చట్టం - 2013

***ముఖ్యాంశాలు :*** ఈ చట్టం వలన షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలు జనాభా ఆధారంగా నిధులను కేటాయించి సమర్ధవంతమైన యంత్రాంగం ద్వారా పథకాలను అమలు పరిచి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడడం. ఎస్సీ మరియు ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం ఆంధ్రప్రదేశ్ విధాన సభ 02-12-2013, విధాన పరిషత్ 11-12-2012న ఆమోదించడం జరిగింది.

***ఉద్దేశ్యాలు/లక్ష్యాలు :*** వివిధ రకాల ప్రభుత్వ శాఖల నుండి మంజూరు కాబడిన షెడ్యూల్డ్ కులాలు మరియు గిరిజనులకు కేటాయించిన నిధులు వారికి మాత్రమే ఖర్చు చేయటం దీని ముఖ్య ఉద్దేశం. ఈ చట్టం 10 సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది.

ఇందు నిధులు కేటాయింపు, ప్రభుత్వ శాఖల ముసాయిదా ఉప ప్రణాళికలు, నోడల్ ఏజన్సీల పరిశీలన మొదలైన వాటి ద్వారా అమలు జరుపబడును. రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడే 'స్టేట్ కౌన్సిల్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ & షెడ్యూల్డ్ ట్రైబ్స్' బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ఈ స్టేట్ కౌన్సిల్ సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా సమావేశమవ్వాలి.

◆



SthanikaBW_March15.indd 22 31/03/15 1:33 PM

# భారతదేశంలో మానవ హక్కులు

**భారతదేశంలో మానవ హక్కుల పరిస్థితిని వివరించే ముందు మానవ హక్కుల పుట్టుపూర్వోత్తరాల గురించి తెలుసుకోవడం మంచిది. క్రీ.శ. 1215లో ఇంగ్లాండ్ రాజు జాన్ సంతకం చేసిన 'మాగ్నాకార్టా'లో మానవ హక్కుల భావన బీజరూపంలో ఉంది. అదే మాగ్నాకార్టా ప్రపంచంలో తొలిసారి చట్టబద్ధ పాలనకు శ్రీకారం చుట్టింది. మానవ హక్కులు అనే భావనకు అంకురార్పణ చేసింది.**

అదే! 'న్యాయబద్ధమైన తీర్పు ద్వారా తప్ప మరే విధంగానూ పౌరుని స్వేచ్ఛను బందీ చేయడం, బహిష్కరించడం నిషిద్ధం' అని మాగ్నాకార్టా స్పష్టం చేసింది.

మాగ్నాకార్టాలోని మానవ హక్కుల భావన 1776లో అమెరికా స్వాతంత్ర్య ప్రకటనను, 1789లో ఫ్రెంచ్ విప్లవాన్ని మరింత పటిష్టపరిచింది. అస్థిపంజరం లాంటి మానవహక్కుల భావనకు ఇవి రెండు రక్తమాంసాలు ఇచ్చాయి. మన దేశంలోని మెజారిటీ ప్రజలు ఇప్పటికీ తమ హక్కులను అనుభవించలేని స్థితిలో ఉన్నారు. విభిన్నమైన మన సామాజిక నిర్మాణమే అందుకు ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. అందువల్ల దేశంలోని మానవ హక్కులను అంతర్జాతీయ ఒడంబడికలు, రాజ్యాంగంలోని ప్రొవిజన్లకు మాత్రమే పరిమితం చేయలేని పరిస్థితి నెలకొన్నది.

దేశంలోని మానవ హక్కుల గురించి చర్చించేటప్పుడు, సామాజిక న్యాయం ప్రస్తావనకు వస్తే వివిధ దశల్లో సాగిన సామాజిక సంస్కరణల చరిత్రను పరిగణలోకి తీసుకోకతప్పదు. రాజారామ్మోహన్‌రాయ్ నుండి అంబేద్కర్, పెరియార్ వరకు జరిగిన సంస్కరణోద్యమాలను, ఇటీవలి పరిణామాలను పరిగణనలోకి తీసుకోకతప్పదు.

రాజ్యాంగ సభలో ప్రసంగిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జనవరి 26న మనం పరస్పరం విరుద్ధమైన జీవితాల్లోకి అడుగుపెట్టబోతున్నాం. రాజకీయాల్లో సమానత్వం ఉంటుంది. అదే సామాజిక, ఆర్థిక జీవితాల్లో సమానత్వం ఉండదు. అదేవిధంగా 'ఒకరికి ఒకే ఓటు, ఒక ఓటుకు ఒకే విలువ' వంటి సిద్ధాంతాలను రాజకీయాలలో ఆమోదిస్తాం.

కానీ, సామాజిక, ఆర్థిక జీవితాల్లో ప్రతి మనిషికీ ఒకే విలువ ఇవ్వడానికి నిరాకరిస్తాం. ఇలాంటి వైరుధ్యాలతో ఎంత కాలం జీవిస్తాం? సామాజిక, ఆర్థిక జీవితాలలో సమానత్వాన్ని ఎంతకాలం నిరాకరించగలం? దీర్ఘకాలం ఈ దుస్సాంప్రదాయం కొనసాగితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడవచ్చు! సాధ్యమైనంత తొందరగా ఈ వైరుధ్యాలను తొలగించడానికి మనం ప్రయత్నించాలి. లేకపోతే, రాజ్యాంగ సభ ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ వ్యవస్థను అసమానతల బాధితులు కూలదోస్తారు" అని హెచ్చరించారు.

రాజారామ్మోహన్‌రాయ్ కూడా ఈ వైరుధ్యాలను గమనించారు. ఏ సామాజిక ఉద్యమమైనా, మతపరమైన ఉద్యమమైనా విజయం సాధించాలంటే, దానికి ప్రజల మద్దతు తప్పనిసరి అని ఆయన ఆనాడే స్పష్టం చేశారు. సతీసహగమన దురాచారాన్ని నిషేధించడానికి ఆయన సాగించిన ఉద్యమమే బ్రిటీషు పాలనలో ప్రారంభమైన మొదటి మానవ హక్కుల ఉద్యమంగా అభివర్ణిస్తుంటారు. ఆయన తన పరిశోధనలను, ఆందోళనలను ఆలంబనంగా చేసుకోకపోతే, 'సతి' నిషేధ ఉద్యమం విజయం సాధించి ఉండేది కాదు.

సతీ దురాచారంపై ఆయన ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజల్లో చైతన్యం రగిలించారు. ప్రజలకు అవగాహన కలిగించకుండా చట్టాలు చేయడం వలన ఫలితం ఉండదని ఆయన అప్పుడే గ్రమించి అమలులో పెట్టారు. మహిళలు, అంటరాని వారి విముక్తి కోసం హేతుబద్ధంగా, వైజ్ఞానికంగా ఉద్యమించాలని ఆయన నిర్ణయించారు.

మహిళల పట్ల, తక్కువ కులాల వారి పట్ల అనుసరిస్తున్న అమానుష విధానాలను ఆయన వర్ణించిన తీరు, హిందువులు ఉన్నతమైన నైతిక ప్రమాణాలు పాటించాలంటూ ఆయన చేసిన విజ్ఞప్తులు దేశంలోని ఆధునిక సంస్కరణోద్యమాలకు కూడా మౌలిక సిద్ధాంతాలను అందించాయి. సామాజిక సంస్కరణలు,సామాజిక న్యాయాలకు సంబంధించిన ఉద్యమాలు ప్రజా చైతన్యంతోనే ముందుకు సాగగలుగుతాయని, మానవహక్కుల విషయంలో కూడా ఇలాంటి చైతన్యం తీసుకురావలసి ఉంటుందని భావిస్తున్నారు.

మానవ హక్కులకు విధానపరమైన అంశాలలో భాగంగా గుర్తించాలన్న భావన స్వాతంత్రోద్యమ కాలంలోనే ఉద్భవించింది. 22 డిసెంబర్ 1927న మద్రాసులో జరిగిన భారత జాతీయ కాంగ్రెసు 42వ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. మతపరమైన, భాషాపరమైన మైనారిటీల భవిష్యత్తుకు సంబంధించిన ఓ తీర్మానాన్ని ఇందులో ఆమోదించారు. రాజకీయ హక్కులకు సంబంధించిన తీర్మానంలోని నాల్గవ భాగంలో స్వేచ్ఛా భారతంలో ఆమోదించే కొత్త రాజ్యాంగంలో సర్వసమ్మతి స్వేచ్ఛకు హామీ కల్పించడం జరుగుతుందని, కేంద్రం లేదా రాష్ట్రం చేసే చట్టాలు ఈ స్వేచ్ఛను హరించజాలవని స్పష్టంగా నిర్దేశించడం జరిగింది. ఈ తీర్మానాన్ని 1931 ఆగష్టులో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సవరించింది.

### జాతీయ మానవ హక్కుల కమిషన్ వివరణ

పౌరుల మానవ హక్కుల పరిరక్షణ పట్ల భారత ప్రభుత్వం ఎంతో ఆసక్తి చూపిస్తున్నది. ఇందులో భాగంగానే జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 1993 అక్టోబరులో ఎన్.హెచ్.ఆర్.సి. ఏర్పడింది. ఇందుకోసం ఒక నెల ముందు మానవ హక్కుల ఆర్డినెన్సును జారీ చేయడం జరిగింది. ఆ తరువాత అది మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993గా మారింది.

ఇది పూర్తిగా స్వయం ప్రతిపత్తిగల సంస్థ. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వారిని ఎన్.హెచ్.ఆర్.సి.కి ఛైర్మన్‌గా నియమిస్తారు. మరో నలుగురు సభ్యులు కూడా ఇందులో ఉంటారు. మానవ హక్కుల చట్టం 1993 సెక్షన్ 2(డీ) మానవ హక్కులను ఇలా నిర్వచించింది. 'రాజ్యాంగం, అంతర్జాతీయ ఒడంబడికలు హామీ ఇస్తున్న వ్యక్తి జీవితం, స్వేచ్ఛా సమానత్వం. పరువు మర్యాదలకు సంబంధించిన



SthanikaBW_March15.indd 23 31/03/15 1:33 PM

హక్కులను మానవ హక్కులుగా పరిగణించాలి. ఇండియాలో వీటిని కోర్టులు అమలు పరుస్తాయి. ఇక్కడ అంతర్జాతీయ ఒడంబడికలంటే అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కుల ఒడంబడిక 1996 డిసెంబర్ 16న ఐక్యరాజ్యసమితి ఆమోదించిన 'అంతర్జాతీయ ఆర్థిక, సాంస్కృతిక సామాజిక హక్కుల ఒప్పందం' వంటివి.

ఎన్.హెచ్.ఆర్.సితో పాటు రాష్ట్రస్థాయిలో మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి చట్టంలో తగు ఆదేశాలు ఉన్నాయి. అంతేకాదు, జిల్లా స్థాయిలో మానవ హక్కుల న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని మానవ హక్కుల చట్టం 1993 నిర్దేశిస్తున్నది. దేశ జనాభాలో సగం మంది మహిళలే ఉన్నారు. ఈ వాస్తవాన్ని గుర్తించి మహిళ కమిషన్ చట్టం 1990 క్రింద జాతీయ మహిళా కమిషను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా మైనారిటీ కమిషను, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమిషన్ ఏర్పడ్డాయి. ఈ కమిషన్లన్నీ సహకార స్ఫూర్తితో పనిచేస్తాయి. ఈ మూడు కమీషన్ల ఛైర్మన్‌లను, ఎన్. హెచ్. ఆర్.సి. ఛైర్మన్‌ను రాష్ట్రపతి నియమిస్తారు.

ప్రధాని నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు మేరకు ఈ నియామకం జరుగుతుంది. ఈ కమిటీలో లోక్‌సభ స్పీకరు, హోమ్ మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ సభ్యులుగా ఉంటారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వారు ఎన్.హెచ్.ఆర్.సి. చైర్మన్ పదవికి అర్హులు. మానవ హక్కుల అంశంలో నిపుణులైన వారు. అనుభవజ్ఞులైన వారిని ఇద్దరిని కమిషన్ సభ్యులుగా నియమిస్తారు. మిగిలిన ఇద్దరు సభ్యులలో ఒకరు తప్పనిసరిగా హైకోర్టు న్యాయమూర్తి అయిఉండాలి. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన లేదా పని చేస్తున్న వ్యక్తిని నాల్గవ సభ్యునిగా నియమించాలి.

సిఆర్‌పిసి 1908 క్రింద సివిల్ కోర్టుకు ఉండే అధికారాలన్నీ ఈ కమిషన్‌కు ఉంటాయి. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన కేసులను ఈ కమీషను తనకు తానే విచారణకు స్వీకరించవచ్చు లేదా మానవ హక్కుల ఉల్లంఘన సంబంధించిన కేసులను ఈ కమీషను తనకు తానే విచారణకు స్వీకరించవచ్చు లేదా మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లు కమిషన్ భావిస్తే కోర్టు అనుమతితో ఆ కేసు విచారణలో కమిషను జోక్యం చేసుకోవచ్చు. ఏ జైలునైనా సందర్శించి, తనిఖీలు జరిపే అధికారం కమిషన్‌కు ఉంది.

అంతేకాదు, పరిస్థితిని అంచనా వేయడానికి ఎవరినైనా తన ప్రతినిధిగా పంపించే అధికారం కూడా ఉంది. మానవ హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగం సమకూర్చిన లేదా అప్పటికే అమలులో వున్న చట్టంలోని రక్షణలను సమీక్షించి, వాటి సమర్థవంతమైన అమలుకు తగిన సిఫార్సు చేయగల అధికారం కూడా కమిషన్‌కు ఉంది. మానవ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందాలను అధ్యయనం చేసి, వాటి అమలుకు తగు సిఫారసులు చేస్తుంది. మానవహక్కుల రంగంలో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థలకు సంబంధించిన దాదాపు అన్ని రకాల కేసులను ఎన్‌హెచ్ఆర్‌సి విచారణకు స్వీకరిస్తుంది.

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993లోని సెక్షన్ 21 రాష్ట్ర-స్థాయి మానవ హక్కుల కమిషన్లను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తిని ఈ కమిషన్‌కు చైర్మన్‌గా నియమించాలని, హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన లేదా పనిచేస్తున్న వ్యక్తిని మరో సభ్యుడిగా నియమించాలని స్పష్టం చేస్తున్నది. మానవ హక్కుల రంగంలో నిపుణులైన మరో ఇద్దరిని కూడా కమిషను సభ్యులుగా నియమించాలని స్పష్టం చేస్తున్నది. కమిషనుకు ఒక సెక్రటరీ కూడా ఉండాలి. కమిషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అతను వ్యవహరిస్తారు.

ముఖ్యమంత్రి నేతృత్వంలో, హోంమంత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా గల ఉన్నతస్థాయి కమిటీ సిఫారసుల మేరకు రాష్ట్ర గవర్నర్ ఈ కమిషన్ అధ్యక్షుడిని సభ్యులను నియమిస్తారు. శాసనమండలి ఉన్న రాష్ట్రాలలో శాసన మండలి ఛైర్మన్, ప్రతిపక్ష నాయకుడు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.

రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో గల 2,3వ జాబితాలలో పొందుపరచిన అంశాలకు సంబంధించిన మానవ హక్కుల ఉల్లంఘన కేసులను మాత్రమే రాష్ట్రస్థాయి కమిషన్ విచారణకు స్వీకరిస్తుంది. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, హిమచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, అస్సాం, తమిళనాడు, పంజాబ్, జమ్మూకాశ్మీర్, మణిపూర్, కేరళ, ఒరిస్సా రాష్ట్రాలు మాత్రమే రాష్ట్రస్థాయి మానవ హక్కుల కమిషన్‌లు ఏర్పాటు చేశాయి. ఉత్తరప్రదేశ్‌లో మానవ హక్కుల కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన ఓ కేసు అలహాబాద్ హైకోర్టులో విచారణలో ఉన్నది.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ పనితీరు

మానవ హక్కుల ఉల్లంఘనకు సంబందించిన ఆరోపణలపై ఎన్‌హెచ్ఆర్‌సి దర్యాప్తు జరిపి, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు సిఫారసులు చేస్తున్నది. అయితే, ఇది సిఫారసులు చేయడానికి పరిమితమైంది. దీనికి క్వాసీ జ్యుడీషియల్ అధికారాలు లేవు. ఈ పరిమితి దృష్ట్యా, ఎన్‌హెచ్ఆర్‌సి ప్రభుత్వాలపై నైతిక వత్తిడిని మాత్రమే తీసుకురాగలదు. అయితే మానవ హక్కుల పరిరక్షణకు ఉద్యమం అంటూ లేకపోతే, అవి ఎందుకూ కొరగాకుండాపోతాయి.

మానవ హక్కుల కోసం పోరాడుతున్న విదేశీ స్వచ్ఛంద సంస్థలతో, అనుబంధం పెంచుకోవడం వల్ల భారత మానవ హక్కుల కార్యకర్తల్లో అవగాహన పెరుగుతున్నది. ఇప్పుడు మనదేశంలోని మానవ హక్కుల సంఘాలు కేవలం రాజకీయ హక్కుల పరిరక్షణకు మాత్రమే పరిమితం కావడం లేదు. సామాజిక, ఆర్థిక వివక్షలకు వ్యతిరేకంగా, నిరుపేదల, మహిళల, బాలల మైనారిటీల హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. వ్యక్తిగత హక్కులతో సమానంగా సామాజిక హక్కులకూ ప్రాధాన్యం పెరిగింది.

వివిధ రాష్ట్రాలలోని పోలీసు దళాలకు మానవ హక్కుల గురించి అవగాహన కలిగించడానికి ఎన్‌హెచ్ఆర్‌సి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. మానవ హక్కుల ఉల్లంఘన కేసులపై దర్యాప్తు జరిపి, వాటి కారణాలు వెలికి తీసి, తన వార్షిక నివేదికలలో వాటి వివరాలను ప్రచురిస్తున్నది. మానవ హక్కులపై వీరికి అవగాహన పెంచడానికి అనేక సెమినార్లు నిర్వహిస్తుంది. విధి నిర్వహణ సమయంలో ఉత్పన్నమయ్యే మానవ హక్కులకు సంబంధించిన సమస్యలపై చర్చించడం కోసం కమిషన్ చైర్మన్, సభ్యులు, డైరెక్టర్ జనరల్ తదితర ఉన్నతాధికారులు పోలీసు రక్షణ కేంద్రాలకు వెళ్లి నేరుగా ముఖాముఖి చర్చలు జరుపుతుంటారు.

అదేవిధంగా పారా మిలటరీ దళాల్లో మానవ హక్కులపై అవగాహన పెంచడానికి కూడా కృషి చేస్తున్నది. పారామిలటరీ దళాలకు శిక్షణకాలంలోనే మానవ హక్కుల గురించి బోధించడానికి ఒక ఉమ్మడి పాఠ్యప్రణాళికను రూపొందించింది. ఎన్‌హెచ్ఆర్‌సి సహకారంతో సైనిక



SthanikaBW_March15.indd 24 31/03/15 1:33 PM

జవాన్‌ల కోసం ఎప్పటికప్పుడు వర్క్‌షాపులు నిర్వహిస్తూ, వారికి మానవ హక్కుల ప్రాముఖ్యతను వివరించడానికి ప్రయత్నాలు జరిగాయి.

లాకప్ మరణాలు సంబంధించిన పత్రికల్లో పుంఖాను పుంఖాలుగా వచ్చిన వార్తలకు స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి లాకప్ మరణాల నిరోధానికి అనేక మార్గదర్శక సూత్రాలు జారీ చేసింది.

లాకప్ మరణాలు లేదా పోలీసు కస్టడీలో జరిగే అత్యాచారాలకు సంబంధించిన సమాచారాన్ని సంఘటన జరిగిన 24 గంటల్లో మానవ హక్కుల కమిషన్‌కు సంబంధిత ఎస్.పి నివేదించాలని, లేని పక్షంలో ఆ సంఘటనను కప్పిపుచ్చడానికి జరిగిన ప్రయత్నంగా పరిగణించాల్సి వస్తుందని స్పష్టం చేస్తూ దేశీయ వ్యవహారాల శాఖ 1993, డిసెంబర్ 14న అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాసింది.

జ్యూడిషియల్ కస్టడీలోనే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. బీహార్, కేరళ, ఒరిస్సా, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఢిల్లీలలో పోలీసు కస్టడీ మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు ఎన్‌హెచ్‌ఆర్‌సి నివేదికలను బట్టి అర్థమవుతున్నది. అస్సాం, కర్నాటక, పాండిచ్చేరీలలో ఈ సంఖ్య పెరుగుతున్నది. ఎన్‌హెచ్‌ఆర్‌సికి నివేదించాలన్న ఆదేశాలను ఖచ్చితంగా పాటించడం వల్ల ఈ సంఖ్యలో పెరుగుదల నమోదు అయి ఉండవచ్చునని అంటున్నారు. ఏమైనా జైళ్ళలో నెలకొన్న అనారోగ్యకర పరిస్థితుల వల్లనే జ్యూడీషియల్ కస్టడీలో జరుగుతున్న మరణాల సంఖ్య పెరుగుతున్నదని విశ్లేషిస్తున్నారు.

జైళ్లలోని స్థితిగతులు మెరుగుపరచాలనీ, పోలీసు యంత్రాగాన్ని ఒక పద్ధతి ప్రకారం సంస్కరించాలని మానవ హక్కుల కమిషన్ గత ఏడేళ్ళుగా ప్రశ్నిస్తున్నది. మానవ హక్కులను ఉల్లంఘించకుండా చట్టాన్ని అమలు చేసే అధికారాన్ని కట్టడి చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన మానవ హక్కుల కమిషన్ ఆ దిశగా చర్యలు చేపట్టింది.

పోలీసుల పనితీరు, వారి వ్యక్తిత్వంలో మార్పులు తీసుకురావాలని అభిప్రాయపడిన కమీషను, అందుకోసం నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసింది. అధికారంలో ఉన్న పార్టీకి 'అంగబలం'గా తాము వ్యవహరించుకూడదని, భిన్నత్వంతో కూడిన మన సమాజంలో అన్ని వర్గాల పట్ల నిష్పాక్షికంగా, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కమిషను పోలీసులకు పదే పదే హితబోధ చేస్తున్నది. పోలీసు వ్యవస్థలో ఒక క్రమపద్ధతి ప్రకారం చేపట్టాల్సిన సంస్కరణలను ఎన్‌హెచ్‌ఆర్‌సి సిఫారసు చేసింది.

◆



# అంతర్జాతీయ నేలల సంవత్సరం -2015

**ప్రపంచ ఆహార సంస్థ (ఎఫ్.ఎ.ఓ) 2015 సంవత్సరాన్ని అంతర్జాతీయ నేలల సంవత్సరంగా ప్రకటించింది. దాదాపు 805 మిలియన్ల ప్రజల ఆకలి మరియు సౌష్టిక ఆహార లోపంతో బాధపడుతున్నారు. ప్రపంచ జనాభా పెరుగుదల ఇంకా 60 శాతం ఆహార ఉత్పత్తులు పెరుగుతున్న జనాభాకు అవసరమవుతాయి.**

ముఖ్యంగా మన ఆహారం నేలపై ఆధారపడి వుంది. ఆరోగ్యవంతమైన, సారవంతమైన నేలలు అధిక పంట దిగుబడులను సాధిస్తాయి. దురదృష్టవశాత్తు ప్రపంచంలో అనేక కారణాల వలన 33 శాతం నేలలు వివిధ రూపాలలో నాటి సారాన్ని కోల్పోతూ క్షీణిస్తున్నాయి.

నేలల ప్రాముఖ్యతాన్ని, వాటి సంరక్షణకు మరియు సుస్థిరతను సాధించడానికి ప్రజలందరూ కూడా తోడ్పడాల్సిన అవసరం వుంది. ఈ 2015 సంవత్సరాన్ని అంతర్జాతీయ నేలల సంవత్సరంగా పాటించాలని ప్రపంచ ఆహార సంస్థ పేర్కొంది.

*దీని ముఖ్య ఉద్దేశ్యాలు*

- ★ పౌర సమాజం మరియు నిర్ణయాత్మక వ్యక్తులకు నేల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం.
- ★ నేల ప్రాముఖ్యాన్ని ప్రజలకు వివరించడం
- ★ నేల వనరులను సమర్ధవంతంగా సంరక్షించటం మరియు సమర్ధవంతమైన నిర్ణయాలకు మద్ధతు తెలపడం.
- ★ సుస్థిరమైన నేల యాజమాన్య పద్ధతులను ప్రోత్సహించడం.
- ★ సుస్థిరమైన వ్యవసాయ అభివృద్ధి లక్ష్యాలను పెంపొందించడం
- ★ నేల స్వభావాలు, సుగుణాల గురించి శోధించే సంస్థలకు సహాయ సహకారాలు అందించడం.

- **ఆర్. సాయికుమార్,** *రీసెర్చ్ స్కాలర్,*
*వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్*



SthanikaBW_March15.indd 25 31/03/15 1:33 PM

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 'జాతీయ ఆరోగ్యం విధానం-2015' ముసాయిదా ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించాలని సూచించడం హర్షణీయం. సూచనలను స్వీకరించడానికి ఈ ముసాయిదాను ప్రజల ముందు పెట్టడం వల్ల చర్చకు ఆస్కారం ఏర్పడింది. రాజ్యాంగం పౌరుడి జీవించే హక్కును గుర్తిస్తున్నది. ఆరోగ్య పరిరక్షణ ఇందులో భాగమే.

అంతర్జాతీయ ఒడంబడికలు, న్యాయస్థానాల తీర్పులు, వివిధ దేశాలలో పోకడలు అన్నీ ఆరోగ్య హక్కును గుర్తించక తప్పని పరిస్థితిని కల్పిస్తున్నాయి. సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలను అందుకోవాలని భావిస్తున్న నేపథ్యంలో ఆరోగ్య రక్షణకు, వైద్య వసతుల కల్పనకు చర్యలు తీసుకోవలసిందే. సూత్రప్రాయంగా ఆరోగ్య విధాన ముసాయిదా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పునాది వేస్తుంది.

# ఆరోగ్య హక్కు

ఆరోగ్యాన్ని హక్కుగా గుర్తిస్తే ప్రభుత్వం దీనిని అందించలేక పోవడం నేరంగా మారుతుంది. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం కూడా ఉంటుంది. ఆరోగ్య విధాన ముసాయిదాలో ఉన్న మరో ప్రధాన అంశం -అనారోగ్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం. పరిశుభ్రత, పోషకాహారం, పొగాకు మద్యసేవనాన్ని అరికట్టడం, కాలుష్య నియంత్రణ, మహిళలపై హింసను నిరోధించడం మొదలైన ఏడు అంశాలతో కూడిన 'స్వాస్థ్య నాగరిక అభియాన్' సామాజిక ఉద్యమాన్ని చేపట్టాలని ముసాయిదా సూచిస్తున్నది.

విద్యాసెస్ మాదిరిగా ఆరోగ్య నిధులను సేకరించాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నది. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, సూచనలు ఇవ్వాలని ముసాయిదా నిర్దేశిస్తున్నది. అయితే ప్రైవేటు రంగ విపరీత పోకడలను అరికట్టడంపై ఆరోగ్య విధాన ముసాయిదాలో స్పష్టత లేదు.

అట్టడుగు వర్గాలకు ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత. అయితే స్థోమత ఉన్నవారు ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే వారు మోసపోకుండా చూడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంటుంది. ఆరోగ్య భీమాను విస్తరింప చేయడంతో తమ బాధ్యత తీరుతుందని ప్రభుత్వం భావించకూడదు. వైద్య విద్యను గగన కుసుమంగా మార్చడం





ఈ సమస్యలకు ఒక కారణం. వైద్య విజ్ఞానాన్ని మరింత విస్తృతం చేస్తే, వైద్యం వ్యాపారంగా కాకుండా సేవారంగంగా మిగులుతుంది.

ఆయుర్వేద, హోమియోపతి వంటి వైద్య విధానాలపై కేంద్ర ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని ముసాయిదాను బట్టి తెలుస్తున్నది. వైద్య రంగంలో ఆధునిక విజ్ఞానాభివృద్ధిని ఆయుర్వేదానికి కొనసాగింపుగా అర్థం చేసుకొని రెండింటినీ మిళితం చేయాల్సింది. కానీ ఆయుర్వేదాన్ని ముతక విధానంగా, అల్లోపతిని ఆధునికతకు చిహ్నంగా మార్చారు. విజ్ఞానాన్ని ఈ విధంగా విడదీయడమే పొరపాటు. వైద్య పరిజ్ఞానాన్ని సమగ్రమైందిగా తీర్చిదిద్దకుండా పరస్పర అవగాహన లేని వైద్యులను తయారు చేయడం మంచి పద్ధతి కాదు. ముసాయిదాలో సమగ్రత దిశగా అడుగు వేయాలనే ఆలోచన వ్యక్తమైనప్పటికీ స్పష్టత లేదు.

ఆరోగ్య విధాన ముసాయిదాను అర్థం చేసుకునే ముందు క్షేత్ర స్థాయి పరిస్థితిని కూడా పరిగణలోకి తీసుకోవడం అవసరం. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ విధానాలు అమలయిన తరువాత - గ్రామీణ ప్రాంతంలో ప్రజారోగ్య వ్యవస్థ బలహీనపడ్డది. ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పైకి గొప్పగా పనిచేసినా ఆ నిధులు ప్రైవేటు ఆస్పత్రులను బలోపేతం చేయడానికి ఉపయోగపడ్డాయి.

ఇప్పుడు జిల్లా స్థాయిలో కూడా తగినంత వైద్య సదుపాయాలు ప్రభుత్వ రంగంలో లేవు. దీనికి తోడు ప్రైవేటు రంగంపై నియంత్రణ లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఆస్పత్రులు, వైద్యులు, మందుల కంపెనీలు కుమ్మక్కు కావడం వల్ల పేదలు అనవసరంగా శస్త్ర చికిత్సల పై వ్యయం చేయవలసి వస్తున్నది.

సహజంగా జరిగే ప్రసవానికి బదులు శస్త్ర చికిత్స చేయడం, అనేక మంది మహిళలకు అవసరం లేకున్నా గర్భసంచి తీసివేయడం వంటి ఈ వికృత పోకడల దుష్ఫలితాలే. ఈ పరిస్థితిని చక్కదిద్దాలంటే తగిన నియంత్రణా వ్యవస్థ ఉండాలి. స్వీయ నియంత్రణ వల్ల మార్పు సాధ్యమే. ఆ దిశగా కొన్ని ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇప్పటి పరిస్థితుల్లో ప్రభుత్వం పటిష్టమైన నియంత్రణ విధానాన్ని అవలంబించడం అవసరం.

ప్రభుత్వం సదుద్దేశంతో, సమర్థవంతంగా వ్యవహరించినప్పుడు నియంత్రణ చక్కగా సాగుతుంది. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టపరచడం, మంచి నీటి వసతి కల్పించడం, పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం వంటి కనీస బాధ్యతను ప్రభుత్వాలు పటిష్టపరిస్తే చాలా వరకు ఆరోగ్య హక్కును పరిరక్షించినట్టవుతుంది. ◆



SthanikaBW_March15.indd 26 31/03/15 1:33 PM

# వాణిజ్య పరంగా వాము సాగు భేష్

**వాము మన దక్షిణ భారతదేశంలో ఇటీవల కాలంలో బాగా ప్రాచుర్యం పొందిన పంట, మంచి మార్కెట్, సాగు సమస్యలు తక్కువ మరియు మన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పండించడానికి అనువుగా ఉండటంతో రైతులు దీనిపై మొగ్గు చూపుతున్నారు.**

వాములో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. వాము ఎపిఎసి కుటుంబానికి చెందినది. దీనిలో థైమల్ అనే ఔషధం జీర్ణ వ్యవస్థ మీద బాగా పని చేస్తుంది. ఇది యాంటీ బ్యాక్టీరియల్‌గా మరియు యాంటి ఫంగల్‌గా కూడా పని చేస్తుంది.

ఇందులో ఫైబర్, మినరల్స్, విటమిన్‌లు మరియు యాంటీ ఆక్సిడెంట్‌లు మెండుగా ఉంటాయి. అందుకని దీన్ని ఆయుర్వేదం మరియు యునాని వైద్యంలో విరివిగా వాడుతారు. వాము జలుబు, దగ్గుకి బాగా పనిచేస్తుంది. అంతేకాకుండా దీనిని బిస్కట్‌లు, సూప్స్, సాస్, ఫ్లైవర్డ్ డ్రింక్స్‌లో ఎక్కువగా వాడతారు.



వాము చల్లని వాతావరణం, మంచు ప్రదేశాల్లో ఎక్కువగా పెరుగుతుంది. ఇలాంటి వాతావరణం వాము పెరుగుదలకు అనుకూలం. వాముని వర్షాధారం పంటగా సాగు చేయదలిస్తే నల్లరేగడి నేలలు అనుకూలం. నీటి పారుదల క్రింద సాగు చేయదలిస్తే తేలికపాటి నేలలు కూడా అనుకూలం.

అధిక ఆమ్ల, క్షార నేలలు, నీరు నిలువ ఉండే నేలలు అనుకూలం కావు.

**రకాలు** : వాలం సెలక్షన్ -1, పంటకాలం 150-160 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరాకు 5 క్వింటాళ్ళ దిగుబడి ఇస్తుంది.

నేల తయారు చేసుకునేటప్పుడు ఎకరాకు 4-5 టన్నుల పశువుల ఎరువు వేసి బాగా కలయ దున్నాలి. పంటకు ముందు పచ్చిరొట్ట ఎరువులు పెంచి దున్నడం వలన మంచి ఫలితం ఉంటుంది.

ఎకరాకు ఒక కిలో విత్తనం అవసరం ఉంటుంది. విత్తనాన్ని 1 గ్రా కార్బండైజిమ్‌తో కలిపి విత్తన శుద్ధి చేసుకొని 1:5 నిష్పత్తిలో ఇసుకతో కలిపి గొర్రుతో 3-4 సెం.మీ. లోతులో ఎదపెట్టాలి. సాలుకి సాలుకి మధ్య 60 సెం.మీ. ఎడం ఉండాలి. మొలక రావడానికి 2 వారాలు పడుతుంది. కాబట్టి అవసరాన్ని బట్టి తేలికపాటి తడి ఇచ్చి మొలక సరిగా వచ్చేలా చూసుకోవాలి. మొక్కలు ముడుఆకుల దశలో ఉన్నప్పుడు మొక్కకి మొక్కకి మధ్య 20 సెం.మీ ఉండేలా వత్తు తీసుకోవాలి.





**ఎరువులు** : ఎకరాకు 15 కేజీల యూరియా, 100 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కేజీల యూరియా మరియు పొటాష్ వేసుకోవాలి.

**అంతరకృషి** : విత్తిన తర్వాత ప్రతి 30 రోజుల వ్యవధిలో కలుపు తీయించుకోవాలి, గొర్రుతో అంతరకృషి చేసి గుంటక తోలాలి. నీటి వసతి ఉన్నట్లు ఉంటే ప్రతి 15 రోజులకు ఒకసారి తడి ఇవ్వాలి.

**కోతలు / పంటకాలం** : ఈ పంట 140-160 రోజుల్లో కోతకు వస్తుంది. గింజలు గోధుమ రంగులోకి మారి పరిపక్వ దశకు వచ్చినపుడు గింజ రాలకుండా మొక్కలను కోసి పొలంలోనే 2-3 రోజులు ఎండబెట్టి నూర్చుకోవాలి. ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

## సస్యరక్షణ చర్యలు

**పేనుబంక** : ఇవి గుంపులుగా, చిన్నవిగా ఉండి కాండంపై, ఆకుల క్రింద చేరి రసం పీలుస్తాయి. వీటి నివారణకు ఫ్లైడ్, 3 గ్రా మందును 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. ఇమిడక్లోరిఫిడ్ 17.8 మందుని 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఎర్రనల్లి** : ఇవి ఆకు అడుగుభాగాన చేరి రసం పీలుస్తాయి. దీని నివారణకు ఓ మైట్ అనే మందును 2-3 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. డైకోఫల్ అనే మందు 5 ఎం.ఎల్/లీటరు నీరు.

**తామర పురుగులు** : ఇవి రసం పీల్చడం వలన ఆకులు పైకి ముడుచుకొని పోతాయి. వాటి నివారణకు ఫిప్రోనిల్ 2ఎంఎల్ లేదా డైమిథోయేట్ 2 లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

**లీఫ్ మైనర్** : ఒక రకమైన ఈగల లార్వాలు ఆకులను తొలిచి వేయడం వలన ఆకులపై తెల్లటి చారలు ఏర్పడుతాయి. నివారణకు వేపనూనె 5 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బూడిద తెగులు** : ఈ తెగులు ఆశించినపుడు ఆకులపై తెల్లటి బూడిద చల్లినట్లు మచ్చలు ఏర్పడుతాయి. దీని నివారణకు కెరాథేన్ 1 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**ఎండు తెగులు** : ఎండు తెగులు ఆశించినప్పుడు మొక్కలు మరియు వేళ్ళు వడలి ఎండినట్లు కనిపిస్తాయి. వేళ్ళు నల్లగా ఎండినట్లు ఉంటే అది ఎండు తెగులుగా నిర్ధారించుకోవచ్చు. దీని నివారణకు 3 గ్రా కాపర్ ఆక్సిక్లోరైడ్‌ని నీటిలో కలిపి వేరు దగ్గర తడిసేలా పాదుకోవాలి.

పైన పేర్కొన్న విధంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి మరియు రాబడి పొందవచ్చు.

*- ఎ. రాజగోపాల రెడ్డి,*
*- టి. వేణుమాధవ్*
*- జి. సత్యనారాయణ రెడ్డి*
*- ఎ. శంకర్*



SthanikaBW_March15.indd 27 31/03/15 1:33 PM

# పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్య రక్షణ

శారీరకంగా, మానసికంగా ఎలాంటి అవలక్షణాలు లేకుంటే ఆరోగ్యంగా ఉన్నట్లే లెక్క. పర్యావరణం, మానవ ఆరోగ్యం ఒక దానితో ఒకటి సంబంధం కలిగి ఉంది. మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే తన పరిసరాల ప్రభావం ఎంతో ఉంటుంది. స్థానికంగా ఆరోగ్యకర వాతావరణం నెలకొల్పితేనే భౌగోళిక ఆరోగ్యం గురించి మనిషి ఆలోచించగలడు.



ప్రజలు ఆరోగ్యంగా ఉంటే అనుకున్నది సాధించగలరు. ఉత్పత్తులు మెండుగా చేయగలరు. అ భూమిపై ఆధారపడి నివసించే వారికి నీరు, గాలి, ఆహారం, నివాసం కావాలంటే ఆరోగ్యకర పర్యావరణం కావాలి. అనారోగ్య పరిస్థితులు ఉత్పత్తిని తక్కువ చేస్తాయి. ఈ చర్య పర్యావరణ వినాశనానికి ఒత్తిడి కలుగచేస్తుంది. మానవుడు జీవించేందుకు గాలి ప్రధానమైనది.

ఇది కలుషితం కావడంతో కాలుష్య కారకాలైన వాయువులు, సూక్ష్మజీవులు, దుమ్ము, ధూళి మొదలైనవి శరీరంలోకి ప్రవేశించి శరీరరక్షణ వ్యవస్థను నెమ్మదిగా దిగ జారుస్తుంది. అందువల్ల రోగనిరోధక శక్తి తగ్గి అనేక రకాల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, హృదయ సంబంధ వ్యాధులు వస్తున్నాయి. ప్రతి మనిషికి సగటున రోజుకు 15 కిలోల గాలి అవసరమవుతుంది. నీరు, ఆహారం లేకుంటే కొంత కాలం జీవించగలం కానీ, గాలి లేకుంటే కొన్ని నిముషాలు కూడా జీవించలేము.

కలుషిత గాలి శిశువుల నుండి వృద్ధుల వరకు రోగాలను కలిగిస్తాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న శిశువులు, వృద్ధులు, గర్భస్థ శిశువులపై గాలి కాలుష్య ప్రబావం ఎక్కువగా ఉంటుంది. పరిశ్రమలు, రవాణా వ్యవస్థలు, వ్యవసాయం, గృహ సంబంధ పనులవల్ల గాలి విపరీతంగా కలుషితం అవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం కోట్లాది ప్రజలు అపాయకరమైన సల్ఫర్‌డైయాక్సైడ్ గాఢతలకు, సూక్ష్మాతి సూక్ష్మమైన ధూళికణాల వలన హద్దులు దాటిన ప్రమాదాలకు గురి అవుతున్నారు.

గృహాలలో వంటచెరకు, పిడకలు, బొగ్గు మొదలగు ఇంధనాలు వాడడం వల్ల ఇండ్లలో గాలి ఆడడానికి సరియైన వ్యవస్థ లేనందువలన అభివృద్ధి చెందుతున్న దేశాలలో స్త్రీలు, పిల్లలు అధిక గాలి కాలుష్యానికి గురి అవుతున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రతి వ్యక్తికి రోజుకు 40 నుంచి 50 లీటర్ల నీరు అవసరముంటుంది. త్రాగడానికి, గృహసంబంధ, వ్యక్తిగత అవసరాలకు అవసరమయ్యే ఈ నీరు చాలామంది ప్రజలకు అందుబాటులో లేదు. కొన్ని దేశాలలో నీరు మోసుకుని నడిచి వెళ్లేందుకే ఎక్కువ సమయం కేటాయించ వలసి వస్తోంది.

కొన్ని చోట్ల ఆరోగ్యకరమైన నీరు లభించడం కష్టమవుతోంది. నాణ్యమైన నీరు సరఫరా చేయడం ఎంతో ముఖ్యం. శుభ్రపరచని నీరు డయేరియా వంటి వ్యాధులకు దారితీస్తుంది. కలుషిత నీటిలోని వివిధ వ్యాధికారక క్రిములు జ్వరాలు, అంటువ్యాధులు, రక్తక్షీణత, కామెర్లు మొదలగు వ్యాధులు వచ్చే అవకాశాన్ని కలిగిస్తాయి.

◆


## FORM IV

Statement about ownership and other particulars of the **'Sthanika Palana' Telugu Monthly.** Hyderabad as required under rule 8 of the Registration of News Paper (Central) Rules, 1956.

| | | |
|---|---|---|
| 1. | Place of Publication | : Hyderabad |
| 2. | Periodicity of Publications | : Monthly |
| 3. | Printer's Name | : CAXTON OFFSET PRIVATE LIMITED HYDERABAD |
| | Whether citizen of India ? | : Yes |
| | Address | : AMR-APARD, Rajendranagar, Hyderabad-30, Rangareddy Dist. (TELANGANA) |
| 4. | Publisher's Name | : **Smt. ANITA RAMACHANDRAN,** I.A.S. on behalf of Commissioner, AMR-APARD |
| | Whether citizen of India ? | : Yes |
| | Address | : Andhra Pradesh Academy of Rural Development Rajendranagar, Hyderabad-30, Rangareddy Dist. (AP.) |
| 5. | Editor's Name | : **Smt. ANITA RAMACHANDRAN,** I.A.S. on behalf of Commissioner, AMR-APARD |
| | Whether citizen of India ? | : Yes |
| | Address | : AMR-APARD, Rajendranagar, Hyderabad-30, Rangareddy Dist.(Telangana) |
| 6. | Name & Address of individuals who own the Newspaper | : COMMISSIONER (FAC) Andhra Pradesh Academy of Rural Development Rajendranagar, Hyderabad-30, Rangareddy Dist.(AP.) |

I, **Smt. ANITA RAMACHANDRAN**, IAS hereby delcare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 01-03-2015 Sd/- **Smt. ANITA RAMACHANDRAN** (Publisher)





SthanikaBW_March15.indd 28 31/03/15 1:33 PM

# త్రాగు నీటి సరఫరా గ్రామసభ పై ముసాయిదా ప్రతి

సాధారణంగా గ్రామ పంచాయితీలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికల రూపకల్పన, అమలు విషయంగా గ్రామసభలను ఏర్పాటు చేయడం, గ్రామసభ ఆమోదం పొందడం పరిపాటి.

ఈ నేపథ్యంలో గ్రామ పంచాయితీ స్థాయిలో త్రాగునీటి సరఫరా సమర్థవంతంగా, సాఫీగా, నిరంతరం కొనసాగాలంటే, త్రాగునీటి సరఫరా పథకాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో గ్రామ ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి, అందుకై గ్రామసభను ఉద్దేశించి గ్రామసభకు అధ్యక్షునిగా వ్యవహరించే వ్యక్తి (సాధారణంగా సర్పంచ్/ఉపసర్పంచ్) తగు విధంగా తన సందేశాన్ని ఇవ్వవలసి ఉంటుంది. దీని కోసం ఏ ఏ అంశాలను, ఏవిధంగా ప్రజల ముందుంచి సత్ఫలితాలను పొందవచ్చునో, ఆలోచించి, ఈ సందేశం తయారు చేయడమైనది. ఇది ఒక నమూనా మాత్రమే.

*ప్రియ జనులారా!*

మన గ్రామ పంచాయితీ పరిధిలోని అన్ని ఆవాస గ్రామాలకు త్రాగునీటి సరఫరా పథకాల రూపకల్పన, వాటి అమలు, నిర్వహణ బాధ్యతలను మన గ్రామ పంచాయితీ నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ముందుగా, త్రాగునీటి ప్రాధాన్యత గురించి మాట్లాడుకుందాం. మానవ శరీరంలో 70% నీరే అన్న విషయం మనందరికీ తెలిసిన విషయమే, మానవులమైన మనం, జంతువులు, మొక్కలకు నీరే జీవనాధారం, వాటికి తోడు వ్యవసాయం, పరిశ్రమల అవసరాలకు నీరు చాలా పెద్ద మొత్తంలో వినియోగిస్తున్నాం.

ఈ పరిస్థితులలో మనకు మనం ప్రశ్నించుకోవలసినది ఎంత నీరు మనకు అందుబాటులో ఉంది? ప్రస్తుతం మనం నీటి అవసరాలు ఏ మేరకు ఉన్నాం? నీటి అవసరాలు భవిష్యత్‌లో ఏ మేరకు పెరగవచ్చు?



ఈ ప్రశ్నలను జవాబులు వెదికేముందు మనం గుర్తించు కోవలసిన అంశం భూమి మీద లభ్యమౌతున్న తాగునీటి మొత్తాన్ని మనం మార్చలేం. అది మొత్తంనీటిలో కేవలం 1% కన్నా తక్కువే. నీటి అవసరాలు మాత్రం రోజు రోజుకూ పెరుగుతూ ఉన్నాయనేది జగమెరిగిన సత్యం. అందుకే, మనం మనకు అందుబాటులో ఉన్న త్రాగునీటి వనరులను, సరఫరా వ్యవస్థలను, వినియోగ స్థితిగతులను సమర్థవంతంగా నిర్వహించుకోవాలి.

మనందరం గమనించాల్సిన విషయమేంటంటే, మనం త్రాగునీటి సరఫరా విషయంగా కొన్ని ఇబ్బందులను ఇప్పటికీ ఎదుర్కొంటూనే ఉన్నాం.

- ★ సరిపడా నీరు రాని పరిస్థితి
- ★ అడపాదడాపా సరఫరాలలో కలిగే అంతరాయాలు
- ★ నీరు కలుషితానికి గురికావడం
- ★ గృహాలకు దగ్గరగా నీరు పొందలేని పరిస్థితి.

పై కారణాల వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం.

- ★ సరిపడా నీరు త్రాగకపోవడం వలన ఆరోగ్యం పై దుష్ప్రభావాలు కలగడం
- ★ కలుషిత నీరు త్రాగడం వలన వ్యాధుల బారిన పడడం, ఫలితం శారీరకంగా, ఆర్థికంగా నష్టపోవడం.
- ★ దూర ప్రాంతాలనుండి నీరు తీసుకురావలసి రావడం వలన ముఖ్యంగా మహిళలు / బాలికల పై పని భారం పెరగడం, చదువులు/అభివద్ధిలో వెనకబడి ఉండడం.
- ★ పబ్లిక్‌టాప్‌ల వద్ద పెద్ద పెద్ద క్యూలు కట్టడం వలన విలువైన సమయం, సామర్థ్యాలు వృథాకావడం మనం చూస్తూనే ఉన్నాం.

వీటన్నింటికీ మూల కారణాలు ఏమిటి? అని పరిశీలించుకుంటే కొన్ని వ్యవస్థాగత కారణాలు కాగా, మరికొన్ని పరిపాలనా పరమైన కారణాలు, ఇంకొన్ని నిర్వహణపరమైన కారణాలు అన్నింటికీ మించి మన బాధ్యతా రాహిత్యం అనే చెప్పుకోవాలి, కారణాలు పరిశీలిస్తే విషయం మనకే అర్థమౌతుంది.

- ★ త్రాగునీటి సరఫరా వ్యవస్థలను సరిగా నిర్వహించకపోవడం



SthanikaBW_March15.indd 29 31/03/15 1:33 PM

మొదటిదనే చెప్పాలి. త్రాగునీటి వనరుల వద్ద పరిశుభ్రత పాటించకపోవడం, నిల్వట్యాంకులను శుభ్రం చేసుకోక పోవడం, విడిభాగాలను నిల్వ ఉంచుకోకపోవడం ముఖ్యంగా చెప్పుకోవచ్చు.

★ గ్రామ పంచాయితీ/వి.డబ్ల్యు.ఎస్.సి లు త్రాగునీటి సరఫరా, నిర్వహణకు అవసరమైన సంఖ్యలో మానవ వనరులను/ సిబ్బందిని కలిగి ఉండకపోవడం (పంప్ ఆపరేటర్, మెకానిక్, ప్లంబర్ మొదలగువారు) మరో ముఖ్య కారణం.

★ చాలా గృహాలలో అనధికార నల్లా కనెక్షన్లు, పిట్ టాప్స్ ఉండడం, మోటర్లతో నీరు లాగి వేయడం, పైపుల ద్వారా తోటలకు నీరు పెట్టడం, ఆన్/ఆఫ్ లేకపోవడం, పైపులైన్లు పగలగొట్టడం వంటి కారణాలు గమనిస్తూ ఉన్నాం.

★ సకాలంలో నీటి శాంపుల్స్ సేకరించడంలో, వాటి నాణ్యతా పరిశీలనలో అలసత్వం ప్రదర్శించడం.

★ నిరంతరం తగు మోతాదులో క్లోరినేషన్ చేయకపోవడం, గ్రామస్తుల నుండి క్లోరినేషన్ పట్ల వ్యతిరేఖత - వ్యక్తం కావడం.



★ నీటి వనరులు, సరఫరా పాయింట్ల వద్ద చేసే కొన్ని చర్యల వల్ల అపరిశుభ్రత తాండవించడం.

★ నీటి బిల్లులు సకాలంలో చెల్లించడపోవడం, రాని బకాయిలు ఉండడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కోవడం.

★ గ్రామ స్థాయిలో, గృహస్థాయిలో వాననీటి / వృధానీటి సంరక్షణ పద్ధతులు అమలు పరచకపోవడం వంటి కారణాలను ముఖ్య కారణాలుగా చెప్పుకోవచ్చు.

ఈ పరిస్థితులను అధిగమించేందుకు గ్రామ పంచాయితీ ఏమి చేయబోతున్నదీనేది మీకు తెలియ చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అందుకే మనందరం కలిసి ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుందాం. సాంకేతిక నిపుణుల సలహా, సంప్రదింపులతో మన గ్రామ పంచాయితీకి సంబంధించి గ్రామాల వారీ -

★ నీటి నాణ్యతను కాపాడుకునేందుకు గాను శానిటరీ సర్వే నిర్వహించడం ద్వారా ఒక నీటి నాణ్యతా ప్రణాళికను రూపొందించుకోని, అమలుపరుద్దాం.

★ నీటి లభ్యతను పెంచేందుకుగానూ వాన నీటి సంరక్షణకు/ నీటి వనరుల పరిరక్షణకు అనువైన ప్రదేశాలను, కట్టడాలను గుర్తించి గ్రామస్థాయిలో ప్రణాళికలను సిద్ధంచేసి, అమలు పరచడంతో పాటు గృహస్థాయిలో వాననీటి సంరక్షణకు అవసరమైన కట్టడాలను స్వచ్ఛందంగా నిర్మించుకుందాం.

★ ఇప్పటికే అమలులో ఉన్న త్రాగునీటి సరఫరా వ్యవస్థల సమర్థవంతమైన నిర్వహణకు ఎవరు? ఎప్పుడు? ఎలా? ఎక్కడ? ఏమేమి నిర్వహించాలనే ప్రణాళికను తయారుచేసుకోని అమలు పరచుకోందాం.

★ భవిష్యత్ అవసరారను కూడా దృష్టిలో ఉంచుకొని నీటి వనరుల సమీకరణకు ప్రణాళికలను సిద్ధం చేసుకోందాం. సేవల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకొని, అమలు పరచుకుందాం.

★ ఈ దిశలో గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీని బలోపేతం చేసుకుందాం.

★ గ్రామస్థాయిలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలు అంటే, గ్రామ నడక, సర్వేలు, మాపింగ్, సమావేశాలు మరియు సభలలో అందరం స్వచ్ఛంధంగా పాల్గొందాం. ప్రతి కార్యక్రమాన్ని నిశితంగా గమనిస్తూ లోటుపాట్ల నివారణకు విలువైన సూచనలను అందిద్దాం.

★ చివరిగా మనమందరం గ్రామ పంచాయితీకి చెందిన బాధ్యాతాయుతమైన పౌరులుగా ఈ క్రింది బాధ్యతలను మనస్ఫూర్తిగా, కృత నిశ్చయంతో నెరవేర్చేందుకు ప్రతిజ్ఞ చేద్దాం:

★ నీటి కుళాయి రుసుమును విధిగా చెల్లిస్తాం.

★ నీటిని ఒక్క చుక్క కూడా వృధ్లాపోనివ్వం.

★ గృహస్థాయిలో పైపులైను లీకేజీలు లేకుండా, ఆన్/ఆఫ్ ఉండేలా జాగ్రత్త వహిస్తాం.

★ ఇంటిలో నీటి కుళాయి/నిల్వ ట్యాంకుల వద్ద శుభ్రంగా ఉంచుకుంటాం.

★ వీధికుళాయిలు, చేతి పంపులు, ట్యాంకుల వద్ద పరిశుభ్రతకు భంగం వాటిల్లే విధంగా మనలో ఎవరూ వ్యక్తిగత/కుటుంబ పనులనూ నిర్వహించం.

★ త్రాగునీటికి సంబంధించి మన దృష్టికి వచ్చిన అంశాలను వెంటనే వి.డబ్ల్యు.ఎస్.సి/ గ్రామ పంచాయితీ దృష్టికి తీసుకువెళ్తాం.


★ గృహస్థాయిలో నీటి సంరక్షణకు కావలసిన ఏర్పాట్లు చేసుకుంటాం. (ఇంకుడుగుంతలు వంటివి).

ఇవన్నీ అమలుచేయడం ద్వారా మనందరికి అవసరాలను సరిపడా త్రాగునీరు, అందునా స్వచ్ఛమైనది, భవిష్యత్ తరాలకు కూడా అందుబాటులో ఉంటుంది. ఇలా మన గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంలా తీర్చిదిద్దుకుందాం.


- ఎ.నాగేశ్వర రావు
*నీరు మరియు పారిశుధ్య శాఖ*
*ఎ.యం.ఆర్. అపార్డ్*




SthanikaBW_March15.indd 30 31/03/15 1:33 PM



# యాచకుడిని రైతుగా మార్చిన ఉపాధి హామీ

**చు**ట్టూ కరవు. వర్షాలు లేవు, వ్యవసాయం లేదు, పంటలు లేవు, బతకడానికి పనులు లేవు. ఇద్దరు పిల్లలతో, భార్యతో ఎట్లా బతకాలో యాదగిరికి అర్థం కాలేదు.

ఉన్న ఊరుని వదిలేసి పట్టణం వైపు పొట్ట చేత పట్టుకొని పోయాడు. అక్కడా అతనికి పని దొరక లేదు. ఎక్కడైనా పనులున్నప్పటికీ యాదగిరికి మాత్రం అవకాశం దొరికేది కాదు. కారణం అతడు వికలాంగుడు.

అతనేం పని చేయగలడని పనివ్వడానికి ఎవరూ ఆసక్తి చూపేవారు కాదు. అంగవైకల్యం అతడి ఉపాధికి శాపమయింది.

ఇక చేసేది లేక ఆకలిని చంపుకోలేక ఇంటింటికీ తిరిగి భిక్షం ఎత్తుకోసాగాడు.

కానీ అలా ఏ పని చేయకుండా ఇతరుల ముందు ఎంత కాలం చేయిసాచాలని అతడు మానసిక సంఘర్షణకు లోనయ్యాడు. ఏదో ఒకటి సొంతంగా పనిచేసుకునే బతకాలని నిర్ణయించుకున్నాడు.

అతనిలోని ఆత్మవిశ్వాసం నిద్రలేచింది. వెంటనే తన స్వగ్రామం 'ఖాతా'(నంగునూరు మండల్, మెదక్ జిల్లా)కు వచ్చేశాడు. శ్రమ, చెమట పెట్టుబడిగా అతడు సేద్యం చేయాలనుకున్నాడు.

నిరుపేద, అట్టడుగు దళిత వర్గానికి చెందిన అంగవికలుడు కట్కూరి యాదగిరి బంజరు భూమితో చెలిమి చేశాడు

అంగవైకల్యం అడ్డుపడినా,పేదరికం వెక్కిరించినా ఆఖరికి అద్భుత విజయం అతడితో కరచాలనం చేసింది.

ఖాతా గ్రామంలో ఏనాడో తన తల్లికి ప్రభుత్వం ఇచ్చిన 3 ఎకరాల భూమి ఉంది. కానీ అది ఎక్కడ ఉందో కూడా తెలియదు. అతికష్టం మీద అధికారులను పట్టుకొని ఆ భూమి సరిహద్దులను తెలుసుకున్నాడు. ఆ నేలను చూడగానే అతడి భార్య గాబరా పడింది. కొండరాళ్లతో, ముళ్లకంపలతో దారీ తెన్ను లేక బంజరుగా పడి ఉన్న ఆ నేలను ఎలా చదును చేయాలో తోచక ఆ భార్యాభర్తలు ఆందోళన చెందారు. దానికి తోడు చుట్టుపక్కల వారు వారిని నిరాశపరిచారు.

కాలు, చెయ్యి బాగున్న వాళ్లే వ్యవసాయం చేయలేకపోతున్నారు. కుంటివాడు ఎలా దున్నుతాడు అని హేళన చేశారు. ఈ మాటలకు తట్టుకోలేక ... అసలా భూమిని అమ్మేసి కిరాణా షాపు పెట్టుకుందామని యాదగిరి ప్రయత్నం చేశాడు. కానీ ఆ భూమిని కొనడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఎందుకంటే, అది వ్యవసాయానికి ఏమాత్రం అనుకూలాంగా లేదు. పంట పండిద్దామనుకుంటే బోరు బావి సౌకర్యం కూడా లేదు.



SthanikaBW_March15.indd 31 31/03/15 1:33 PM


అయినప్పటికీ యాదగిరి నిరాశ పడలేదు. అదే సమయంలో ఆ ఊర్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు మొదయ్యాయి. సాధారణ కూలీగా జాబ్ కార్డు పొంది వికలాంగుల సంఘం ద్వారా వందరోజులు పని చేశాడు.

బీడు భూములను కూడా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిసి తన 3 ఎకరాల భూమిలో మరికొంత మంది కూలీలతో ఉపాధి హామీ పనులు చేపట్టి భూమిని చదును చేసుకున్నాడు. 'ఇందిర జలప్రభ'లో సిఎల్‌డిపి పథకంలో ద్వారా 70 మామిడి మొక్కలు పొంది ఎకరం భూమిలో నాటాడు. తన భార్య పిల్లలతో కలిసి మొక్కలకు కుండలతో నీళ్లు పోసేవాడు. కొమ్మలు విస్తరించ కుండా కట్ చేసి ఆకుల ను చెట్ల మొదళ్లలోనే వేసి సేంద్రియ ఎరువుగా మార్చేవాడు.

ఇదంతా 2004 నాటి సంగతి.

ఇపుడు మామిడి మొక్కలతో పాటు యాదగిరి బతుకు కూడా చిగురించింది.

ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ భూమిలో బోరు బావి తవ్వుకునే అవకాశం కూడా ఉందని తెలిసి 2011లో తన మామిడి తోటలో ప్రభుత్వ సహకారంతో 16 మీటర్ల లోతైన బోరు బావిని తవ్వించుకోగలిగాడు. అంతే కాక అవసరమైన మోటారును కూడా సమకూర్చుకున్నాడు. ఇపుడు నీటి సమస్యను కూడా అధిక మించాడు.





## వరి రెండు పంటలు

బావి తవ్వుకోవడంతో నీటికి లోటులేకుండా పోయింది. తన తోట పక్కనే ఉన్న ఎకరంన్నరలో వరి వేశాడు. సంవత్సరానికి రెండు పంటలు పండిస్తూ అరవైబస్తాలు వరకు దిగుబడి సాధిస్తున్నాడు. ఇక అంతర పంటలుగా చిక్కుడు, బెండ, టమాటా, ఆకుకూరలు పండిస్తూ, అదనపు ఆదాయం పొందుతున్నాడు. చిన్న పొదరిల్లు లాంటి ఇంటిని కట్టుకొని ఏలోటు లేకుండా బతుకుతూ, వ్యవసాయం చేసుకుంటున్నాడు.

## మారిన బతుకు చిత్రం...

ఇటీవల 'ఖాతా' గ్రామంలో యాదగిరి వ్యవసాయ క్షేత్రంలో అతడిని కలిసినపుడు మామిడితోటకు స్ప్రింక్లర్ ద్వారా నీటిని వెదజల్లిస్తూ ఇలా అంటాడు.

"ఈ బంజరు నేలను చూసి మొదట్లో భయపడ్డాకానీ, కొంత ధైర్యం కూడగట్టుకొని దానిని అభివృద్ధిలోకి తెచ్చాను. దీని కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ ఎన్నోసార్లు తిరగాల్సి వచ్చింది. చివరికి నా పట్టుదల ను చూసి అధికారుల స్పందించారు. మామిడి మొక్కలకు, బావికి, డ్రిప్‌కు ప్రభుత్వమే సాయం చేసింది.

గత మూడేళ్లుగా మామిడి పంట వస్తుంది. దీనిపై ఏడాదికి రూ. 30 వేలు ఆదాయం వస్తుంది. వరి, కాయగూరల మీద రూ. 40 వేల వరకు అప్పటి ధరలను బట్టి అటు ఇటుగా, ఆదాయం వస్తుంది. మాకు ఇద్దరు కొడుకులు అనిల్, సాయిచంద్ డిగ్రీ చదువుతున్నారు. ఒకపుడు అప్పుల పాలై, జీవితం పై విరక్తి కలిగి సచ్చిపోవాలనుకున్న నాకు ఉపాధి హామీ పథకం ధైర్యాన్నిచ్చింది. నన్ను నా అవిటితనాన్ని హేళన చేసిన వారే ఇపుడు గౌరవంగా చూస్తున్నారు.

ఎందరో అధికారులు, ఇతర రాష్ట్రాల నుండి మా తోటల అభివృద్ధిని చూడడానికి వస్తున్నారు. మాలాంటి వారికి ప్రభుత్వం చేయూత ఇవ్వడం వల్లనే మా బతుకుల్లో ఈ వెలుగు... మా బావిలో పూడిక తీసుకోవడానికి కూడా ప్రభుత్వం సహకరిస్తే నీటిమట్టం ఈ వేసవిలో కూడా ఇంకిపోకుండా ఉంటుంది" అన్నాడు చెమర్చిన కళ్లతో .

నిరుపేద యాదగిరి నేడు రెండకరాల రైతుగా మారడం వెనుక ఉపాధి హామీ పథకం ఉంది. వరి, మొక్కజొన్న, పశు గ్రాసం పండించుకుంటూ కుటుంబాన్ని సంతోషంగా పోషించుకుంటున్నాడు. అతని భార్యకూడా వికలాంగురాలే... ఒకపుడు బిచ్చం ఎత్తుకుని బతికిన యాదగిరి నేడు తన సొంత భూమిలో మోపెడ్ పై దూసుకు పోతున్నాడు. అతని లక్ష్యం, పోరాట పటిమకు పేదరికం, వైకల్యం తలవంచాయి. అతని అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు తోడయ్యాయి.

- *కె. మాలతీ, రూరల్ మీడియా*



SthanikaBW_March15.indd 32 31/03/15 1:33 PM



# జానపద కళారూపం ఒగ్గు కథ

**మ**నిషి కళాపిపాసి అనడానికి జానపద కళారూపాలు నిదర్శనాలు. వినోదాన్ని, విజ్ఞానాన్ని, భక్తిని కలిపి ఆయా జాతుల వాళ్ళు, తెగలవాళ్ళు, కులాల వాళ్ళు, తమ తమ కళారూపాల్ని సృష్టించుకున్నారు. ఇలాంటి కళారూపాలు తెలంగాణ వారికి కోకొల్లలు. జానపద కళారూపాల పుట్టుకకు తెలంగాణ అక్షయపాత్ర లాంటిది. బలంగా వీస్తున్న ప్రపంచీకరణ విషపుగాలితో బెదిరిపోయిన జానపదకళల్ని కొన ఊపిరితో కాపాడుతున్నది తెలంగాణ.

తెలంగాణలోనే పుట్టి ఇక్కడే పెరిగిన అపురూప జానపద కళారూపం ఒగ్గుకథ. ఒగ్గు కథను మించిన జానపద కళారూపం మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. జానపద కళారూపాలకు ఆయా కథా ఇతివృత్తాన్ని అనుసరించీ లేదా ఆయా కులాలను బట్టీ పేర్లు పెట్టుకుంటారు. కానీ ఆయా కళారూపాల్లో ఉపయోగించే ఒక వాయిద్యాన్ని ఆ కళకి శీర్షికగా పెట్టడం అరుదు. ఆ లక్షణం ఒగ్గుకథకు ఉన్నది.



ఒగ్గు అంటే శివుని చేతిలోని డమరుకుం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఈ పదానికి తెలుగు నిఘంటువుల్లో సరైన అర్థం ఇవ్వలేదు. ఒగ్గ అనే పదానికి జెగ్గు, జగ్గు అని నామాంతరాలున్నాయి.

శివుని చేతిలోని ప్రత్యేక వాయిద్యం డమరుకం. మన ప్రాచీన లాక్షణికులు, వైయాకరణులు డమరుకం నుంచి మహేశ్వర సూత్రాలు (అక్షరాలు) ఉద్భవించాయని చెప్తారు. అలా మొత్తం అక్షరాల పుట్టుకకు కారణం అయిన ఢమరుకాన్ని ఒక కళా రూపానికి పేరుగా పెట్టి దానికి పూజార్హతని కల్పించిన ఒగ్గు కళారూపం మరీ గొప్పది.

ఒగ్గు కళారూపం శైవమత వ్యాప్తిలో ప్రచార మాధ్యమంగా ఉద్భవించి ఉంటుంది. ఎందుకంటే పాల్కురికి సోమనాథుడు తెలంగాణ ప్రాంతంలో పుట్టి, శైవమత వ్యాప్తికి విశేషమైన కృషి చేశారు. అటువంటి గొప్పవ్యక్తి ప్రభావం ఈ ప్రాంతంలో కళలపై ఉందనడానికి నిదర్శనం ఒగ్గు కథ. ఈ కథల ఇతివృత్తాల్లో శివుడు కథానాయకుడిగా ఉంటాడు. లేదా శివుని అంశతో జన్మించిన వారు నాయకులుగా ఉంటారు. శివుని తొలి చెమట నుంచి బీరప్ప, మలి చెమట నుంచి మల్లన్న పుట్టారని.. ఎల్లమ్మ శివుని కూతురని కథల్లో చెబుతుంటారు.

అంతేకాదు శివుని పుట్టుక, గొప్పతనాన్ని గురించి ఒక కథ చెబుతారు. ఒగ్గు కళాకారులందరూ అడ్డంబొట్టుగా బండారు (పసుపు) పెట్టుకుంటారు. వీరు శైవులనడానికి ఇంతకన్న నిదర్శనాలు అవసరం లేదు.

ఒగ్గు కథల్ని తెలంగాన ప్రాంతంలోని గొల్ల, కుర్మలు తమ కుల పురాణంగా భావిస్తారు. కుర్మలు ఈ కతల్ని ఎక్కువ ప్రచారం చేశారు. తరువాత కాలంలో ఇతర కులాల వాళ్ళు కూడా ఈ కళారూపాన్ని నేర్చుకుని ప్రచారం చేశారు. బీరప్ప, మల్లయ్య కథలు మొదటి నుంచి ఉన్నాయి. ఆ తరువాత ఇతర కథలు పుట్టుకొచ్చాయి.

ఒగ్గు కళారూపం చూస్తుంటే ఒక నాటకం చూసిన అనుభూతి, ఒక నాట్యకళను వీక్షించినంత



SthanikaCol_March15.indd 23 31/03/15 1:31 PM

ఆనందం, ఒక ప్రవచనం విన్నంత సంతృప్తి, ఒక సంగీత కచేరిలో దొరికేంత రసాస్వాదన లభిస్తుంది. ఒగ్గుకథా ప్రదర్శనకు ఉపయోగపడే వాయిద్యాల్లో ముఖ్యమైనదీ తప్పకుండా ఉండాల్సింది ఒగ్గు.

పలు సన్నివేశాల్లో తాళానికి అనుగుణంగా సంఘటనలకి అనుకూలంగా వాయిస్తుంటారు. ఒక్కోసారి ఈ వాయిద్యాన్ని ఆయా పాత్రలుగా ఊహింపజేస్తారు.

ఉదాహరణకు చిన్నపిల్లాడిని లాలించే సందర్భం వచ్చినప్పుడు ఒగ్గుని ఆ చిన్న పిల్లాడిలా ఊహింపజేసి ప్రేక్షకులను ఆ సంఘటనలో లీనం చేస్తారు. కథా నడకలో ఒగ్గు కొంచెం డోలుకన్నా తక్కువ ప్రాధాన్యాన్ని కలిగి ఉంటుంది. జానెడు పొడవుతో మధ్యభాగం ఇత్తడి లేదా చెక్కతో ఉండి ఇరవైపులా మేక చర్మాన్ని బిగించి ఈ ఒగ్గుని తయారుచేసుకుంటారు. ఒగ్గుడోలు అన్ని వాయిద్యాల్లోకెల్లా పెద్దది, ముఖ్యమైనది. డోలు మోతతోనే కథా ప్రారంభమవుతుంది.



సుమారు ఒక మీటరు పొడవుండీ డ్రమ్ము ఆకారంలో ఇత్తడితో కాని చెక్కతో కాని నిర్మాణమై ఇరువైపులా మేక చర్మాన్ని అమర్చి తాళ్ళతో బిగిస్తారు. గంభీరమైన ధ్వని చేస్తూ ప్రతి సన్నివేశంలో తప్పక మోగే వాయిద్యం డోలు. కథా గమనంలో కొన్ని సన్నివేశాల్లో ఉద్రేకం కలిగించడానికి డోలుని మెళ్ళో వేసుకుని నృత్యం చేస్తారు, పళ్ళతో బిగించి పట్టుకుని తాండవం చేస్తారు, గుండ్రంగా ఆవేశంతో తిరుగుతారు. వీపుకు తగిలించుకుని విన్యాసంగా వాయిస్తారు.

తాళాలు అరచేతికి రెండింతలు పెద్దగా ఉండి ప్రతీరాగానికి లయని అందిస్తూ శ్రావ్యంగా మోగే వాయిద్యం. వీటికి తోడుగా చిన్న తాళాలను కూడా ఉపయోగిస్తారు. మెండుతాళం, దుయ్యర, మెండుదుయ్యర, ఆదితాళం, మెండుబైరవి, వలపోత బీగడ వంటి వంటి ప్రత్యేక తాళగతులను ఉపయోగిస్తారు. నపీర ఇత్తడి లోహంతో తయారువుతుంది. అర్ధచంద్రాకారంలో ఉంటుంది. ఒక చివర సన్నగా ఉండి మరోవైపు కొంచెం వెడల్పుగా ఉంటుంది. నోటితో గట్టిగా ఊదితే భీకరమైన ధ్వని వినిపిస్తుంది. ఇంకా కాళ్ళకు గజ్జెలు, భుజంపై రుమాలు, చేతిలో చిన్న కర్రని కథానడకకు ఉపయోగించుకుంటారు.

ఇతివృత్తం దగ్గర నుంచి కథనం వరకు ప్రత్యేకమైన శైలిలో నిర్మాణం పొందిన ప్రక్రియ ఒగ్గుకథ. జీవిత చరిత్రల్ని ఇతిహాసాలుగా మలిచే పద్ధతి ఒగ్గు కథని చూసి నేర్చుకోవచ్చు. కథను ఉపన్యాస ధోరణిలో లేక నాటక రూపంలోనో లేక సంగీత రూపంలోనో లేదా పద్యాల రూపంలోనో చెప్పటం ఆయా కళారూపాల స్వభావం. ఇవన్నీ విభాగాలను తనలో పలికించడం ఒగ్గుకథ ప్రత్యేకత.

ఒక ప్రధాన కథకుడు, ఒక సహాయకుడు ముగ్గురు వంతగాళ్ళు ఉంటే చాలు ఒగ్గు కథ అలవోకగా సాగిపోతుంది. ఒగ్గు కళాకారులకు ముఖ్యంగా నాలుగు విషయాలపైన పట్టుంటుంది. వీరు ప్రదర్శించే ఈ అంశాల్లోని నైపుణ్యమే ఒగ్గుకథని జానపదుల హృదయస్పందనల్లో ఎప్పటికీ మర్చిపోలేని రీతిలో నిలబెట్టింది.

ఒగ్గుకథ నాటక ప్రక్రియ కాదు. అయినా నాటక సన్నివేశాలు అనేకం ఉన్నాయి.

సంప్రదాయ వేషధారణే కానీ పాత్రోచిత వేషధారణ ఉండదు. కథకులు కథను చెబుతూ వెంటనే తమను తాము పాత్రలుగా మలుచుకుంటారు. గాంభీర్య ప్రదర్శనలో, లాలిత్య పోషణలో ఇతర నాటక కళాకారులకు ఏమాత్రం తక్కువ కాకుండా నటిస్తారు. ముఖకవళికలు కదపటంలో, చేతుల్తో నాటక ముద్రల్ని ప్రదర్శించటంలో, ఒంటితో సాత్వికతని ప్రదర్శించడంలో విశేషమైన ప్రజ్ఞని ప్రదర్శిస్తారు.

ఒగ్గు కథా నిర్వహణలో శబ్దం పాత్ర కీలకమైనది. సంభాషణలు, ధ్వన్యానుకరణలు, రాగాలు అన్నీ శబ్దంపైనే ఆధారపడి ప్రవర్తిల్లుతాయి. సంభాషణలు స్త్రీ, పురుష పాత్రలకు అనుగుణంగా మలుచుకుంటారు. కొన్ని స్త్రీ పాత్రలు ఏడ్చే సందర్భంలో కళాకారులు కూడా ఏడుస్తారు. శ్రోతల్నీ ఏడిపిస్తారు. కొన్ని కొన్ని చోట్ల ధ్వన్యానుకరణ చేస్తుంటారు. గొర్రెలాగా అరవటం గొర్ల కాపర్లు చేసే విచిత్రమైన ధ్వనిని అనుకరిస్తూ శ్రోతల్ని నవ్విస్తూ ఉంటారు.

దేశీసంగీత ఆలాపనలో ఒగ్గు కళాకారులు దిట్టలు దాదాపు అన్ని జానపద సంగీత బాణీలు ఒగ్గుకథలో ఉన్నాయి. జోలపాటలు, సువ్వి పాటలు, మంగళహారతి పాటలు, బతుకమ్మ పాటలు, శృంగార పాటలు వంటివి ఒగ్గు కథల్లో వినిపిస్తుంటాయి. ఒగ్గు కళాకారులు ఆశు రచనా నైపుణ్యం కూడా కలిగి ఉంటారు. యతి, ప్రాసలు తప్పకుండా యాత్రా చందస్సులో కథా సందర్భానికి తగిన విధంగా పాటలు అల్లుతారు. మూలకథకు ఏమాత్రం భంగం కలగకుండా వీటిని జొప్పిస్తారు. ఒగ్గు కళాకారుల్లో మానసిక పరిపక్వత విస్తృతంగా ఉంటుంది.

ప్రార్థనాగీతంలో మొదట గంగని తలవటం ప్రత్యేకమైనది. దేశీయత ఉట్టిపడేటట్టుగా గంగ గొప్పతనాన్ని చెప్పడం, జనాల్ని మంత్ర ముగ్ధుల్ని చేసేరాగాలాపన, విస్మయం కలిగించే ఆహార్యం, పొడుపు కథలు, జాతీయాలు, సామెతలు, ఇతర అన్యదేశ్యాలు కథలో సహజంగా ప్రవర్తిల్లుతాయి. సన్నివేశానికి తగిన రంగస్థలం ఉండకపోయినా, పాత్రకు తగిన వేషధారణ కనబడకపోయినా ప్రేక్షకులు తమ హృదయసభల్లో ఆ లోటుని భర్తీ చేసుకున్నారు.

మిద్దెరాములు, చుక్కసత్తయ్య లాంటి ఒగ్గు కళాకారులు ప్రపంచపు జానపద కళాయవనికపై ఒగ్గుకథా రూపాన్ని స్థిరంగా నిలిపారు. ఈ కళారూపాన్ని పుస్తకాల్లో, ఆడియో/వీడియోలలో నిక్షిప్తం చేసి భావితరాలకు అందిద్దాం.

**- జి.ఓ.ఐ.**



SthanikaCol_March15.indd 24 31/03/15 1:31 PM

# పునరుత్పత్తి దశలోని స్త్రీల ఆరోగ్య సమస్యలు– తీసుకోవల్సిన జాగ్రత్తలు

మనం, మన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకున్నట్లయితే (ముఖ్యంగా స్త్రీలు) అది మనకి, సమాజానికి మరియు దేశాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది. అందుకే మనదేశంలో వ్యక్తిగత ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించటం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించినట్లయితే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కారకుల మవుతాము.



*'పునరుత్పత్తి దశలోని స్త్రీలు ఆరోగ్యం ఆ దేశం సామాజిక-ఆర్థిక పరిస్థితుల పై సానుకూల ప్రభావం కలిగివుంటుంది'.*

ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి నిర్వచనం ప్రకారం పునరుత్పత్తి అనగా స్త్రీలలో 12-14 సంవత్సరాల నుంచి 45-49 సంవత్సరం వరకు ఉండే వయస్సును పునరుత్పత్తి దశ అని నిర్వచించటం జరిగింది.

అంటే 'జీవితంలో భౌతిక, మానసిక మరియు సామాజిక జీవితం అన్ని దశలలో పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన అన్ని విషయాల ను చర్చించేది' అని అర్థం.

అయితే వీరి గణాంకాల ప్రకారం (2011 సంవత్సరం మన దేశంలో మాతాశిశు మరణాల రేటు గణనీయంగా ఉంది) సగటున ప్రతి 1000 మందికి 210 మంది మరణిస్తున్నారు. ఈ మరణాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలను, అవగాహన కార్యక్రమాల ను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో మాతా శిశు మరణాలు అనేవి ఆధికంగా వున్నాయి.

పునురుత్పత్తి దశలో వున్న స్త్రీల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను చేపడుతున్నాయి. వాటిలో కొన్నింటిని స్త్రీలలో అవగాహన కల్పించేందుకు ఇవ్వటం జరిగింది. అవి:

- ☆ జాతీయ మాతృత్వ సహాయ పథకం (NMBS)
- ☆ సమగ్ర శిశు అభివృద్ధి సేవలు (ICDS)
- ☆ బాలికా సంమృద్ధి యోజన
- ☆ కిషోర బాలికల పథకం (Adoloscent Girls Scheme)
- ☆ ఆడపిల్లల సంరక్షణ పథకం (Girl child Protection Scheme)
- ☆ జనని
- ☆ పునరుత్పత్తి దశలోని స్త్రీల ఆరోగ్య కార్యక్రమం
- ☆ జాతీయ కుటుంబ ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు
- ☆ రాజరాజేశ్వరి సంమృద్ధి యోజన
- ☆ జనని సురక్ష యోజన
- ☆ జాతీయ AIDS నిర్మూలనా కార్యక్రమం.

పైన పేర్కొన్న కార్యక్రమాలే కాకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పునరుత్పత్తి దశలో వున్న స్త్రీల కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

పునరుత్పత్తి దశలోని స్త్రీలు సహజంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే రజస్వల (బహిష్టు) అయిన దగ్గర నుంచి వారికి అనేక సమస్యలు ఎదురవుతాయి. వివిధ దశలో ఎదుర్కొనే కొన్ని సమస్యలు ఈ క్రింది చర్చించటం జరిగింది.

**రుతుక్రమ సమస్యలు:** ప్రపంచ ఆరోగ్య సంస్థ 10-19 సంవత్సరాల వయస్సుని కౌమారదశగా గుర్తించటం జరిగింది. ఈ వయస్సు నుంచే బాలికలలో సంభవించే శారీరక మార్పులు స్త్రీ లక్షణాలును సంతరించుకొనుటకు దోహదపడతాయి.

### బాలికలలో సంభవించే మార్పులు

- ☆ ఛాతీ / వక్షోజాలు పెరగటం.
- ☆ జననాంగాల వద్ద రోమాలు పెరగటం.
- ☆ పిరుదులు వెడల్పుగా అవటం.
- ☆ కొందరిలో ముఖంపై మొటిమలు రావటం జరుగుతుంది.



SthanikaCol_March15.indd 25 31/03/15 1:31 PM

ఈ విధంగా పెరుగుదల సంభవించిన బాలిక మొదటిసారిగా 'నెలసరి' కావటం కూడా ఈ వయస్సులోనే జరుగుతుంది. దీనినే వాడుక భాషలో 'పుష్పావతి' అంటారు.

'నెలసరి' అంటే నెలకు ఒకసారి వచ్చేది అని అర్థం. అయితే ఖచ్చితంగా నెలకు ఒకసారి అనే కన్నా ఈ చక్రం 28 నుంచి 45 రోజుల మధ్యలో రావచ్చు. ఒక్కొక్కసారి ఒక్కోవిధంగా వుంటుంది.

**ఈ రుతుక్రమ సమయంలో స్త్రీలు ఎదుర్కొనే కొన్ని సమస్యలు:**

★ అధిక రక్తస్రావం కావటం.

★ దీర్ఘకాలికంగా రక్తస్రావం అవటం, కొన్ని సందర్భాలలో సరిగ్గా అవకపోవటం

★ ఒక్కొక్కసారి తీవ్రమైన కడుపు నొప్పి, నడుము నొప్పితో బాధపడటం.



చాలా మంది బాలికలలో గమనించిన విషయం ఏమిటంటే అధిక రక్తస్రావం అనేది కుటుంబ పరంగా వస్తుంది. రక్తస్రావం ఎక్కువ అవటం వల్ల రక్తహీనత ఏర్పడుతుంది. ఈ సమస్య నుంచి అధిగమించాలి అంటే తగినంత విశ్రాంతి, మంచి ఆహారం, ఐరన్ తగినంత తీసుకోవటం లాంటివి జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రతి ఒక్క బాలిక నెలసరి తేదీని గుర్తించుకొని ఆ సమయంలో ఉపయోగించుకోవడానికి ప్యాడ్/మెత్తని బట్టలను పేపర్‌లో చుట్టుకొని అందుబాటులో వుంచుకోవాలి. తద్వారా ఎదురయ్యే ఇబ్బందుల ను ఎదుర్కోవచ్చును. రక్తస్రావం అధికమైతే వెంటనే డాక్టరును సంప్రదించాలి.

***బహిష్టు సమయంలో కొంతమంది స్త్రీలలో కడుపు నొప్పి, తీవ్రమైన నడుము నొప్పికి గల కారణాలు:***

★ గర్భాశయ కండరాలు ముడుచుకుంటూ, తెరుచుకుంటూ



పొరను బయటకు నెట్టే ప్రయత్నం చేయటం.

★ కొన్ని సార్లు రక్తం గడ్డలుగా వుండి, అది గర్భాశయ ద్వారా నుంచి బయటకు రావడానికి వీలుకాక తట్టుకొనే బలం లేవపోవటం కూడా ఒక కారణం.

ఇలాంటి సందర్భాలలో తగినంత విశ్రాంతి అవసరం. పని ఒత్తిడిని కూడా తగ్గించుకోవాలి. నొప్పి ఎక్కువగా వున్నట్లయితే దగ్గరలోని డాక్టరును సంప్రదించి తగిన సలహా/వైద్యం పొందాలి.

**గర్భిణీగా వున్న సమయంలో :** ప్రతి ఒక్క స్త్రీ వివాహానంతరం మాతృత్వం పొందటం అనేది ఒక వరంగా భావిస్తుంటారు. కాబట్టి అలాంటి సమయంలో తరచుగా ఎదురయ్యే కొన్ని సమస్యలు:

★ ***వికారం:*** ప్రతి ఒక స్త్రీ గర్భం ధరించిన వెంటనే మొదటి త్రైమాసికంలో "వికారం" గా వుంటుంది.

★ ***అలసట:*** గర్భం ధరించిన స్త్రీలలో ఎక్కువగా అలసట అనేది వుంటుంది.

★ ***గుండెల్లో మంట:*** సాధారణంగా గర్భధారణ సమయంలో 'హార్మోన్ల' మార్పు చెందటం జరుగుతుంది. దానివల్ల పుట్టబోయే బిడ్డపై దాని ప్రభావం చూపటం జరుగుతుంది.

★ ***మల బద్ధకం:*** గర్భిణీగా వున్న సమయంలో ఆహారపు అలవాట్లను పాటించాలి. లేకపోతే మలబద్ధకం వంటి సమస్యలు ఎదురైవుతాయి.

★ తరచుగా మూత్రం విసర్జించుట

★ ***గర్భధారం మధుమేహం :*** ఇది సాధారణంగా గర్భధారణ సమయంలో మొదలై ప్రసవం వరకు వుంటుంది.

★ ***అధిక రక్తపోటు:*** కొంత మంది స్త్రీలు గర్భిణీ ధరించిన సమయంలో అధిక రక్తపోటుకు గురువుతుంటారు. దీనివల్ల తల్లికి మరియు పుట్టబోయే బిడ్డకు కొన్ని ఇబ్బందులు తలెత్తడానికి దారి తీస్తుంది.



SthanikaCol_March15.indd 26 31/03/15 1:31 PM

*గర్భిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు:*

- తరచుగా భోజనం చేస్తుండాలి. నెమ్మదిగా తిని ఆహారం మొత్తం నమలాలి.
- తగినంత విశ్రాంతి దొరికేలా కార్యక్రమాలను రూపొందించుకోవాలి.
- కాఫీ, కోలా మరియు దూమపానం, వేయించిన ఆహారం (Spicy food) కి దూరంగా వుండాలి.

*ప్రసవ సమయంలో:*

ఉమ్మ నీరు ఎక్కువగా ఉంటే కాన్పు సమయంలో తల్లికి పిట్స్ రావచ్చు. బి.పి. కూడా వస్తుంది. కొన్ని సార్లు బిడ్డ అడ్డంగా మారటం, తలపైకి ఉండటం జరుగుతుంది.

ఉమ్మ నీరు ఎక్కువైతే కొన్ని సార్లు నెలలు నిండకముందే ప్రసవం అయ్యే అవకాశం వుంది. కాన్పు సమయంలో బ్లీడింగ్ కూడా అవుతుంది. ప్రసవం సమయంలో నొప్పులు సరిగ్గా రాకపోవచ్చు. రక్తహీనత ఏర్పడుతుంది. శిశువు అవయవాలు లోపంతో పుట్టే అవకాశాలున్నాయి.

*ప్రసవ అనంతరం:*

గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది తల్లులు ప్రసవం అనంతరం తమ బిడ్డలను పూర్వకాల ఆచారాలను పాటిస్తూ పాలు పట్టించకుండా బిడ్డలను శుభ్రపరచకుండా అలానే వుంచుతారు. కాని అది మంచి పద్ధతి కాదు. దాని వల్ల తల్లికి, పుట్టిన బిడ్డకు ప్రమాదం. ఎందుకంటే బిడ్డ పుట్టిన తర్వాత తల్లికి చనువులలో పాల ఉత్పత్తి అనేది జరుగుతుంది. తల్లి పాలలో అనేక రకాలైన పోషక విలువలు ఉంటాయి. కాబట్టి పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించటం చాలా మంచిది. ఈ పాలను ముర్రుపాలు అంటారు. వీటిలో అధిక పోషక విలువలు ఉండి బిడ్డ ఎదుగుదలకు ఉపకరిస్తాయి.

*సూచనలు సలహాలు:*

పునరుత్పత్తి దశలోని స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను చేపడుతున్నప్పటికి అవి చేరవలసిన వారికి సక్రమంగా చేరలేకపోతున్నవి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలకు అవగాహన కల్పించలేకపోతున్నాయి.



కాబట్టి ఈ క్రింది పేర్కొన్న కొన్ని సూచనలను/సలహాలను పాటించినట్లయితే కొంతమేర గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలకు వారి యొక్క ఆరోగ్యంపై అవగాహన కల్పించిన వారమవుతాము.

- సహజంగా గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు తమ రోజువారి పని నిమిత్తం ఎక్కడికి వెళుతుంటారో అక్కడ వారి వద్దకు వెళ్లి వారి నందరినీ ఒక చోటకు చేర్చి మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కల్పిస్తున్న అవగాహనా కార్యక్రమాలను వివరంగా వారికి అర్ధమయ్యే విధంగా చెప్పాలి.
- ప్రతి 1000 మందికి లేదా 500 మందికి ఒక ANM/ఆరోగ్య కార్యకర్తను నియమించి వారి పర్యవేక్షణలో స్త్రీలకు సంబంధించిన అనేక అపోహలను తొలగించేందుకు దోహదం చేయాలి.
- ఈ ఆరోగ్య కార్యకర్తల ద్వారా పునరుత్పత్తి దశలోని స్త్రీలు ఏవేమి సమస్యలను ఎదుర్కొంటున్నారో తెలుసుకొని వాటిపై అవగాహన సదస్సులను ప్రతి నెల నిర్వహించి తద్వారా వారికి, వారి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించాలి.
- గ్రామీణ ప్రాంతాలలోని చాలా మంది స్త్రీలు డాక్టరు/ఆరోగ్య కార్యకర్తలను కలవడానికి ఇష్టపడక వారికి అందుబాటులో వుండే నాటు మందులను వాడుతుంటారు. దీనివల్ల వారి ఆరోగ్యం కుదుటపడకపోటమే కాకుండా పని వత్తిడి వల్ల అధిక సమస్యలను కొని తెచ్చుకుంటారు. కాబట్టి కొన్ని స్వచ్ఛంధ సంస్థలు లేక NGO లు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఇలాంటి వారికి వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి.
- నాణ్యత ప్రమాణాలతో కూడిన గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి వాటిల్లో శిక్షణ పొందిన సిబ్బందిని నియమించినట్లయితే కొంత మేరకు మాతా శిశు మరణాలను అరి కట్టవచ్చు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరుత్పత్తి దశలోని స్త్రీల కోసం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి, మహిళలందరికీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలకు అవగాహన కల్పించడానికి దోహదం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన ద్వారా, పరిజ్ఞానం ద్వారా సక్రమ ఆచరణ ద్వారా, సముచిత సేవల ద్వారా స్త్రీల ఆరోగ్య సమస్యలను నివారించడానికి ప్రయత్నం చేస్తున్నాయి.

మాతా శిశు మరణాలను తగ్గించటానికి హెల్త్ ఎడ్యుకేషన్‌ను ప్రారంభించి, సక్రమంగా నిర్వర్తించినట్లయితే ఈ మరణాలను తగ్గించినవాళ్లం అవుతాం. ఆరోగ్యవంతమైన నవ సమాజానికి నాంది వేసిన వాళ్లం అవుతాం.

*- డా॥ కె. నాగేశ్వరరావు, రీసెర్చి అసోసియేట్*
*సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్, అపార్డ్,*



SthanikaCol_March15.indd 27 31/03/15 1:31 PM

# మన గ్రామం - మన సమస్యలు - మన ప్రణాళికలు

'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనషులోయ్' అన్నాడు మహాకవి గురజాడ. గ్రామాభివృద్ధి అంటే ఆ గ్రామంలోని మానవులు అభివృద్ధి చెందడం, ఆ మానవులు ఎలా ఉండాలి ?

*'తిండి కలిగితే కండ కలదోయ్*
*కండ కలవాడే మనిషోయ్*
*ఈసురోమని మనుసులుంటే*
*దేశమేగతి బాగుపడునోయి'*

అందుక గ్రామాలు బాగుపడాలి. అంటే ఆ గ్రామంలోని వ్యక్తులందరికి కనీస అవసరాలు తీరాలంటే ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూపులు చూడటం కాకుండా మన కోసం మనం కదులుదాం అని ప్రజలు ఆలోచించాలి.

మానవుడు తగిన జ్ఞానం, మంచి ఆరోగ్యం సాధించుకోవాలి. అప్పుడే తన నైపుణ్యాన్ని, శక్తిని పెంచుకోగలడు. తద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించగలడు. శుభ్రమైన, ఆరోగ్యదాయకమైన వాతావరణంలోనే మానవుడు శారీరకంగా, మానసికంగా ఎదగగలడు.

ఈ అభివృద్ధి సాధించబడాలంటే ఆచరణలో ప్రజల భాగస్వామ్యం పెంచడమే కాకుండా, నిర్ణయాలు చెయ్యడంలో ప్రజలు భాగస్వాములు కావాలి. ప్రజలు తమ అభివృద్ధికి ఏమి చెయ్యాలో తామే ఆలోచించి ఆచరణీయ కార్యక్రమాలు రూపొందించుకోవాలి.





SthanikaCol_March15.indd 28 31/03/15 1:31 PM

మానవుడు తన జీవన పరిస్థితులను మెరుగు పర్చుకోవడం కోసం గ్రామంలో ఉన్న వనరులను గుర్తించి, వాటిని ఉపయోగించుకుని గ్రామాభివృద్ధి కోసం తగిన ప్రణాళికను తయారు చేసుకోవాలి. మనకున్న సమస్యల ఆధారంగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. వాటిలో ఏది ఉందు, ఏది తర్వాత అనే ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి.

## మంచినీటి సమస్య

మంచినీటి సమస్యను ప్రాధాన్యతాక్రమంలో ముందుగా పరిష్కరించతగినదని అనుకంటే ఆ సమస్యను మనం ఎలా పరిష్కరించాలో ఆలోచిద్దాం.

గ్రామంలో త్రాగు నీటి కోసం ఉన్న వసతులు ఏవి? ఉదాహరణకు బావులు, బోర్లు, చెరువులు, వీటి ద్వారా ప్రజలందరికి కావల్సిన నీళ్ళు అందుతున్నాయా లేదా అన్నది గమనించాలి. ఒక గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటే ఆ గ్రామంలో అయిదు లేదా ఆరు బోర్లు వేసినా ప్రజలకు నీరు లభించక ఊరికి దూరంగా వెళ్ళి తెచ్చుకోవాల్సి వస్తుంది. ఎందుకని? కారణాలు పరిశీలిస్తే ఆ బోర్లు చెడిపోయి అయినా ఉండాలి, వాటిలో ఉప్పునీరు అయినా ఉండాలి. బోర్లలో నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయి అయినా ఉండాలి. ఇప్పుడు ఈ సమస్య ఎలా పరిష్కరించాలి.

బోర్లు చెడిపోవడం గ్రామాలలో సాధారణంగా జరుగుతుంది. బోర్లు చెడిపోయినప్పుడు బోరు మెకానిక్ వచ్చి బాగు చేయాలని ఆశించి, అతని కోసం నెలల తరబడి తిరుగుతూ ఉంటాం. ఎంత సమయం, ఉన్ని పనిదినాలు వృధా అవుతున్నాయి? అలా కాకుండా మన గ్రామంలో ఉన్న మానవ వనరులలో యువతీ, యువకులు ఉన్నారు. వారికి బోరు రిపేరు చేయడంలో శిక్షణ ఇప్పిస్తే మనం బోరు బాగు చేయించడం కోసం మండల ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ తప్పుతుంది కదా. యువతీ యువకులను గ్రామీణాభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములను చేసిన వారము కూడా అవుతాం.

మరి బోర్లలో ఉప్పునీరు ఉన్నా, సరిగా నీరు పడకపోయినా అయిదార్లు బోర్లు వేయడం వలన ఎంత డబ్బు వృధా? ఇది ప్రభుత్వం డబ్బే కదా అని అనుకుంటాం. ప్రభుత్వం డబ్బు అంటే, అది మన డబ్బే.

అందుకే మన డబ్బు వృధా కాకుండా మనమే జాగ్రత్త పడాలి. జియాలజిస్టు నీరు పడుతుందో లేదా చెప్పగలడు. కాని ఉప్పునీరు పడుతుందా, మంచినీరు పడుతుందా అనే విషయం చెప్పలేడు. ఇది ఎవరు చెప్పాలి. గ్రామ ప్రజలు తమ అనుభవంతో ఆ గ్రామంలో మంచినీరు పడుతుందా ఉప్పునీరు పడుతుందా అనే విషయం చెప్పగలరు. అందుకే సాంకేతిక విజ్ఞానానికి మానవుని అనుభవం తోడైతే మంచి ఫలితాలు సాధించగలం.

బోర్లు వేసిన తరువాత అయ్యో ఉప్పునీరు పడిందే, మంచినీరు పడలేదే అని బాధపడేకన్నా అసలు మనకు బోర్లు కావాలా? మంచినీరు కావాలా అనేది ఆలోచించాలి. వీలైనంత తక్కువ ఖర్చుతో ఊరికి దూరంగా మనం నీళ్ళు తెచ్చుకుంటున్న ప్రాంతం నుండి బోరు వేసి పైపుల ద్వారా నీరు తేగలమా ఆలోచించాలి. ఏది చేసినా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, ఎక్కువ మందికి ఉపయోగపడేలా చూసుకోవాలి.

ముందుగా శాశ్వత పరిష్కారం అనే ఆలోచనతో పెద్ద పనులను ప్లాను చేసుకుని వాటిని పూర్తి చేయలేక నిరాశా, నిస్పృహలతో మునిగిపోయే కంటే చిన్న పనిని అయినా చేపట్టి దానాని పూర్తి చేసే ప్రణాళికను తయారు చేసుకొని వాటి ఆధారంతో మా సమస్యలను మేమే పరిష్కరించుకోగలం అనే విశ్వాసం కలిగించుకోవాలి. అందుకని ఎవరికైతే నీళ్ళు అవసరమో వాళ్ళకు నీరు ఎలా అందాలి అనేదే మన లక్ష్యంగా ఉండాలి. కాని శాశ్వత పరిష్కారమే కావాలనుకొని వెంటనే మంచినీటిని పొందే పనిని మరిచిపోవద్దు. అయితే పరిష్కారాలు ఆలోచించవద్దు అని కాదు. తాత్కాలిక పరిష్కారం సాధించడం ద్వారా మనకు విశ్వాసం కలుగుతుంది. అప్పుడు శాశ్వత పరిష్కారం గురించి ఆలోచించవచ్చు.

అదే విధంగా గ్రామంలో ఉండే ఉప్పునీరు మంచినీరుగా మారడానికి భూగర్భ జలమట్టం పెరిగితే నీటిలో ఉప్పు సాంద్రత తగ్గుతుంది. భూగర్భజలాలు అడుగంటిపోయిన చోటుకూడా భూమిలోపల నీటిమట్టం పెరిగేలా చూడాలి. ఇందుకోసం నీటి సంరక్షణ పద్ధతుల గురించి కూడా ప్లాను చేసుకోవాలి.

## ప్రతి వానచుక్కను దాచుకుందాం

మన గ్రామంలో ఉన్న జలవనరులు ఏమిటి అనే విషయం పరిశీలించాలి. వానలొచ్చినప్పుడు నీరు పరిగెత్తుతూ వరదలై నదులలో లేక సముద్రంలో వృధాగా కలిసిపోతున్న విషయం పరిశీలించాలి. పల్లపు ప్రాంతాలు, పంపులు ఎక్కడ ఉన్నాయి అనేది చూడాలి. భూమిపై పడిన ప్రతి వానచుక్కను ఎలా దాచుకొని ఉపయోగించుకోవాలనేది ఆలోచించాలి.

భూమిపై పడిన వాన నీరు ప్రవాహంగా మారి వేగంగా వెళుతుంది. ఈ నీటి వేగాన్ని మధ్యమధ్యలో రాళ్ళతో చిన్న చిన్న కట్టల ద్వారా తగ్గించాలి. వేగంగా పరుగెత్తే నీటికి అడ్డుకట్టలు వేయడం ద్వారా భూమిలో నీటి మట్టం పెరగడమే కాకుండా భూసారం కొట్టుకుపోకుండా ఆపగలం. చెట్లను పెంచడం ద్వారా కూడా నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించగలం. వాన నీటిని నిల్వ ఉంచడానికి చెరువులను, కుంటలను ఊట చెరువులుగా మార్చుకోవచ్చు.

అదే విధంగా నీటి ప్రాజెక్టులున్న చోట ఎక్కువ శాతం నీరు వృధా అవుతుంది. పంట కాలువలు సరిగా ఉండేలా చూసుకోవడం ద్వారా నీరు వృధా కాకుండా ఆపాలి. కాల్వల నీరు ఎక్కడైతే వృధాగా పోతున్నదో ఆ భూమి నిస్సారంగా మారుతుంది. నీటి వృధాను అరికట్టడం ద్వారా భూసారాన్ని కాపాడటమే కాకుండా, సాగుభూమి విస్తీర్ణాన్ని కూడా పెంచుకోవచ్చు

గ్రామాలలో జల వనరులకు గాని, ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించేటప్పుడు గాని వాటికి మనం పెడుతున్న ఖర్చు ఎంత? వాటి ద్వారా పొందే ప్రయోజనాలు ఏమిటి? అని బేరీజు వేసుకోవాలి. కొన్నిసార్లు కొన్ని పనులు చేసుకోవడం వలన ఉత్పత్తి పెరుగుతుంది. కాని వాటిని చేయకుండా నిర్లిప్తంగా ఉంటాము. దానితో వాస్తవంగా చాలా నష్టపోతాము.

ఉదాహరణకు గ్రామంలో ఒక చెరువు ఉంది అనుకుందాము. ఆ చెరువు పూడిపోయి ఉంది. దానిలో చాలా తక్కువ నీరు నిల్వ ఉంటుంది. చాలా తక్కువ భూమి సాగు అవుతుంది. వీటితో వచ్చే నష్టం



SthanikaCol_March15.indd 29 31/03/15 1:31 PM



ఎంత అని అంచనా వేసుకోవాలి. ఇది కొన్ని సంవత్సరాలు కొనసాగితే వచ్చే నష్టం ఎంత? ఈ నష్టంతో పోలిస్తే తక్కువ ఖర్చుతో చెరువులోని పూడికను తీయగలం. ఈ రకంగా ఏమేమి చేయగలమో ఆలోచించాలి. ఆ చెరువులో నీటిమట్టం పెరగడానికి చిన్న చిన్న కాల్వల ద్వారా గాని, వాగుల ద్వారా కాని వృథాగా పోతున్న నీటికి చెరువులోనికి మళ్ళించాలి. దీని ద్వారా అధిక ప్రయోజనాలు సాధించవచ్చు.

## శ్రమ - పెట్టుబడి - ప్రయోజనం

ఒక జలవనరులే కాకుండా ఏ సమస్య పరిష్కారానికి అయినా మనం ఉపయోగించే శ్రమ ఎంత? పెంచుతున్న పెట్టుబడి ఎంత? తద్వారా ఎంత ప్రయోజనాన్ని సాధిస్తున్నాం. అనేదే గుర్తించాలి. పెట్టుబడి పెట్టి పరిష్కారం కోసం కృషి చేయవలసిన చోటు పెట్టుబడి పెట్టకపోవడం వలన జరిగే నష్టం ఎంతో అంచనా వేసుకోవాలి. అందుకని ఏ సమస్య పరిష్కారానికి అయిన మనం ఉపయోగించే శ్రమతో, పెట్టే పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనాన్ని సాధించుకునే గ్రామ ప్రణాళికలు ఉండాలి.

## నీటి వనరుల సమర్ధ వినియోగం

నీటి వనరులను సమర్ధంగా ఉపయోగించుకోవాలి అనే దానికి ఇజ్రాయెలు దేశం ఉదాహరణ. అక్కడ వర్షపాతం తక్కువ. సారవంతమైన భూములు కూడా తక్కువ. తమ దేశంలోని నిస్సారమైన, నీటి సౌకర్యం లేని, అధిక ఉష్ణోగ్రత గల భూముల్లో ఒక నిర్దిష్ట ప్రణాళిక ద్వారా సమస్యలను అధిగమించి పంటలను పెంచుకోవడం జరిగింది. అంచెలంచెలుగా ఇప్పటికే అభివృద్ధి చెంది, ఇతర దేశాలకు ఆహార ఉత్పత్తులను ఎగుమతి చేసే దశకు చేరుకుంది. పడిన ప్రతి వాన చుక్కను ఒక ప్రణాళిక ద్వారా ఎలా వినియోగించుకోవచ్చో ఇజ్రాయిల్ ఉదాహరణ వలన తెలుసుకోవచ్చు.

## కుటుంబాలకు పోషకాహారం

ఒక గ్రామంలో కొన్ని కుటుంబాలు ఉంటాయి. ఆ కుటుంబాలు తమ పెరట్లో కూరగాయలు, ఆకుకూరలు, బొప్పాయి వంటివి పెంచుకుంటే ఆ కుటుంబాలకు పోషకాహారం లభిస్తుంది. తమ అవసరాలు పోను మిగిలినవి అమ్మడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. అంతేగాకుండా కూరగాయల కొనుగోలుకై ఆ కుటుంబం వినియోగించే డబ్బును ఇతర అవసరాలకు వినియోగించవచ్చు. ఆ విధంగా గ్రామ ప్రణాళిక ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ కుటుంబాలు ఎక్కువ లాభాలు పొందవచ్చు.

గ్రామంలో ఉండే బంజరు భూములు, ఇతర ప్రభుత్వ భూములు కొన్ని మహిళా గ్రూపులకు కూరగాయలు, గడ్డి, సీతాఫలం, రేగు లాంటి పండ్ల చెట్లు పెంచడానికి ఇవ్వడం ద్వారా వారికి ఆదాయ మార్గాలు కల్పించవచ్చు. గ్రామ పంచాయతీకి కూడా ఆదాయం లభిస్తుంది.

ఈ విధంగా గ్రామ ప్రజలు తమ అభివృద్ధి కోసం తమ గ్రామాభివృద్ధి కోసం అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలో ప్రణాళికలు రూపొందించుకోవాలి. గ్రామ ప్రణాళికలు లెక్కలు చెప్పడం కోసమో, ప్రచారం కోసమో కాకుండా ఏ పేద ప్రజలకైతే అవసరమో వారి సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలో ప్రణాళికలు రూపొందించుకోవాలి. గ్రామ ప్రణాళికలు లెక్కలు చెప్పడం కోసమో, ప్రచారం కోసమో కాకుండా ఏ పేద ప్రజలకైతే అవసరమో వారి సమస్యలను పరిష్కరించి వారి జీవిత పరిస్థితులు మెరుగుపరిచేవిగా ఉండాలి.

Printed & Published by: Anita Ramachandran, Commissioner, on behalf of AMR-APARD, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. Telangana, Published at AMR-APARD, Rajendranagar, Hyderabad-500 030 **Editor : Anita Ramachandran**



SthanikaCol_March15.indd 30 31/03/15 1:32 PM